

మా కలం - సామాన్యుడి బలం

# నంది పత్రిక

జాతీయ తెలుగు దిన పత్రిక

GSTIN 37AMRPM5719R1ZX

RNI-APTEL/2023/88162

ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 4 | సంచిక : 129 | బుధవారం 13 - 05 -2026 | పేజీలు : 12 | వెల-3

## వైసీపీ నేత నిత్యానందరెడ్డికి 14 రోజుల రిమాండ్






2లో

**నంద్యాల బ్యూరో, మే12(నంది పత్రిక):-** 'రౌతు మెత్తనైతే గుర్రం మూడు కాళ్లపై నడుస్తుందట' ఈ సామెత నంద్యాల మున్సిపల్ శాఖకు అతికినట్లు సరిపోతుంది. పట్టించుకునే వారు లేకపోవడంతో మున్సిపల్ కార్యాలయం లో కొందరు అధికారులు, సిబ్బంది ఇష్టారీతిన వ్యవహరిస్తున్నారని ఆరో పణలు వస్తున్నాయి. కీలక విభాగాలైన రెవెన్యూ, ఇం జినీరింగ్, టౌన్ ప్లానింగ్ విభాగాల్లో అవినీతి పెరిగి పోయిందని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ముఖ్యంగా రెవెన్యూ విభాగంలో ఇంటి పన్ను వేయా లన్నా, ఖాళీ జాగాకు పన్ను వేయాలన్నా, ఆస్తి పన్నులో పేరు ఒకరి నుంచి మరొకరికి మ్యూటేషన్ చేయాలన్నా డబ్బులు ఇవ్వనిదే పనులు జరగడం లేదనే విమర్శలు వస్తున్నాయి. అలాగే ఎవరైనా తమ పాత ఇంటిని పడగొట్టుకుంటే ఎప్పుడైతే పడగొట్టారో అప్పటి నుంచి ఖాళీ జాగా (వీఎల్ టీ)కు పన్ను వేయాలి. కానీ ఇప్పుడు ఇంటిని కూల్చివేస్తే రెండున్నర సంవత్సరాలు వెనక్కిపోయి పన్నులు వేస్తు న్నారు. కొత్తగా వేసే ఇంటి పన్నులకు కూడా ఇలాగే వేస్తున్నారు. దీంతో రూ. లక్షల్లో మున్సిపాలిటీ కి చెల్లించే బదులు అధికారులకు మామూళ్లు ఇస్తే సరిపోతుంది కదా... అని ప్రజలే లంచాలు ముట్టజెప్పే పరిస్థితిని కల్పిస్తున్నారు. నంద్యాలలో కొన్ని గ్రామ పంచాయితీలు విలీనమయ్యాయి. గ్రామ సత్తం భూములకు లింకు డాక్యుమెంట్లు ఉండే అవకాశం లేదు. దీన్ని ఆసరాగా చేసుకొని టైటిల్ ట్రాన్స్ఫర్ చేయకుండా కార్యాలయం చుట్టూ తిప్పుకుంటున్నట్లు తెలుస్తోం ది. కొన్ని వార్డు లలో పనిచేస్తున్న ఆర్ఐలు, ఆడ్మిన్లపై తీవ్ర ఆరోపణలు వినిపిస్తున్నాయి.

### మామూళ్ల మత్తు.. నిబంధనలు చిత్తు..

మామూళ్లకు అలవాటు పడిన అధికారులు

చోద్యం చూస్తున్న అవినీతి నిరోధక శాఖ

## 'నీట్' పరీక్ష లీకేజీపై స్పందించిన రాహుల్ గాంధీ



22 లక్షల మంది విద్యార్థుల కష్టాన్ని, కలలను ఛిన్నాభిన్నం చేశారని ఆగ్రహం

పిల్లల కోసం తల్లిదండ్రులు రుణాలు తీసుకున్నారని, బంగారం అమ్మేశారన్న రాహుల్ గాంధీ

కేవలం వైఫల్యం కాదు విద్యార్థుల భవిష్యత్తుపై జరిగిన నేరమన్న రాహుల్ గాంధీ

## కొత్తగా 5 ఫైర్ స్టేషన్ల ఏర్పాటు



దశలవారిగా 1275 ఖాళీల భర్తీ

పారిశ్రామిక ప్రాంతాల్లో ఇడస్ట్రీల భాగస్వామ్యం

అధికారులతో సమీక్షలో హోంమంత్రి అనిత

# జగన్‌వి నీతి మాలిన రాజకీయాలు

అభివృద్ధి అంటే గిట్టని వైసిపి నేత - అమరావతిని చూసి ఓర్వలేక మావిగన్ జపం

## జగన్ తీరుపై మండిపడ్డ మంత్రి కొల్లు రవీంద్ర



మూడు రాజధానుల వ్యవహారం ముగిసినా..ఇప్పుడు మావిగన్ పేరుతో జగన్ విన్యాసాలు చేస్తున్నారని, వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై ఏపీ గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ ప్రభుత్వం రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తుంటే చూసి ఓర్వలేక జగన్ రెడ్డి విషం చిమ్ముతున్నారని ధ్వజమెత్తారు. మంగళవారం మచిలీపట్నంలో మంత్రి కొల్లు రవీంద్ర పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా

# అసోం సిఎంగా హిమంత బిశ్వశర్మ



## ప్రమాణ కార్యక్రమానికి ప్రధాని హాజరు

## ఎన్‌డి ముఖ్యమంత్రుల్లో చంద్రబాబు రాక

అస్సాం ముఖ్యమంత్రిగా హిమంత బిశ్వశర్మ ప్రమాణస్వీకారం చేశారు.అస్సాంలో వరుసగా రెండోసారి సీఎం పదవిని చేపట్టిన తొలి భాజపా నేతగా హిమంత నిలిచారు. ఆయనతో పాటు మరో నలుగురు మంత్రులు ప్రమాణం చేశారు. ఉదయం 11.40 గంటలకు గువాహటిలోని వెటర్నరీ కాలేజీ ఫీల్డ్‌లో జరిగిన కార్యక్రమంలో గవర్నర్ లక్ష్మణ్ ప్రసాద్ ఆచార్య ఆయనతో ప్రమాణస్వీకారం చేయించారు.

## నీట్ పేపర్ లీక్ కేసు

### 13మందిని అరెస్ట్ చేసిన పోలీసులు

రాజస్థాన్‌లోని సికార్‌లో నీట్ పేపర్ లీక్ కేసు వ్యవహారంలో 13 మందిని పోలీసులు మంగళవారం అరెస్ట్ చేశారు. వీరిని పోలీసులు విచారిస్తున్నారు. 'గెస్ పేపర్' పేరుతో మార్కెట్‌లోకి ఈ నీట్ ప్రశ్నాపత్రం వచ్చింది. ప్రభుత్వం నిర్వహించిన ప్రశ్నాపత్రంతో ఈ 'గెస్ పేపర్' 100 శాతం సరి పోలినట్లు అధికారులు గుర్తించారు.

## పెట్రోల్, డీజిల్ లభ్యత, ధరలపై కేంద్రమంత్రి కీలక వ్యాఖ్యలు

ఎక్కువ కాలం కొనసాగితే

వినియోగదారులపై భారం మోపే పరిస్థితి

రావొచ్చని అభిప్రాయం

దేశంలో తగినన్ని చమురు నిల్వలు

ఉన్నాయన్న హర్దీప్ సింగ్ పూరి

రిటైల్ ఇంధన లభ్యతపై కేంద్రం భరోసా



## ఏపీలో స్థానిక ఎన్నికలపై ఎస్ఈసీ స్పెషల్ ఫోకస్



## మందు బాబులకు అడ్డాగా మారిన క్రీడా మైదానం

**ఆళ్లగడ్డ ప్రతినిధి మే 12 నంది పత్రిక**

ఆళ్లగడ్డ ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానం రాత్రి వేళల్లో మందుబాబులకు అడ్డాగా మారింది . మందుబాబులు రాత్రి వేళల్లో తప్ప తాగి బీరు సీసాలను పగలగొట్టి రణరంగం సృష్టిస్తున్నారు. బహిరంగ ప్రదేశాలలో మద్యపానం నిషేధం అమలులో పోలీసు, అటు ఎక్సైజ్ శాఖ అధికారులు ఏమి పట్టించుకోకపోవడంతో విద్యార్థులు, ఉదయమే వాకింగ్ కోసం వచ్చే ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.



# నంద్యాల మున్సిపల్ శాఖలో 'ముదుర్లు'

రాష్ట్రంలో ఎక్కడా లేనివిధంగా వార్డు అడ్మిన్ సెక్రట రీలకు రెవెన్యూ ఇన్స్పెక్టర్లుగా బాధ్యతలు అప్పగిం చారు. వారు మున్సిపల్ నిబంధనలు అర్థం చేసుకోలేక, అవగాహన లేక ప్రజలను ముప్పుతిప్పలు పెడు తున్నారని విమర్శలొస్తున్నాయి. టౌన్ ప్లానింగ్ సెక్రటరీలను ఇన్చార్జి టీబీ బీఓలుగా, ఎమినిటీస్ సెక్రటరీలను ఇన్చార్జి ఏఈలుగా నియమిస్తూ ఆయా శాఖలే ఉత్తర్వులు జారీ చేశాయి. కానీ అడ్మిన్ లను రెవెన్యూ ఇన్స్పెక్టర్లుగా నియమించాలని సి డి ఎం ఏ నుంచి ఉత్తర్వులు జారీ చేయకపోయినా నంద్యాల పురపాలక సంస్థలో మాత్రమే కొందరిని ఉన్నత స్థానంలో కూర్చోబెట్టినట్లు తెలుస్తుంది. గతంలో రెగ్యులర్ ఉద్యోగులే ఆర్ఐలుగా విధులు నిర్వహించేవారు. ఫిర్యాదులు వస్తే వారు కూడా బాధ్యతతో పనిచేసేవారు. కానీ సచివాలయ వ్యవస్థ వచ్చాక సంఖ్యాబలం ఉండటంతో కొందరు సెక్రటరీలు తప్పు చేసి కూడా చేయలేదని బుకాయించే పరిస్థితులు కనిపిస్తున్నాయి. దీనివల్ల మొత్తం వ్యవ స్థకే చెడ్డపేరు వస్తోంది. ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధులుగా ఉండాలని మాజీ సీఎం వైఎస్ జగన్మో హన్ రెడ్డి తీసుకొచ్చిన సచివాలయ వ్యవస్థ ఉన్నతాధికారులకు డబ్బులు సంపాదించి పెట్టేందుకు ఉపయోగపడుతోందనే విమర్శలు వినిపిస్తున్నాయి. పబ్లిక్ హెల్త్ సెక్షన్ పరువు గంగపాలవుతోందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. గతంలో క్లాప్ యూజర్ చార్జీలు వసూలు చేయొద్దని ప్రభుత్వం చెప్పినప్పటికీ కొందరు సెక్రటరీలు, సిబ్బంది అనధికారికంగా యూజర్ చార్జీలు వసూలు చేసి, వాటిని మున్సిపాలిటీ కి చెల్లించకుండా దుర్వినియోగానికి పాల్పడ్డారు.

**ఇంజనీరింగ్ శాఖ ఇజ్జత్ పోతుంది** ఇక ఇంజనీరింగ్ భాగంలో అవినీతి విచ్చలవిడిగా సాగుతుందన్న విమర్శలు వినిపిస్తున్నాయి టెండర్లు పూర్తయ్యాక అగ్రిమెంట్ నుంచి మొదలుకొని పనులు చేసి బిల్లులు పెట్టేంత వరకు ప్రతి ఒక్కరి చేతులు తడపాల్సి వస్తుందని కాంట్రాక్టర్లు వాపోతున్నారు. డిన్నర్ ఓపెన్ చేయడానికి అగ్రిమెంట్ చేయడానికి బిల్లు పెట్టడానికి ఆ బిల్లు ఆమోదం పొందాలంటే కమిషనర్ పేసి లో అకౌంట్ సెక్షన్లో ప్రతిచోట మామూలు ఇవ్వాల్సిందేనని చెబుతున్నారు దానికోసం ఫోన్లు చేసి మరి అడుగుతున్న పరిస్థితి ఉందని విమర్శలు ఉన్నాయి.

**లక్షలు గడిస్తున్న డిపిబీపిఓలు** టౌన్ ప్లానింగ్ పారదర్శకత తీసుకురావాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం తీసుకువచ్చిన సివిస్ సిస్టం వార్డ్ ప్లానింగ్ సెక్రటరీలు, లక్షలు గడిస్తున్న టీపీబీఓలు టౌన్ ప్లానింగ్ పారదర్శకత తీసుకురావాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం తీసుకొచ్చిన సివిస్ సిస్టమ్ వార్డు ప్లానింగ్ సెక్రటరీలు, టీపీబీఓల పాలిట వరంలా మారింది. కొత్తగా ప్లాన్ తీసుకోవా లన్నా,

ఇంప్రూవ్మెంట్ చేయాలన్నా ఎల్ పీలు ప్లాన్ అప్లోడ్ చేయాల్సి ఉంటుంది. ప్లానింగ్ సెక్రటరీలు వాటిని వెరిఫై చేస్తారు. టౌన్ ప్లానింగ్ ఉన్నతాధికారులతో పనిలేకుండానే ప్లాన్లు వచ్చేస్తున్నాయి. దీంతో టీపీబీఓలు, కొందరు ప్లానింగ్ సెక్రటరీలు దీన్ని తమకు అనుకూలంగా మార్చు కున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇటీవల ప్రభుత్వం ప్రవేశపెట్టిన బిల్డింగ్ పీనలై జేషన్ స్కీం కూడా వీరికి కాసులు కురిపిస్తోంది. నంద్యాల పట్టణం లోని పద్మావతి నగర్, ఎన్జీవోస్ కాలనీ, ఎస్ బి ఐ కాలనీ వంటి ప్రాంతాల్లో చాలా వాటిని బీపీఎస్ గా చూపి ఒక్కో బిల్డింగ్ కు లక్ష నుంచి రెండు లక్షల వరకూ వసూలు చేస్తు న్నట్లు తెలిసింది. మున్సిపాలిటీలో ఇంత పెద్ద ఎత్తున అవినీతి జరుగుతున్నా అవినీతి నిరో ధక శాఖ(ఏసీబీ) చోద్యం చూస్తోందన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఇటీవల కాలంలో ఒక్క కేసు కూడా నమోదు కాలేదంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు.

**అవినీతికి పాల్పడితే కఠిన చర్యలు** దీనిపై నంద్యాల మున్సిపల్ కమిషనర్ బండి శేషన్నను వివరణ కోరగా అధికారులు

ఉద్యోగులు సిబ్బంది ఎవరైనా అవినీతి కి పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు ఫ్లాప్ యూజర్ చార్జీలను అక్రమంగా వాడుకున్న సిబ్బందిపై ఇదివరకు చర్యలు తీసుకున్నామని గుర్తు చేశారు

ప్రజలు ఎవరు డబ్బు ఇవ్వరాదని ఎవరైనా డబ్బు ఇవ్వాలని గట్టిగా డిమాండ్ చేస్తే తన దృష్టికి తీసుకురావాలని ఆయన సూచించారు.

# అసోం సిఎంగా హిమంత బిశ్వశర్మ

బిశ్వ శర్మతో పాటు బీజేపీ నుంచి ఇద్దరు, ఏజీపీ, బీపీఎఫ్ నుంచి ఒక్కొక్కరు మంత్రులుగా ప్రమాణస్వీకారం చేశారు. అస్సాంలో బీజేపీ సారథ్యంలోని ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి రావడం ఇది వరుసగా మూడోసారి కాగా, అసోం ముఖ్యమంత్రిగా శర్మ పగ్గాలు చేపట్టడం రెండోసారి. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్‌షా, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్, పలువురు కేంద్ర మంత్రులు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ సహా పలువురు ఎన్డీయే పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ఉపముఖ్యమంత్రులు హాజరయ్యారు. హిమంత బిశ్వ శర్మతో పాటు రామేశ్వర్ తేలి, అతుల్ బోరా, చరణ్ బోరో, అజంతా నియోగ్ మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో రాష్ట్రాభివృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని, కొత్త టీమ్‌తో కలిసి పూర్తి అంకితభావంతో పటిష్టమైన, మరింత అభివృద్ధి చెందిన, సుసంపన్నమైన అస్సాంను నిర్మిస్తామని శర్మ ప్రకటించారు. హిమంత బిశ్వ శర్మ తొలిసారి 2021లో సీఎంగా ప్రమాణ స్వీకారం చేసారు. బీజేపీ సారథ్యంలోని ఎన్డీయే ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఘనవిజయం సాధించి వరుసగా మూడోసారి అధికారంలోకి వచ్చింది. మొత్తం 126 స్థానాల్లో ఎన్డీయే 102 సీట్లు గెలుచుకుంది. బీజేపీ 82 సీట్లు దక్కించుకోగా, భాగస్వామ్య పార్టీలైన ఏజీపీ, బీపీఎఫ్ చెరో 10 సీట్లు గెలుచుకున్నాయి. కాంగ్రెస్ సారథ్యంలోని కూటమికి 19 సీట్లు వచ్చాయి. భాజపా ఒక్కటే 82 సీట్లు గెలుచుకోగా.. దాని కూటమి భాగస్వాములైన ఏజీపీ, బీపీఎఫ్ చెరో 10 సీట్లు దక్కించుకున్నాయి. దీంతో ఎన్డీఏ రాష్ట్రంలో వరుసగా మూడోసారి తమ ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసింది. ఈ కార్యక్రమానికి ముందు వేదిక వద్ద ఓ వ్యక్తి అనుమానాస్పదంగా తచ్చాడుతున్నట్లు పోలీసులు గుర్తించారు. తనిఖీ చేయగా అతడి వద్ద తుటాలు లభ్యమయ్యాయి. వెంటనే అనుమానితుడిని బసిస్ట పోలీస్‌స్టేషన్‌కు తరలించి విచారణ చేపట్టామన్నారు. హిమంత ప్రమాణస్వీకార కార్యక్రమానికి పీఎం మోదీ సహా పలువురు కీలక నేతలు హాజరైన నేపథ్యంలో ఈ ఘటన చోటుచేసుకోవడం గమనార్హం.

# ఏపీలో స్థానిక ఎన్నికలపై ఎస్ఈసీ స్పెషల్ ఫోకస్

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల కమిషన్ స్థానిక సంస్థల ఎన్నికల (ఞశీఖ్రీ దీశీఎ జుశ్రీవమ్‌ఱశీఅం) నిర్వహణపై ఈరోజు(మంగళవారం) కీలక సమావేశం నిర్వహించింది. స్టేట్ ఎలక్షన్ కమిషనర్ అనిల్ చంద్ర పునేఠా అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఎన్నికల సన్నాహకాలు, ప్రీ-ఎలక్షన్ కార్యకలాపాల పురోగతిపై విస్తృతంగా చర్చించారు. ఈ సమావేశానికి పంచాయతీరాజ్, మున్సిపల్, బీసీ సంక్షేమ శాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు. గ్రామ పంచాయతీలు, అర్బన్ లోకల్ బాడీస్ ఎన్నికల నిర్వహణకు సంబంధించిన అంశాలపై అధికారులు వివరాలు సమర్పించారు.

# పోక్సో కేసు: బండి భగీరథ్‌కు సిట్ నోటీసులు

## మైనర్ బాలికపై లైంగిక దాడి ఆరోపణల కేసు

## రేపు మధ్యాహ్నం విచారణకు హాజరు కావాలని నోటీసులు

## కేసును సీరియస్‌గా తీసుకున్న రాష్ట్ర ప్రభుత్వం

కేంద్ర సహాయమంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్‌కు ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) నోటీసులు జారీ చేసింది. మైనర్ బాలికపై లైంగిక దాడి చేశాడనే ఆరోపణలతో అతనిపై పోక్సో కేసు నమోదైన విషయం తెలిసిందే. ఈ క్రమంలో విచారణకు హాజరు కావాలంటూ సిట్ నోటీసులు పంపించింది. రేపు మధ్యాహ్నం రెండు గంటలకు పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో విచారణకు హాజరు కావాలని అందులో పేర్కొంది. బండి భగీరథ్ కేంద్ర మంత్రి కుమారుడు కావడంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ కేసును సీరియస్‌గా తీసుకుంది. కేసు విచారణ పారదర్శకంగా జరగాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డీజీపీని ఇటీవల ఆదేశించిన విషయం తెలిసిందే. ఈ కేసు సిట్ విచారిస్తోంది. బండి భగీరథ్‌పై బాధితురాలి తల్లి ఫిర్యాదు చేయడంతో కేసు నమోదైంది. మరోవైపు, తనను హనీట్రాప్ చేశారని బండి భగీరథ్ కరీంనగర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు.



# పెట్రోల్, డీజిల్ లభ్యత, ధరలపై కేంద్రమంత్రి కీలక వ్యాఖ్యలు

రిటైల్ ఇంధన లభ్యతపై కేంద్రం భరోసా ఇచ్చింది. అయితే పెట్రోల్, డీజిల్, ఎల్పీజీ అమ్మకాలపై చమురు మార్కెటింగ్ కంపెనీలు నష్టపోవడం పట్ల కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పూరి ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సంక్షోభం ఎక్కువ కాలం కొనసాగితే ఆ భారాన్ని దేశీయ వినియోగదారులపై మోపే పరిస్థితి రావొచ్చని అభిప్రాయపడ్డారు.దేశంలో చమురు సరఫరాపై ఆందోళన వ్యక్తమవుతున్న క్రమంలో హర్దీప్ సింగ్ పూరి స్పందించారు. చమురు సరఫరాలో ఇబ్బందులేమీ లేవని హామీ ఇచ్చారు. దేశంలో తగినన్ని చమురు నిల్వలున్నాయని వెల్లడించారు. దేశంలో ప్రస్తుతం 69 రోజులకు సరిపడే క్రూడాయిల్, ఎల్ఎన్జీ నిల్వలు ఉన్నాయని అన్నారు. 45 రోజులకు సరిపడా ఎల్పీజీ స్టాక్ ఉందని స్పష్టం చేశారు. ఎల్పీజీ ఉత్పత్తిని దేశంలో గణనీయంగా పెంచినట్లు తెలిపారు. రోజుకు 35,000 టన్నుల నుంచి 50,000 టన్నుల వరకు ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచామని అన్నారు. ప్రస్తుత పశ్చిమాసియా యుద్ధం వల్ల తలెత్తిన సంక్షోభాన్ని సమర్థవంతంగా, బాధ్యతగా ఎదుర్కొన్నామని అన్నారు. ప్రధాని మోదీ ఇచ్చిన సలహా ప్రజలను అప్రమత్తం చేయడానికేనని తెలిపారు. దేశంపై ఆర్థికభారం పడకుండా ఆయన ఈ సూచన చేశారని తెలిపారు.

# 'నీట్' పరీక్ష లీకేజీపై స్పందించిన రాహుల్ గాంధీ

వైద్య విద్య జాతీయ అర్హత ప్రవేశ పరీక్ష(నీట్-యూజీ) 2026కు సంబంధించిన ప్రశ్నాపత్రం లీకైనట్లు వచ్చిన వార్తలపై లోక్ సభలో ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ పార్టీ అగ్రనాయకుడు రాహుల్ గాంధీ స్పందించారు. దాదాపు 22 లక్షలమంది నీట్ పరీక్షను రాశారని గుర్తు చేశారు. ఆ విద్యార్థులు పడిన కష్టాన్ని, వారి కలలను బీజేపీ సారథ్యంలోని అవినీతి వ్యవస్థ ఛిన్నాభిన్నం చేసిందని ఆయన 'ఎక్స్' వేదికగా మండిపడ్డారు. నీట్ పరీక్ష రద్దయిందని, దీంతో లక్షలాది మంది విద్యార్థుల కఠోర శ్రమ, త్యాగాలు, కలలు చిన్నాభిన్నమయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. పిల్లల కోసం కొందరి తండ్రులు రుణాలు తీసుకున్నారని, మరికొందరి తల్లులు బంగారం అమ్మేశారని పేర్కొన్నారు. లక్షలాది మంది విద్యార్థులు ఎన్నో నిద్రలేని రాత్రులు కష్టపడి చదివితే, వారికి దక్కిన ప్రతిఫలం 'పేపర్ లీకేజీ-పరీక్ష రద్దు' అని ధ్వజమెత్తారు. ప్రభుత్వ నిర్లక్ష్యం, విద్యా వ్యవస్థలో వ్యవస్థీకృతమైన అవినీతి పేపర్ లీకేజీకి నిదర్శనమని మండిపడ్డారు. ఇది కేవలం వైఫల్యం కాదని, యువత భవిష్యత్తుపై జరిగిన నేరమని విమర్శించారు. ప్రతిసారి పేపర్ మాఫియా ఎలాంటి శిక్ష లేకుండా తప్పించుకుంటోందని అన్నారు. కానీ విద్యార్థులు శిక్ష అనుభవిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నీట్ పరీక్ష లీకేజీ కారణంగా విద్యార్థులు మరోసారి అదే మానసిక ఒత్తిడి, ఆర్థికపరమైన భారం, అస్థిరతను భరించాల్సి వస్తోందని అన్నారు. ప్రధాని మోదీ చెబుతోన్న అమృత్ కాలం దేశానికి విషమయంగా మారిందని అన్నారు.

# కొత్తగా 5 ఫైర్ స్టేషన్ల ఏర్పాటు

కొత్తగా ప్రతిపాదించిన 5 ఫైర్‌స్టేషన్ల ఏర్పాటును వేగవంతం చేయాలని ఆంధ్రప్రదేశ్ హోంమంత్రి వంగలపూడి అనిత సూచించారు. విశాఖపట్నం పశ్చిమ పారిశ్రామిక ప్రాంతాల్లో ఇండస్ట్రీల భాగస్వామ్యంతో ఫైర్‌స్టేషన్లను ప్రతిపాదించినట్లు తెలిపారు. అగ్నిమాపక శాఖలో 1,275 ఖాళీలను దశల వారీగా భర్తీ చేయాలని ఆదేశించారు. అగ్నిమాపక శాఖ పనితీరుపై అనిత సచివాలయంలో మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఫైర్‌స్టేషన్లు లేని 22 నియోజకవర్గాల పరిస్థితిపై అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా పలు కీలక అంశాలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా హోంమంత్రి అనిత మాట్లాడారు. జాబ్ క్యాలెండర్‌లో ఉన్న 305 పోస్టుల నియామక ప్రక్రియ వేగవంతం చేయాలని ఆదేశించారు. ఫైర్ సిబ్బంది స్పందన సమయాన్ని 30 నిమిషాల నుంచి 15 నిమిషాలకు తగ్గించాలని మార్గనిర్దేశం చేశారు. పరిశ్రమల సహకారంతో ఫైర్ అవుట్‌పోస్టుల ఏర్పాటును పరిశీలించాలని హోంమంత్రి అనిత సూచించారు. ఫైర్ టెండర్ల వినియోగంపై ప్రత్యేక ఆడిట్ నిర్వహించాలని ఆదేశించారు. సెజ్ ప్రాంతాల్లో సమష్టి స్టేషన్ల ఏర్పాటుపై దృష్టిసారించాలని పేర్కొన్నారు. పరిశ్రమల్లో ఫైర్‌సేఫ్టీ అధికారుల నియామకం తప్పనిసరిగా చేయాలని స్పష్టం చేశారు. లైసెన్స్ పొడిగింపులకు ÷ర్‌సేఫ్టీ సర్టిఫికెట్లు తప్పనిసరి చేయాలని సూచించారు. అడవిలో అగ్నిప్రమాదాల నియంత్రణలో డ్రోన్ల వినియోగంపై దృష్టిసారించాలని ఆదేశించారు. వ్యర్థాలపై సరైన వర్గీకరణ లేకపోవడంతో అగ్నిప్రమాదాలు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. పాఠశాలలు, ఆస్పత్రులు, అపార్ట్‌మెంట్లల్లో ÷ర్‌సేఫ్టీ అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని దిశానిర్దేశర చేశారు. 'ఆపద మిత్ర' తరహాలో యువతకు స్వచ్ఛంద సేవా శిక్షణను విస్తరించాలని సూచించారు. సింగపూర్, స్విట్జర్లాండ్ విపత్తు నిర్వహణ విధానాలపై అధ్యయనం చేయాలని మార్గనిర్దేశర చేశారు. ఛత్తీస్‌గఢ్, చండీగఢ్ నమూనాలను పరిశీలించి నివేదిక ఇవ్వాలని సూచించారు. అగ్నిమాపక అత్యవసర సేవలను 112 సేవలతో సమన్వయం చేయాలని హోంమంత్రి అనిత ఆదేశాలు జారీ చేశారు.

# ఖర్చులు తగ్గింపు...మోడీ నుంచే మొదలవ్వాలి !

మంచో చెడో...ప్రధాని మోడీ చేసిన ఓ సూచన ఇప్పుడు దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. ఇంకా మారాల్సి ఉంది. దీనిపై పైనుంచి కింది వరకు చర్చించాలి. అదేంటంటే ఖర్చులు తగ్గించాలి. బంగారం కొనగూడదు.. ఇంధనం తగ్గించుకుని వాహనాలను మూలన పెట్టాలి. లేదా తక్కువ మోతాదులో ఇంధనం వాడుకోవాలి. దేశహితం కోసం ఇది మంచిదే. అయితే ఎవరు ఖర్చులు తగ్గించాలన్నదే ముఖ్యం. దేశ ఆర్థిక వ్యవస్థ బలోపేతం కావడానికి ముందుగా ఖర్చుల జాబితాను రూపొందించి తగ్గించాలి. ప్రధాని మొదలు, ఎమ్మెల్యేల వరకు ఖర్చులు తగ్గించే ప్రయత్నం నేటినుంచే మొదలు పెడితే మంచిది. ఇందులో ప్రధానంగా రాజకీయ నాయకలు నుంచి తగ్గింపు మొదలైతే దేశం దరిద్రం పోతుంది. ముందుగా వారి జీతభత్యాల్లో కోత పెట్టాలి. వేలకోట్లు జీతభత్యాలు, విమాన ఖర్చులు, కార్లు, కాన్వాయ్‌ల ఖర్చులు వెంటనే కోత విధించాలి. ప్రధాని పిలుపు మేరకు దేశ ప్రజలు ఇంధన వినియోగం, బంగారం కొనుగోళ్లు, వంట నూనెల వినియోగం 10 శాతం తగ్గించుకుని, ఎరువుల దిగుమతులను 50శాతం మేర తగ్గించి, అనవసర విదేశీ పర్యటనలను మానుకుంటే.. ఏడాదిలో 4500 కోట్ల డాలర్ల మేర విదేశీ మారక ద్రవ్య నిల్వలను ఆదా చేయొచ్చని ఒక అంచనా. అంటే మన కరెన్సీలో దాదాపుగా రూ.4.3 లక్షల కోట్లు అన్న మాట. ఇది మంచి సలహా గనక ఎవరు తగ్గించుకోవాలన్న చర్చ మొదలు పెట్టాలి. అందుకే రాజకీయంగా అవుతున్న దుబారాను ముందుగా తగ్గించాలి. ఈ ఖర్చులు తగ్గితే విదేశీ మారకం నిల్వలు పెరుగుతాయి. దేశ జిడిపి పెరుగుతుంది. ప్రజలకు నిత్యావసర వస్తువులు సరసమైన ధరలకు దక్కుతాయి. రాజకీయ నాయకులు జీతభత్యాలు, కార్లు, విమానాలు, హెలికాప్టర్ల ఖర్చులు, అనవసరంగా విదేశీ టూర్లు, ఉచిత పథకాలు వంటివన్నింటిపైనా బ్యాన్ విధించాలి. ముందుగా ప్రధాని మోడీ టూర్లు తగ్గాలి. సిఎంల ప్రమాణాలకు సిఎంలను, కేంద్రమంత్రులను పిలవడం వల్ల ఎంత ఖర్చయ్యిందో లెక్కలు చెప్పాలి. అట్టహాసపు ప్రమాణ స్వీకారాల ఖర్చును దేశంపై రుద్దడం ఎంతవరకు సమంజసమో ఆలోచించాలి. చంద్రబాబు లాంటి వారు హెలికాప్టర్లు వేసుకుని పెన్షన్లు పంచడానికి వెళ్లడాన్ని నిషేధించాలి. అనవసర ఖర్చులతో రాష్ట్ర ఖజనాలను గుల్లచేసిన వారినుంచి ఆ మొత్తాలను రాబట్టాలి. ఇందుకోసం ఎంతటి కఠిన నిర్ణయమైనా తీసుకున్నా ఫర్వాలేదు. దేశ ఆర్థిక వ్యవస్థ బాగా ఉందంటే...అందుకు విదేశీ మారక నిల్వల మొత్తమే రుజువు. విదేశీ మారక ద్రవ్య నిల్వలు అత్యంత కీలక పాత్ర పోషిస్తాయి. ఒక దేశం ఎంత ధనికమైనది, ఎంత సురక్షితమైనది అని చెప్పడానికి ఈ ఫారెక్స్ రిజర్వులు కొలమానం లాంటివి. ఇవి తగ్గుతాయంటే మనం దిగుమతులను తగ్గించాలి. మన వ్యవసాయ ఉత్పత్తులను విదేశాలకు అమ్ముకోవాలి. ఇక్కడ రైతులు ధాన్యం కొనుగోళ్లు లేక దిగాలు పడుతున్నారు. అందువల్ల దేశీయంగా ఉత్పత్తి అయిన వస్తువులను వాడుదాం. అప్పుడు కూడా భారీగా ఖర్చులు తగ్గుతాయి. మోడీ ఇచ్చిన సలహాలను పాజిటివ్‌గా తీసుకుంటే మంచిదే. అయితే ఇది రాజకీయ నాయకులకు మాత్రమే హెచ్చరిక కావాలి. వారే తమ ఇంటి నుంచి సంస్కరణలు ప్రారంభించాలి. ఇకపోతే ప్రధాని మోదీ తన ప్రసంగంలో బంగారం గురించి ప్రత్యేకంగా ప్రస్తావించడానికి కారణం ఏంటంటే.. భారతీయులు ఏడాదికి సగటున కొనే పసిడి దాదాపు 700-900 టన్నులని అంచనా! దీని విలువ సుమారు రూ.13.69 లక్షల కోట్లు. 2024-25తో పోలిస్తే.. 2025-26లో మన బంగారం దిగుమతులు దాదాపు 24శాతం పెరిగాయి. భారతీయులు కొనే బంగారంలో 90 శాతానికి పైగా విదేశాల నుంచి దిగుమతి చేసుకుంటున్నదే. అందుకు మనం భారీగా విదేశీ మారక ద్రవ్యాన్ని ఖర్చు చేయాల్సి వస్తోంది. కాబట్టి మోదీ చెప్పినట్లు ఏడాది పాటు బంగారం కొనకుండా ఉంటే కచ్చితంగా మన విదేశీ మారక ద్రవ్య నిల్వలపై భారం కాస్తంతైనా తగ్గుతుంది. ఇందులో ఉన్నత వర్గాల వారి కొనుగోళ్లే ఎక్కువని గుర్తించాలి. ఉన్నత వర్గాల వారు సైతం

బంగారం కొనుగోళ్లు చేపట్టకుండా చూడాలి. బంగారం దిగుమతలపై ఆంక్షలు విధించాలి. దీంతో దేశీయంగా ఇళ్లల్లో మూలుగుతున్న బంగారన్ని బయటకు తీసి ఆదాయ వనరుగా మార్చాలి. ఇవన్నీ చేయగలుగుతామని చెప్పాలి. ఇకపోతే ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో కేంద్రంలో బీజేపీ అధికార పగ్గాలు చేపట్టినప్పుడు, సామాన్యుడు తన కష్టాలన్నీ తీరిపోతాయని, భవిష్యత్తు బంగారం అవుతుందని కలలుగన్నాడు. కానీ కలలు కల్లలు అయ్యాయి. వస్తూత్పత్తి పెరిగింది. దాన్యం దిగుబడులు పెరిగాయి. కానీ ధరలు అమాంతంగా అంతకు రెట్టింపు అయ్యాయి. విద్యవైద్యం ఖరీదైన వస్తువుగా మారింది. అందుకే ప్రధాని మోడీ మాటలను సానుకూలంగా తీసుకుని నిజాన్ని మాట్లాడుకోవాల్సిన సమయం ఆసన్నమైంది. అచ్చే దిన్ అన్న మోడీ మంచి రోజులు నిజంగా సామాన్యుడి ముంగిట నిలిచాయా అన్నది కూడా చర్చించాలి. కానీ నినాదాల హోరులో నిజాలు సమాధి అయ్యాయి. ప్రభుత్వ ప్రకటనలు చూస్తుంటే భారతదేశం వెలిగిపోతున్నట్లు కనిపిస్తున్నది. కానీ సామాన్యుల బతుకులు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా మారింది. ప్రపంచంలోనే 5వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ, డిజిటల్ ఇండియా విప్లవం, మేక్ ఇన్ ఇండియా అంటూ భారీ నినాదలు బయలుదేరాయి. కానీ రాజకీయ నాయకులు బలపడుతున్నారు. ప్రజలు బలహీన పడుతున్నారు. రాజకీయ నాయకులకు ఊడిగం చేసే దౌర్భాగ్యం పెరుగుతోంది. ఒక దేశంగా మనం ఎంత గర్వంగా తలెత్తుకుంటున్నామో, అదే స్థాయిలో అప్పుల భారంతో తల దించుకోవాల్సిన పరిస్థితి కనిపిస్తున్నది. అందుకే ఖర్చులు తగ్గించుకోవడం అవసరమే. అది రాజకీయ నాయకలు నుంచి మొదలు కావాలి. మోడీ ఒక నిర్ణయం తీసుకుని పార్లమెంటులో చట్టం చేయాలి. రాజకీయ నాయకుల జీతభత్యాలు, పెన్షన్లు ఎత్తేయాలి. విదేశీ టూర్లు, విమాన ఖర్చులపై ఆంక్షలు విధించాలి. ఉచిత పథకాలను ఎత్తేయాలి. అప్పుడే దేశం బాగుపడుతుంది. మోడీ కోరుకున్న ఖర్చుల తగ్గింపు ఆలోచన కార్యరూపం దాలుస్తుంది.

# జగన్‌వి నీతి మాలిన రాజకీయాలు

ఆయన మీడియాతో మాట్లాడారు. జగన్ రెడ్డి లాంటి దుర్మార్గుడి చూపు రాష్ట్రంపై పడకూడదని నాడు ఆయన తండ్రే తరిమేశారని ఆరోపించారు. ప్రజావేదిక కూల్చివేతతో జగన్ రెడ్డి రాష్ట్రంపై తన దుర్మార్గాలకు శ్రీకారం చుట్టారని దుయ్యబట్టారు. మూడు రాజధానుల పేరుతో అధికారంలో ఉన్న ఐదేళ్లు అరాచకం సృష్టించారని మంత్రి కొల్లు రవీంద్ర ఆగ్రహించారు. భూములిచ్చిన రైతన్నలను పోలీసుల లాఠీలతో కొట్టించి, బూటు కాళ్లతో తన్నించారని విమర్శించారు. పేదల బియ్యాన్ని పందికొక్కులా బొక్కేసినోళ్లు కూడా నీతులు మాట్లాడటం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు. జగన్ తన తండ్రి అధికారాన్ని అడ్డం పెట్టుకుని క్విడ్ ప్రో కో ద్వారా ప్రజల ఆస్తులను దోచారని మండిపడ్డారు. ఐదేళ్లు అడ్డగోలుగా దోచుకుని అమరావతి నిర్మాణంపై నిందలేయడం సిగ్గుచేటని అన్నారు. మావిగన్ అంటూ ఇప్పుడు మాట్లాడే వైసీపీ నేతలు.. గత ఐదేళ్లు ఏం చేశారు..? అని ప్రశ్నించారు. జగన్ రెడ్డికి భజన చేయడం తప్ప వైసీపీ నేతలు సొంత బుర్రలు వాడటం మానేశారని సెటైర్లు గుప్పించారు.అమరావతే రాజధాని అని ఒకసారి.. మూడు రాజధానులని మరోసారి.. ఇప్పుడు మావిగన్ అంటూ నీతి లేని వ్యాఖ్యలు చేస్తున్నారని కొల్లు రవీంద్ర ధ్వజమెత్తారు. కృష్ణా గుంటూరు జిల్లాల్లోని వైసీపీ నేతలు జగన్ రెడ్డికి భజన చేయడం తప్ప రాష్ట్రాభివృద్ధి పట్టదా..? అని నిలదీశారు. మూడు ప్రాంతాల అభివృద్ధి లక్ష్యంగా కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు. రాయలసీమకు గతంలో కియా, ఇప్పుడు డ్రోన్స్, డిఫెన్స్, రాయల్ ఎన్ ఫీల్డ్ తీసుకువచ్చామని ప్రస్తావించారు. ఉత్తరాంధ్రలో భోగాపురం, గూగుల్ డేటా సెంటర్, అర్సెలార్ మిట్టల్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఇప్పుడు నీతులు మాట్లాడుతున్న బియ్యం దొంగ ఐదేళ్లలో బందరు పోర్టు ఎందుకు పూర్తి చేయలేదో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. పేర్ని నాని తన స్థాయి మరిచి ప్రధానమంత్రి నరేంద్రమోదీ గురించి మాట్లాడుతున్నారని కొల్లు రవీంద్ర తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

# నీట్ పేపర్ లీక్ కేసు

అలాగే మే 3వ తేదీన ఈ నీట్ పరీక్ష నిర్వహించగా.. అంతకు ముందే ఈ పరీక్ష పేపర్ లీక్ అయినట్లు అధికారులు ధృవీకరించారు. ఈ ప్రశ్నాపత్రం రూ. 20 వేల నుంచి రూ. 2 లక్షల వరకు విక్రయించినట్లు గుర్తించారు. కేరళలోని ఒక ఎంబీబీఎస్ విద్యార్థి వద్ద ఈ పేపర్ లీక్ అయినట్లు పోలీసులు కనుగొన్నారు. మే 1వ తేదీన సికార్‌లోని స్నేహితుడితో ఎంబీబీఎస్ విద్యార్థి ఈ ప్రశ్నాపత్రం పంచుకున్నట్లు తెలుస్తుంది. ఆ తర్వాత కోచింగ్ సెంటర్లు, అభ్యర్థులకు ఈ పేపర్ లీక్ అయినట్లు సమాచారం.నైల్ పరీక్షల్లో అసలు ప్రశ్నాపత్రంలోని 140 ప్రశ్నలు సరి పోలాయి. ఈ 140 ప్రశ్నలు సోషల్ మీడియాలో విస్తృతంగా వైరలయ్యాయి. ఈ విషయాన్ని గుర్తించిన ప్రభుత్వం ఈ పరీక్షను రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది. ఈ పరీక్ష నిర్వహించే తేదీలు త్వరలో ప్రకటిస్తామని వెల్లడించింది.

# ఎన్యుమరేటర్లకు సహకరించండి



**బండి ఆత్మకూరు నంది పత్రిక మే 12:** గ్రామాలలో జనగణన నిర్వహిస్తున్న ఎన్యుమరేటర్లకు, సిబ్బందికి ప్రజలు సహకరించాలని మండల తహసీల్దార్ పద్మావతమ్మ విజ్ఞప్తి చేశారు. మంగళవారం బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న పరమటూరు భోజనం పెద్దదేవలాపురం సంత జూటూరు గ్రామాల్లో సిబ్బంది నిర్వహిస్తున్న జనగణన కార్యక్రమాన్ని తాసిల్దార్ పరిశీలించారు. సంత జూటూరు గ్రామంలో జరుగుతున్న జనగణన సర్వే పనులను తాసిల్దార్ ప్రత్యక్షంగా పరిశీలించారు. జనగణనకు సంబంధించిన వివరాలను సేకరించినందుకు వస్తున్న సిబ్బందికి ప్రజలు సహకరించాలని కోరారు. ఈ విషయంలో ప్రజలు ఎలాంటి అపోహలు పడవద్దని పేర్కొన్నారు. ఈనెల 20వ తేదీలోగా జన గణన ను పూర్తి చేయాలని ప్రభుత్వం నుండి ఆదేశాలు వచ్చాయి కాబట్టి, ఈ విషయంలో జనగణన పూర్తి అయ్యేందుకు ఎన్యూమరేటర్లకు ప్రజలు సిబ్బందికి సంపూర్తిగా సహకరించాలని తాసిల్దారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ నరసింహులు, భోజనం పంచాయతీ కార్యదర్శి చంద్ర నాయక్ జూనియర్ అసిస్టెంట్ శ్యామ్, వీఆర్వో కృష్ణ,గ్రామ రెవెన్యూ అధికారి నాగేశ్వరరావు తో పాటు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## ప్రజా శక్తి బేతంచెర్ల విలేఖరికి మాతృ వియోగం.

**నివాళులు అర్పించిన ఎంపీపీ.**

**వైసిపి సీనియర్ నాయకులు బుగ్గన చంద్రా రెడ్డి.**

**సీనియర్ అడ్వకేట్ నందిపల్లె నారాయణ -విలేఖర్లు & సిఐటియు నాయకులు.**







**బేతంచెర్ల మే12 ( నందిపత్రిక ).** బేతంచెర్ల పట్టణంలోని దుర్గా పేట కాలనీకి చెందిన ప్రజాశక్తి విలేఖరి జి.వేణుగోపాల్ తల్లి జి.ముద్దవరం ప్రభావతమ్మ ( నాగలక్ష్మమ్మ) (83 సం.లు ) అనారోగ్యంతో మంగళవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న బేతంచెర్ల మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు బుగ్గన నాగభూషణం రెడ్డి, మండల సీనియర్ వైసీపీ నాయకులు బుగ్గన చంద్రారెడ్డి జి.ప్రభావతమ్మ మృతి పట్ల సంతాపం తెలిపారు. వారి మృత దేహంపై పూలమాలలు వేసి నివాళులు లర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు నడ్డి శ్రీనివాసులు, సుందర రాజు, జెల్లా శ్రీను, గజ్జి మురళి, నత్తి అంజి, రాము తదితరులు పాల్గొన్నారు.అలాగే బేతంచెర్ల సీనియర్ అడ్వకేట్ నందిపల్లె నారాయణ, బి ఆర్ కె.న్యూస్ చానల్ నాగరాజు, సీనియర్ పాత్రికేయులు జె.మద్దులేటి, సిఐటీయు పట్టణ అధ్యక్షులు ఎస్. ఖాజా బాష,సిఐటియు నాయకులు రాజబాబు,లారీ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్య దర్శి బి.రామాంజనేయులు,ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు మద్దిలేటీ,సిఐటియు సభ్యులు కె. రామ కృష్ణ, రామళ్ళ కోట మద్దయ్య, పి.విజయ్ టింగు తదితరులు బేతంచెర్ల ప్రజాశక్తి విలేఖరిజి.వేణుగోపాల్ తల్లి నాగ లక్ష్మమ్మ మృత దేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.

## బండి ఆత్మకూరులో మరమ్మత్తుకు నోచుకోని బోరు

**బండి ఆత్మకూరు నంది పత్రిక మే 12:** బండి ఆత్మకూరులోని మెయిన్ ప్రాథమిక పాఠశాల వద్ద ఉన్న బోరింగ్ కు మరమ్మత్తులు చేయించాలని ఈ ప్రాంత ప్రజలు అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు. గత నాలుగు సంవత్సరాల కాలం నుండి ఈ బోరు మరమ్మతులకు నోచుకోవడం లేదు. ఈ బోరు వద్ద ప్రాథమిక పాఠశాల తో పాటు, అంగన్వాడి సెంటర్ కూడా ఉంది. పాఠశాలలో మధ్యాహ్న భోజనం పథకాన్ని కూడా నిర్వహిస్తున్నారు. వీరందరితోపాటు చుట్టుప్రక్కల ఉన్న ప్రజలకు సైతం నీటి అవసరాలు ఎంతో ఉన్నాయి. పాఠశాల వద్దకు, అంగన్వాడి సెంటర్ వద్దకు, అధికారులు ఎన్నో మార్లు సందర్శించినప్పటికీ ఈ బోర్ వైపు కన్నెత్తి కూడా చూడటం లేదు. నీటి అవసరాల కోసం ఈ ప్రాంత ప్రజలందరూ చాలా ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు దీనిపై దృష్టి సారించి బోరింగును మరమ్మతులు చేయించాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తూ ఉన్నారు.



# ఎరువుల ధరలు పెంచొద్దు:సిపిఎం




**ఆత్మకూరు నంది పత్రిక :** పెంచిన ఎరువుల ధరలు తగ్గించాలని, ఈ సీజన్లో వ్యవసాయానికి అవసరమైన అన్ని రకాల ఎరువులను కొరత లేకుండా సరఫరా చేయాలని, ఎరువుల బ్లాక్ మార్కెట్‌ను అరికట్టాలని సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి ఏ. రణధీర్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ . యుద్ధం సాకుతో ఎరువుల కంపెనీలు ఎరువుల ధరలు పెంచడాన్ని విమర్శించారు.యుద్ధం ప్రభావంతో ఉత్పత్తి ఖర్చులు పెరిగితే కేంద్ర ప్రభుత్వం సబ్సిడీ ఇవ్వాలి తప్ప ధరలు పెంచడానికి అనుమతినివ్వడం రైతులను ముంచడమే. ఇప్పటికే గిట్టుబాటు ధరలు లేక రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. పెట్టుబడి పెట్టలేక అప్పులపాలవుతున్నారు. ఇప్పుడు ఎరువుల ధరలు పెరగడం వల్ల రైతును వ్యవసాయం నుండి బేధఖల్ చేయడమే. ఖరీఫ్ సీజన్ ప్రారంభం అవుతుండగానే ఎరువుల ధరలు పెంచడం రైతాంగానికి మోయలేని భారమవుతుంది. ఒక్కో బస్తాకు రూ.125-300లు పెంపుదల వలన రాష్ట్ర రైతాంగంపై రూ.800 కోట్ల భారం పడనున్నది. వ్యాపారులు ఇష్టారాజ్యంగా ఎరువుల ధరలు పెంచకుండా, బ్లాక్ మార్కెట్‌కు తరలించకుండా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. కాబట్టి కేంద్ర ప్రభుత్వంపై రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి తెచ్చి ఎరువుల ధరలు రైతాంగంపై పడకుండా చర్యలు తీసుకోవాలి. అవసరమైతే ఎరువుల సబ్సిడీని పెంచి ఎరువుల ధరలు పెరగకుండా చూడాలని సిపిఎం పార్టీ పట్టణ కమిటీ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నది.. ఈ సమావేశంలో సిపిఎం పార్టీ పట్టణ నాయకులు డి.రామ్ నాయక్,ఏ సురేంద్ర,జి నాగేశ్వరావు,, షేక్ ఇస్మాయిల్,వీరన్న భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు

**ఎరువుల ధరలు పెంచొద్దు:సిపిఎం**

ఆత్మకూరు :పెంచిన ఎరువుల ధరలు తగ్గించాలని, ఈ సీజన్లో వ్యవసాయానికి అవసరమైన అన్ని రకాల ఎరువులను కొరత లేకుండా సరఫరా చేయాలని, ఎరువుల బ్లాక్ మార్కెట్‌ను అరికట్టాలని సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి ఏ. రణధీర్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ . యుద్ధం సాకుతో ఎరువుల కంపెనీలు ఎరువుల ధరలు పెంచడాన్ని విమర్శించారు.యుద్ధం ప్రభావంతో ఉత్పత్తి ఖర్చులు పెరిగితే కేంద్ర ప్రభుత్వం సబ్సిడీ ఇవ్వాలి తప్ప ధరలు పెంచడానికి అనుమతినివ్వడం రైతులను ముంచడమే. ఇప్పటికే గిట్టుబాటు ధరలు లేక రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. పెట్టుబడి పెట్టలేక అప్పులపాలవుతున్నారు. ఇప్పుడు ఎరువుల ధరలు పెరగడం వల్ల రైతును వ్యవసాయం నుండి బేధఖల్ చేయడమే. ఖరీఫ్ సీజన్ ప్రారంభం అవుతుండగానే ఎరువుల ధరలు పెంచడం రైతాంగానికి మోయలేని భారమవుతుంది. ఒక్కో బస్తాకు రూ.125-300లు పెంపుదల వలన రాష్ట్ర రైతాంగంపై రూ.800 కోట్ల భారం పడనున్నది. వ్యాపారులు ఇష్టారాజ్యంగా ఎరువుల ధరలు పెంచకుండా, బ్లాక్ మార్కెట్‌కు తరలించకుండా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. కాబట్టి కేంద్ర ప్రభుత్వంపై రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి తెచ్చి ఎరువుల ధరలు రైతాంగంపై పడకుండా చర్యలు తీసుకోవాలి. అవసరమైతే ఎరువుల సబ్సిడీని పెంచి ఎరువుల ధరలు పెరగకుండా చూడాలని సిపిఎం పార్టీ పట్టణ కమిటీ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నది.. ఈ సమావేశంలో సిపిఎం పార్టీ పట్టణ నాయకులు డి.రామ్ నాయక్,ఏ సురేంద్ర,జి నాగేశ్వరావు,, షేక్ ఇస్మాయిల్,వీరన్న భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మకూరుసంగమేశ్వరం ప్రధాన రహదారికి వెంటనే మరమ్మతులు చేయాలి

**- అష్టకష్టలతో ప్రయాణం**

**- దుమ్ము ధూళితో ఇబ్బందులు**

**- ఎఐఎస్ఏ రాష్ట్ర కార్యదర్శి స్వామిదాసుగారి నాగార్జున**



**కొత్తపల్లి – నంది పత్రిక :** ఆత్మకూరు కొత్తపల్లి సంగమేశ్వరం వెళ్లే ప్రధాన రహదారికి వెంటనే మరమ్మతులు చేయాలని ఆల్ ఇండియా స్టూడెంట్స్ అసోసియేషన్ (ఎఐఎస్ఏ)ఆధ్వర్యంలో కొత్తపల్లి మండల డిప్యూటీ తాసిల్దారు అరుణ కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఎఐఎస్ఏ రాష్ట్ర కార్యదర్శి స్వామిదాసుగారి నాగార్జున మాట్లాడుతూ ఆత్మకూరు నుండి కొత్తపల్లి మీదగా సంగమేశ్వరం వెళ్లే ప్రధాన రహదారి పూర్తిగా దెబ్బతిని ప్రమాదకరంగా మారిందన్నారు ఎక్కడ చూసినా భారీ గుంతలు, కంకరలతో రహదారి అధ్వాన్నంగా ఉండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రయాణం చేయాలాంటే అష్ట కష్టాలు తప్పడం లేదన్నారు ,దుమ్ముదులితో ద్విచక్ర వాహదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా విద్యార్థులు, ఉద్యోగులు, రైతులు, అత్యవసర వైద్య సేవల కోసం వెళ్లే ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.. ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలు అయిన సంగమేశ్వరం, కొలను భారతి ప్రాంతాలకు ప్రతిరోజూ పెద్ద సంఖ్యలో భక్తులు, ప్రజలు రాకపోకలు సాగిస్తుండగా రహదారి దుస్థితి కారణంగా భక్తులకు కూడా తీవ్ర అసౌకర్యం కలుగుతోంది. వర్షాకాలంలో పరిస్థితి మరింత దారుణంగా మారుతోంది. భారీ గుంతల్లో వర్షపు నీరు నిలిచి రోడ్లు చెరువులను తలపిస్తాయని...దీంతో ద్విచక్ర వాహనదారులు, ప్రయాణికులు తరచూ ప్రమాదాలకు గురయ్యే పరిస్థితి నెలకొందని ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారిన ఆత్మకూరుకొత్తపల్లిసంగమేశ్వరం ప్రధాన రహదారికి తక్షణమే మరమ్మతులు చేపట్టి సురక్షిత రవాణా సౌకర్యం కల్పించాలని ఆల్ ఇండియా స్టూడెంట్స్ అసోసియేషన్ గా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎఐఎస్ఏ నాయకులు వర్ధన్ , సునీల్,కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) పోరాట ఫలితంగా, నంద్యాల ఎంపీ కృషితో నూతన రైలు.






**మార్కాపురం గుంటకల్ నూతన రైలు పట్ల సీపీఐ హర్షం వ్యక్తం.**

**గతంలో మాదిరిగానే హుబ్లీ విజయవాడ ప్యాసింజర్ రైలు నడపాలి.**

**ప్రత్యేక కృషి చేసిన రైల్వే అధికారులు, ఎంపీ శబరి గారికి కృతజ్ఞతలు.**

**బేతంచెర్ల మే12( నంది పత్రిక ).** ఉమ్మడి కర్నూలు జిల్లాలో రైల్వే సమస్యలు పరిష్కరించాలని, రాజధాని ప్రాంతానికి రైల్వే కనెక్టివిటీ పెంచాలని చేసిన పోరాట ఫలితంగా, నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి ప్రత్యేక చొరవతో గుంతకల్లు, మార్కాపురం నూతన రైలు వేయడం సీపీఐ మండల కార్యదర్శి భార్గవ్.యన్న, ఎస్టీయు జిల్లా కార్యదర్శి అజామ్ బేగ్, సీపీఐ మండల సహాయ కార్యదర్శులు తాలూకా.తిరుమలేష్, డి.దస్తగిరి, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఉదయ్ ల ఆధ్వర్యంలో బేతంచెర్ల రైల్వే స్టేషన్ నందు నూతన రైలుకు స్వాగతం పలికి అనంతరం స్వీట్లు పంచుకొని హర్షం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతన రైలు ప్రారంభించడం సంతోషించదగ్గ విషయమే అయినప్పటికీ గతంలో ప్రజలందరికీ ఉపయోగపడిన హుబ్లీ విజయవాడ ప్యాసింజర్ రైలు పునరుద్ధరించి గతంలో మాదిరిగా నడపాలని కోరారు, పారిశ్రామిక కేంద్రమైన బేతంచెర్ల పట్టణంలో కరోనా సందర్భంగా రద్దయిన ప్రశాంతి, పెద్ద అమరావతి, చిన్న అమరావతి, కర్నూలు విశాఖపట్నం, రాయచూరు కాకినాడ, అన్ని ఎక్స్‌ప్రెస్ రైళ్లను పునరుద్ధరించేందుకు స్థానిక ప్రజాప్రతినిధులు, నంద్యాల ఎంపీ శబరి గారు, మరింత చొరవ చూపి సాధారణ, మధ్యతరగతి, దిగువ మధ్యతరగతి ప్రయాణికులకు, చిరు వ్యాపారస్తులకు, పండ్లు, పూలు, టీ, అమ్ముకునేవారు,

ఇతర రాష్ట్రాలకు వెళ్లే పాలిష్ బండల కట్టర్లు వందలాది కుటుంబాలను దృష్టిలో ఉంచుకొని చౌకైన రైల్వే రవాణాను మరింత చేరువ చేసేందుకు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు, కేవలం కంటితుడుపు చర్యలుగా కాకుండా అన్ని ఎక్స్‌ప్రెస్ రైళ్లు ఆగేందుకు భవిష్యత్తులో సీపీఐ, ఇతర రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, విద్యార్థి, యువజన సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలకు సిద్ధమవుతామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి మధు, సీపీఐ నాయకులు ఎల్లకృష్ణ,ధనుంజయ,పూసల రాముడు, ఉదయ్, ఖదీర్,దేవరాజు, హుస్సేన్,మధు,తదితరులు పాల్గొన్నారు

## ఓర్వకల్లో అగ్నిమాపక కేంద్రం ఏర్పాటుకు స్థల సేకరణ

**ప్రతిపాదిత స్థలాన్ని పరిశీలించిన జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్**

**కర్నూలు నంది పత్రిక బ్యూరో....** పాణ్యం నియోజకవర్గం పరిధిలోని ఓర్వకల్ మండల కేంద్రంలో ప్రతిపాదిత అగ్నిమాపక కేంద్ర స్థలాన్ని జిల్లా జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ మంగళవారం సంబంధిత శాఖ అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు కోసం గుర్తించిన స్థలానికి సంబంధించిన భౌగోళిక పరిస్థితులు, రవాణా సౌకర్యాలు, రహదారి అనుసంధానం, ప్రభుత్వ భూమి లభ్యత తదితర అంశాలను అధికారులు సమగ్రంగా పరిశీలించారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ, ఓర్వకల్ మండల కేంద్ర పరిధిలో అగ్నిమాపక కేంద్ర నిర్మాణం కోసం సుమారు 60 సెంట్ల స్థలాన్ని పరిశీలించడం జరిగిందన్నారు. ప్రతిపాదిత స్థలానికి సంబంధించిన సాంకేతిక అంశాలపై సంబంధిత అధికారులతో చర్చించి, అవసరమైన సూచనలు చేశారు. అలాగే అగ్నిమాపక కేంద్ర నిర్మాణానికి సంబంధించిన ప్రక్రియలను వేగవంతం చేసి, శాఖల మధ్య సమన్వయంతో పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ పరిశీలన కార్యక్రమంలో (ఇంచార్జ్) జిల్లా ఫైర్ ఆఫీసర్ బాలరాజు, అసిస్టెంట్ డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్ బజారి, ఉప తహశీల్దార్ ఎం. సతీష్, మండల సర్వేయర్ శంకర్ మాణిక్యం తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.





# జనాభా గణన సర్వే ఈ నెల 20వ తారీఖు లోగా పూర్తి చేయాలి





## రాష్ట్రస్థాయి లో ముందు వరుసలో ఉండే లాగా కష్టపడాలి

## జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి

**కర్నూలు నంది పత్రిక బ్యూరో....**జనాభా గణన సర్వే మే 20 తారీఖు లోగా పూర్తి చేయాలని , జిల్లాను పట్టిక అగ్రస్థాయిలో నిలపాలని సెన్సెస్ రివ్యూ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి అధికారులను ఆదేశించారు. మంగళవారం మధ్యాహ్నం జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్ నుండి సెన్సెస్ పై మండల తాహసిల్దార్ లు , ఎంపీడీవోలు మరియు మునిసిపల్ కమిషనర్లతో ప్రత్యక్షంగా మరియు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో జనాభా గణన ను సిబ్బంది ఒక్కరు ప్రతి రోజూ 50 చొప్పున చేసి మే నెల 20వ తారీకు లోగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఇంకా కొన్ని ప్రదేశాలలో జనాభా గణన అసలు మొదలు పెట్టలేదని అందువలన ప్రస్తుతం జిల్లా వెనుకబడి ఉన్నదని కావున వారు వెంటనే మొదలుపెట్టి నిర్ణీత సమయంలోగా గణన పూర్తి చేయాలని ఆదేశించారు.జనాభా గణన సిబ్బంది ముందుగా సంబంధిత వ్యక్తి యొక్క వారి కుటుంబ విషయాలు రహస్యంగా ఉంచబడతాయని , ఇతరులకు తెలియజేయమని మరియు వారు పొందుతున్న పథకాల లబ్ది ఆగిపోదని వారికి తెలియజేప్పి సమాచారాన్ని సేకరించుకోవాలని తెలిపారు. అందులో వారికి ఉండే 35 ప్రశ్నలకు సరైన సమాధానం సేకరించుకోవాలని తెలిపారు. ఒక ఇంటి సమాచారాన్ని దాదాపు 10 నిమిషాల లోపల పూర్తి చేయవచ్చని తెలిపారు. ఉదయం 8 గంటల నుండి 4 గంటల పాటు మరియు సాయంకాలం 4 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు జనాభా గణన చేసినచో త్వరగా పూర్తి అవుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ సమయాలలో అందరూ వారి గృహాలలో లేదా వారి వ్యాపారం,దుకాణ సముదాయాలలో అందుబాటులో ఉంటారని కావున ఈ సమయాన్ని సద్వినియోగం చేసుకొని పూర్తిచేయాలని ఆదేశించారు.ప్రతిరోజు రాత్రి అధికారులు సిబ్బంది అందరితో టెలికాన్ఫరెన్స్ నిర్వహించుకొని రేపు ఏ విధంగా జనాభా గణన సేకరణ చేయాలి అన్న విషయాలపై సూచనలు ఇచ్చి మరుసటి రోజు ఉదయం వారిని వారి ప్రదేశాలకు వెళ్లే లాగా ఆదేశించాలని వారిపై పూర్తి దృష్టి పెట్టి ప్రతి ఒక్కరూ వారికి చెందిన గణన పూర్తి చేసే విధంగా మానిటర్ చేయాలని తహసిల్దార్ , మున్సిపల్ కమిషనర్లు మరియు ఎంపీడీవోలను సంబంధిత సిబ్బందిని ఆదేశించారు. ఈ విషయంపై ఇన్చార్జి డిఆర్ఓ చిరంజీవి మరియు కర్నూలు మున్సిపల్ కమిషనర్ చల్లా ఓబులేష్ తో సూచనలు ఇప్పించారు.

ఈ సందర్భంగా రాష్ట్రంలోనే మొదటి స్థానంలో ఉన్న కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ చల్లా ఓబులేష్ ను అభినందించారు. జిల్లాలో ఆలూరు , కోసిగి , గోనెగండ్ల , ఎమ్మిగనూరు , కౌతాళం మొదలగు మండలాలలో ఇంతవరకు గణన బాగా చేసినందుకు అధికారులను అభినందించారు వారి నుండి ఇతరులకు సూచనలు కూడా ఇప్పించారు. ఇప్పటికీ వెనుకబడి ఉన్న మండల తహసిల్దారులను త్వరగా పూర్తి చేయాలని, నిర్ణీత సమయంలో పనులు పూర్తి చేయని అధికారులపై చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆదోని తహసిల్దార్ కు గట్టిగా హెచ్చరికలు జారీ చేశారు. ఈ సమావేశానికి డిఆర్ఓ చిరంజీవి , జిల్లా పరిషత్ సీఈవో వెంకటరమణారెడ్డి , డ్వామా పిడి నరసింహారెడ్డి , కర్నూలు మున్సిపల్ కమిషనర్ చల్లా ఓబులేష్ , జిల్లాలోని మండల తహసీల్దారులు , ఎంపీడీవోలు ప్రత్యక్షంగా మరియు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హాజరయ్యారు.

# చుంచులూరులో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు



**మర్రిపాడు మే 12నంది పత్రిక :** చుంచులూరు గ్రామంలో వెలసియున్న శ్రీ అభయాంజనేయ స్వామి దేవస్థానం వద్ద హనుమాన్ జయంతి వేడుకలను ఎంతో వేడుకగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా వివిధ రకాల పూజా కార్యక్రమాలు,అభిషేకాలు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామస్తులతో పాటు చుట్టుపక్క గ్రామాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ ఆంజనేయస్వామికి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు.అనంతరం కి.శే. దువ్వూరు రామమోహన్ జ్ఞాపకార్థం దువ్వూరు సురేష్ కుమార్,అశ్విని దంపతుల ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

# నంద్యాల పీవీ నగర్ ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు





**నంద్యాల ప్రతినిధి. మే 12 . (నంది పత్రిక ):**చింతలపల్లి వాసు ఆధ్వర్యంలో నంద్యాల పీవీ నగర్ లోని మంగళవారం హనుమాన్ జయంతి వేడుకలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం సుమారు 200 మంది భక్తులకు అన్నదాన కార్యక్రమం చేపట్టారు.భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అన్న ప్రసాదాన్ని స్వీకరించారు.హనుమాన్ జయంతిని పురస్కరించుకుని భక్తులు భక్తి ప్రవృత్తులతో పాల్గొని స్వామివారి ఆశీస్సులు అందుకున్నారు. కార్యక్రమం విజయవంతంగా జరిగేందుకు దాతల సహకారంతో మరియు చింతలపల్లి వాసు నరసింహ ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో చింతలపల్లి వాసు మాట్లాడుతూ గత కొన్ని ఏళ్ల నుండి బయట పేట అరుంధతి నగర్ సేవా కార్యక్రమంలో దాతల సహకారంతో చేస్తున్నాను అని తెలిపారు. మరియు భవాని పూజ. ముగ్గుల పోటీలు. వినాయక చవితి ప్రతి ఇంటికి మట్టిగణేష్ విగ్రహాలు . మరియు ఉగాది పండగ రోజు ఇంటింటికి కాసాయి జెండాలుఇస్తున్నామని తెలిపారు హిందువుని గర్వించు-హిందువుగా జీవించు.

# మైనార్టీల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం





### -మైనారిటీ, న్యాయ శాఖల మంత్రి ఎన్ఎండి ఫరూక్

### మంత్రి నిమ్మలకు ఫరూక్, షరీఫ్ ల ప్రశంసల జల్లు

### రూ 4.52 కోట్లతో అభివృద్ధి ద పనులకు శంకుస్థాపనలు

### కూటమి శ్రేణుల భారీ మోటార్ సైకిళ్ల ర్యాలీ

**పాలకొల్లు, మే 12. నంది పత్రిక** రాష్ట్రంలో మైనారిటీల సంక్షేమం, సమగ్ర అభివృద్ధి, సమాన అవకాశాలే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండిఫరూక్ అన్నారు.మంగళవారం పాలకొల్లు నియోజకవర్గంలో పోడూరు మండలం జిన్నూరు గ్రామంలో రూ 2.59 కోట్లుతో బ్రిడ్జిలు, రోడ్డు పనులకు రాష్ట్ర మంత్రులు ఫరూక్, నిమ్మల రామానాయుడు, రాష్ట్ర ప్రభుత్వ మైనారిటీ వ్యవహారాల సలహాదారుడు ఎంఏ షరీఫ్ లు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో గ్రామస్తులు ఘన స్వాగతం పలికి పూలవర్షం కురిపించారు. పాలకొల్లు పట్టణ 27వ వార్డులో రూ 1.93 కోట్లతో కమ్యూనిటీ భవన ముస్లిం షాది ఖానా భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. మొత్తంగా రూ 4.52 కోట్లతో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా జిన్నూరు గ్రామం నుంచి పాలకొల్లు లోని ముస్లిం షాది ఖానా వరకు కూటమి పార్టీ శ్రేణులతో కలిసి మంత్రులు ఫరూక్, నిమ్మల, షరీఫ్ లు మోటార్ సైకిల్ నడుపుతూ భారీ ర్యాలీగా వచ్చారు. ఈ ఈ కార్యక్రమాలతో పార్టీ శ్రేణుల్లో సందడి, నూతన ఉత్సాహం చోటు చేసుకుంది. షాదీ ఖానా వద్ద జరిగిన బహిరంగ సభకు మంత్రి నిమ్మల రామానాయుడు అధ్యక్షత వహించారు. ఫరూక్, షరీఫ్ లను గజమాలవేసి శాలువా కప్పి మంత్రి నిమ్మల ఘనంగా సన్మానించారు. సభలో మంత్రి ఫరూక్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం మైనారిటీల అభ్యున్నతిని కేవలం హామీలతో కాదు, స్పష్టమైన కార్యాచరణతో ముందుకు తీసుకువెళ్తుందన్నారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో ఇప్పటి వరకు రూ. 3766 కోట్లు మైనారిటీల సంక్షేమానికి ఖర్చు చేయడం ద్వారా కూటమి చిత్తశుద్ధిని నిరూపించామన్నారు. మైనారిటీ వర్గాల సంక్షేమానికి, అభివృద్ధికి నాడు ఎన్టీఆర్, నేడు చంద్రబాబు లు అధిక ప్రాధాన్యతనిస్తూ అనేక కార్యక్రమాలు అమలు చేయడం జరిగిందన్నారు . మంత్రి నిమ్మల గురించి ప్రస్తావిస్తూ ఓ బ్రాండ్ వంటి వారిని, ఏ కార్యక్రమం తలపెట్టిన వినూత్నంగా ఉంటుందని స్మశానంలో సైతం మంచం వేసుకొని పడుకుంటారన్నారు. నంద్యాల ఉప ఎన్నికలకు వచ్చినప్పుడు మంత్రి నిమ్మల ప్రజలతో కలిసిన తీరు, మాట్లాడిన విధానాన్ని వివరిస్తూ పూర్తి పరిజ్ఞానం గల పొలిటిషన్ గా పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ మైనారిటీ వ్యవహారాల సలహాదారుడు ఎంఏ షరీఫ్ మాట్లాడుతూ 1983 వరకు హైదరాబాద్ పాతబస్తీలో మత ఘర్షణలు ఉండేవని, ఆ తర్వాత ఆవిర్భవించిన తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో మత ఘర్షణ లేకుండా ఎన్టీఆర్, చంద్రబాబులు కాపాడారన్నారు. మైనార్టీ వర్గీయులకు మేలు జరిగిందంటే టిడిపి ప్రభుత్వంలో మాత్రమేనన్నారు. తొలిసారిగా 1985లో మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు జరిగిందన్నారు. మైనార్టీలకు ఎటువంటి మేలు చేయకపోగా దగా మోసం చేసింది మాత్రం వైసిపి ప్రభుత్వం లోనే అన్నారు. మైనార్టీ వర్గీల సంక్షేమానికి, అభివృద్ధికి కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను వివరించారు. మంత్రి నిమ్మల రామానాయుడు గురించి మాట్లాడుతూ మీ నియోజకవర్గ ఎమ్మెల్యేగా, మంత్రిగా ఉండడం నియోజకవర్గ ప్రజలకే కాదు రాష్ట్ర ప్రజలకు అదృష్టం అన్నారు. ప్రజలతో నిత్యం మమేకమై కష్టాలు, అవసరాలు తెలుసుకునే నిమ్మల రాజకీయాల్లో రాణించడం అందరికీ ఆదర్శనీయమన్నారు. ఇటీవల యువనేత,మంత్రి నారా లోకేష్ సారధ్యంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మంత్రిగా, శాసనసభ్యునిగా, అన్ని విషయాల్లో నిమ్మలదే ఎప్పటికీ మొదటి స్థానం అని, ఆయన స్థానం కోసం పోటి పడకుండా రెండు నుంచి పోటీ పడాలని చెప్పారని గుర్తు చేశారు. నిమ్మల ఏ పనైనా అంకితభావంతో పూర్తి చేస్తారని, ఆయన ప్రజలు కార్యకర్తల మనసుల్లో నిలిచిపోతారన్నారు. పాలకొల్లులో వైసీపీకి అభ్యర్థి దొరకడమే కష్టమని, మరో 30 ఏళ్ల వరకు నిమ్మలదే స్థానమని షరీఫ్ తెలిపారు. రాష్ట్రంలో మైనారిటీ ల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. 2026-27 ఆర్థిక సంవత్సరానికి రూ. 6090 కోట్ల భారీ బడ్జెట్ కేటాయించడం ద్వారా మైనార్టీల అభివృద్ధిపై ప్రభుత్వ నిబద్ధతను చాటుతున్నామని అన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో మైనార్టీ వర్గాలకు సరైన సంక్షేమం, అభివృద్ధి జరగలేదని విమర్శించిన మంత్రి, ఆ సమయంలో జరిగిన ఘటనలు ముస్లిం వర్గీయులు ఇంకా మర్చిపోలేదన్నారు. మూడు రాజధానుల బిల్లు సమయంలో శాసన మండలిలో స్పీకర్ షరీఫ్ పై వైసీపీ సభ్యులు మూకమ్మడిగా దాడి చేయడం, ఓ మంత్రి గుండెలపై గుద్ది కులాన్ని సైతం దూషించి అరాచకం సృష్టించిన సంఘటనలు ప్రజాస్వామ్యానికి మచ్చగా నిలిచాయని గుర్తుచేశారు. ప్రస్తుతం ఇమామ్‌లకు నెలకు రూ. 10 వేలు, మౌజన్‌లకు రూ. 5 వేలు చొప్పున 10 వేల మందికి రూ. 90 కోట్ల గౌరవ వేతనాలు అందిస్తున్నామని చెప్పారు. హజ్ యాత్రికులకు ఒక్కొక్కరికి రూ. లక్ష చొప్పున 72 మందికి రూ. 72 లక్షలు ఆర్థిక సహాయం అందించామని తెలిపారు.వక్ఫ్ బోర్డు, మైనార్టీస్ ఫైనాన్స్ కార్పొరేషన్, ఉర్దూ అకాడమీ, హజ్ కమిటీలకు చైర్మన్‌లు, సభ్యులను నియమించడం ద్వారా మైనారిటీలకు ప్రాధాన్యత కల్పించామని మంత్రి వివరించారు.విద్యా రంగంలో కూడా మైనార్టీలకు ప్రోత్సాహం అందిస్తూ ఇటీవల జరిగిన డి ఎస్ సి లో 1650 మంది ఉపాధ్యాయులుగా ఎంపికయ్యారని తెలిపారు. అలాగే సీఈడియం ద్వారా 2800 మందికి టెట్ కోచింగ్ అందించామని చెప్పారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల ద్వారా 4.38 లక్షల మందికి రూ. 3,511 కోట్లకు పైగా ఆర్థిక సహాయం అందిస్తుండగా, తల్లికి వందనం పథకం ద్వారా 92 వేల మందికి రూ. 127 కోట్లకు పైగా లబ్ధి చేకూర్చుతున్నామని వెల్లడించారు.ఇక 19,215 మంది విద్యార్థులకు పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్‌ల కింద రూ. 263.95 కోట్లు అందజేస్తున్నామని మంత్రి తెలిపారు. మాజీ ఎమ్మెల్యే అల్లు వెంకట సత్యనారాయణ మాట్లాడుతూ ఆనాడు టిడిపి ప్రభుత్వంలో శంకుస్థాపన చేసిన ముస్లిం షాదీ ఖానా నిర్మాణాన్ని పూర్తిచేసేలా మంత్రి రామానాయుడు ప్రత్యేక నిధులు తీసుకురావడం అభినందనీయమన్నారు. ఈ ఒక్కటే కాదు నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో తీసుకు వెళ్లేందుకు అహర్నిశలు అభివృద్ధి కోసం తపిస్తూ కోట్లాది రూపాయలు నిధులు తీసుకువచ్చేలా కష్టపడుతున్నారని, ఆయన పడే కష్టాన్ని వెలకట్టలేమని దేవుడిచ్చిన ఓపిక ఒక వరం వంటిదన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్, ఏఎంసీ చైర్మన్ కోడి విజయభాస్కర్, మాజీ చైర్మన్ ఉన్నమట్ల కబర్ధి, నరసాపురం పార్లమెంట్ టిడిపి మైనార్టీ విభాగ అధ్యక్షులు మహమ్మద్ జానీ, పట్టణ టిడిపి మైనార్టీ అధ్యక్షుడు షేక్ సిలార్, నాయకులు పెచ్చెట్టి బాబు, గండేటి వెంకటేశ్వరరావు, పాముల రజిని కుమార్, గొట్టుముక్కల సూర్యనారాయణ రాజు, మామిడి శెట్టి పెద్దిరాజు, ఎర్రంశెట్టి పద్మారావు, జక్కంపూడి కుమార్, రీయా, పీతల శ్రీనివాస్, కనకమహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



# కూటమి ప్రభుత్వ 23 నెలల పాలన

### ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధే లక్ష్యంగా సాగింది

### పాలకవీటి విజయ కుమార్ నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్



**కర్నూలు నంది పత్రిక బ్యూరో....** ఈరోజు కర్నూలు నగరంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు జిల్లా అధ్యక్షురాలు గుడిసే కృష్ణమ్మ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర స్థాయి, జిల్లాస్థాయి టిడిపి నాయకులు మరియు వివిధ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్లు మరియు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా పాలకవీటి విజయకుమార్ మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి ప్రభుత్వం 23 నెలలు పూర్తి చేసుకున్న సందర్భంగా పేదల సంక్షేమం కోసం ఎన్ డి.ఏ ప్రభుత్వం పేదలకు ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టడం జరిగింది . అందులో సూపర్ సిక్స్ పథకాలైన తల్లికి వందనం, స్త్రీ శక్తి, దివ్యాంగ శక్తి, దీపం పథకం అన్నా క్యాంటీన్లు, అన్నదాత సుఖీభవ, ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు, మత్స్యకారుల కొరకు సంవత్సరానికి 20,000 మాస్యకారులకు అందించడం జరిగింది. ఆటో డ్రైవర్లకు సంవత్సరానికి 10,000, అలాగే బాలింతలకు బేబీ కిట్లు,ా4 ద్వారా పేదరిక నిర్మూలన, 5.5 లక్షల పేదలకు సొంత ఇల్లు అందజేయడం జరిగింది. రాష్ట్రంలో సగానికి పైగా ఉన్న బీసీల కొరకు ఎన్డీఏ ప్రభుత్వం రక్షణ చట్టాన్ని తీసుకొని వచ్చి బీసీలకు అండగా నిలిచింది. గత ప్రభుత్వం బీసీలపై దాడులు నిర్వహించి, హత్యలు చేయించి భయభ్రాంతులకు లోను చేసి బీసీలకు రక్షణ లేకుండా చేసి ఆర్థికంగా కృంగదీసింది. అలాంటి పరిస్థితుల్లో ఎన్డీఏ ప్రభుత్వం వచ్చి బీసీలకు రక్షణగా రక్షణ చట్టాన్ని తీసుకురావడం జరిగింది. అలాగే వివిధ కార్పొరేషన్లలో ఎమ్మెల్యే పదవులు, ఎమ్మెల్సీ పదవులు, నామినేటెడ్ పోస్టులు బీసీలకు అందించి బీసీలను ఒక స్థాయిలో నిలబెట్టిన ప్రభుత్వం ఎన్డీఏ ప్రభుత్వం. విద్యాపరంగా లోకేష్ బాబు గారు బీసీలకు బీసీ హాస్టల్ లను అభివృద్ధి చేయడం, పిల్లలకు క్వాలిటీ అండ్ క్వాంటిటీ ఫుడ్ అందించడం జరిగింది. విద్యారంగంలో అనేక మార్పులు తీసుకొని వచ్చి పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దడం జరిగింది. మెగా డీఎస్సీ ద్వారా టీచర్ల నియామకం చేపట్టడం జరిగింది. అలాగే కానిస్టేబుల్ పోస్టులను భర్తీ చేసి, అమరావతి నిర్మాణం చేపట్టడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఎన్నో పరిశ్రమలు పెట్టుబడులు తీసుకొని వచ్చి ఐటీ రంగాన్ని అభివృద్ధి పరచడం జరిగింది. వ్యవసాయ రంగంలో రైతుల సంక్షేమమే ముఖ్యంగా రైతుల కొరకు ప్రత్యేక పథకాలను ప్రవేశ పెట్టడం జరిగింది. అలాగే సమర్థమైన నీటి నిర్వహణ చేపట్టి రైతులకు మరియు ప్రజలకు ఎలాంటి నీటి కొరత లేకుండా చేయడం జరిగింది. విద్యా వైద్య రంగాలలో సరికొత్త విధానాలు పాటించి రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా తీసుకొని పోతున్న ఎన్. డి. ఏ ప్రభుత్వానికే సాధ్యమని తెలియజేశారు.



నంది

బుధవారం 13 - 05 -2026

# జలధారతో జల సంరక్షణ..

# తవిసికొండలో పచ్చదన విప్లవం“





## ఎండిన కొండలకు జీవం పోసిన కందకాల పనులు

## వర్షపు నీటి ప్రతి చుక్కను భూమిలో నిల్వ చేసే ప్రయత్నం ఫలిస్తోంది

## బోర్లలో పెరిగిన నీటి మట్టం..

## రైతుల్లో కొత్త ఆశలు

## జలహారతి పనులతో మారుమూల గ్రామంలో మారుతున్న జీవన చిత్రం

**నంద్యాల ప్రతినిధి. మే 12 . (నంది పత్రిక ):**నంద్యాల జిల్లా బేతంచెర్ల మండల కేంద్రానికి సుమారు 12 కిలోమీటర్ల దూరంలో ఉన్న తవిసికొండడ పేరు చెప్పగానే ఎండిన కొండలు, గులకరాళ్లతో నిండిన పొలాలు, నీటి కోసం నిత్య పోరాటం గుర్తుకు వచ్చేవి. వర్షం పడితేనే పంటడ లేకపోతే నిరాశే అన్న పరిస్థితి అక్కడి రైతులది. గ్రామంలో దాదాపు 150 కుటుంబాలు నివసిస్తున్నప్పటికీ, త్రాగునీటి కోసం కేవలం రెండు బోర్లపైనే ఆధారపడాల్సిన దుస్థితి. కొత్తగా బోరు వేయాలంటే 600 నుంచి 700 అడుగుల లోతు వరకు తవ్వాల్సి వచ్చేది. చుట్టూ బోడిగుట్టలు, తక్కువ భూగర్భ జలాలుడ ఇదే తవిసికొండ గతం.అలాంటి గ్రామంలో ఇప్పుడు పచ్చదనం కనిపిస్తోంది. కొండలపై చెట్లు పెరుగుతున్నాయి. బోర్లలో నీటి మట్టం నిలకడగా ఉంది. రైతుల్లో ఆశ పెరుగుతోంది. దీనికి కారణం “జలధార – జలహారతి” కార్యక్రమం కింద చేపట్టిన కందకాల పనులు.గ్రామ పరిసర కొండ ప్రాంతాల్లో గత కొన్ని సంవత్సరాలుగా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద ట్రెంచ్‌లు (కందకాలు) తవ్వే పనులు చేపట్టారు. ఈ కందకాల వల్ల వర్షపు నీరు కొండలపై నుంచి వృథాగా పారిపోకుండా భూమిలోకి ఇంకిపోతోంది. ఫలితంగా గతంలో బోడిగా కనిపించిన కొండలు ఇప్పుడు పచ్చదనంతో కళకళలాడుతూ గ్రామస్థుల్లో కొత్త ఆశలను నింపుతున్నాయి.ఈ కార్యక్రమాన్ని మరింత విస్తృతంగా అమలు చేయాలనే ఉద్దేశంతో జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ప్రత్యేక చొరవ తీసుకొని రూ.4.95 లక్షలు మంజూరు చేశారు. ప్రస్తుతం బుర్గుల చేనుకొండ ప్రాంతంలో గత మూడు వారాలుగా సుమారు 50 మంది శ్రామికులు కందకాల పనుల్లో నిమగ్నమై ఉన్నారు. ఉపాధితో పాటు ప్రకృతి సంరక్షణ కలిసొస్తుండటంతో గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.గ్రామ పెద్దలు చెబుతున్న మాటల్లోనే ఈ మార్పు స్పష్టంగా కనిపిస్తోంది. “మునుపు వర్షం పడితే నీళ్లు ఒక్కసారిగా పారిపోయేవి. ఇప్పుడు కందకాల వల్ల నీరు భూమిలోనే ఇంకిపోతోంది. గతంలో తవ్విన ట్రెంచ్‌ల ప్రభావంతో మా గ్రామంలోనే కాదు, చుట్టుపక్కల బోర్లలో కూడా నీరు తగ్గలేదు. పండ్ల తోటలు కూడా పెరుగుతున్నాయి” అని వారు సంతోషంగా చెబుతున్నారు.తవిసికొండకు మజర గ్రామమైన హుసేనాపురంలో ఈ మార్పు మరింత స్పష్టంగా కనిపిస్తోంది. తక్కువ ఎత్తులో ఉండటంతో అక్కడ నీటి లభ్యత పెరిగి, రైతులు విస్తృతంగా పండ్ల తోటలు పెంచుతున్నారు. ఇది జల సంరక్షణ చర్యల ఫలితమేనని అధికారులు పేర్కొంటున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ, “వర్షపు నీటిని ప్రతి చుక్కను భూమిలోనే నిల్వ చేయగలిగితేనే భవిష్యత్ తరాలకు నీటి భద్రత కల్పించగలం.



జలధార – జలహారతి కార్యక్రమం కేవలం పనుల పరిమితి కాదుడ ఇది గ్రామాల భవిష్యత్తును మార్చే ఉద్యమం. తవిసికొండలాంటి మారుమూల గ్రామాల్లో కనిపిస్తున్న మార్పు ఇతర ప్రాంతాలకు కూడా ఆదర్శంగా నిలుస్తుంది” అని తెలిపారు. “ప్రకృతిని కాపాడితే ప్రకృతి మనలను కాపాడుతుంది. ఉపాధి హామీ పథకం ద్వారా చేపడుతున్న ఈ పనులు గ్రామాలకు నీటి భద్రతను తీసుకురావడంతో పాటు పచ్చదనాన్ని పెంచుతున్నాయి. ప్రజలు కూడా ఈ కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలి” అని కలెక్టర్ పిలుపునిచ్చారు.ఒకప్పుడు నీటి కోసం ఎదురుచూసిన తవిసికొండడ ఇప్పుడు వర్షపు నీటిని ఒడిసిపట్టుకుని పచ్చదనపు బాటలో ముందుకు సాగుతోంది. కొండల్లో తవ్విన చిన్న చిన్న కందకాలు గ్రామ భవిష్యత్తును మార్చగలవని ఈ విజయగాథ స్పష్టంగా నిరూపిస్తోంది.

# పురపాలికల్లో మురుగునీటి ని శుద్ధి చేసే ప్లాంట్, వేస్ట్ ప్రాసెసింగ్ ప్లాంట్ల ఏర్పాటుకు భూమి కేటాయించండి

## జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి



కర్నూలు పురపాలికల్లో మురుగునీటి ని శుద్ధి చేసే ప్లాంట్, వేస్ట్ ప్రాసెసింగ్ ప్లాంట్స్ ఏర్పాటుకు భూమి కేటాయించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి తహసీల్దార్ల ను ఆదేశించారు.మంగళవారం మున్సిపల్ కార్పొరేషన్, మున్సిపాలిటీ ల్లో మురుగునీటి ని శుద్ధి చేసే ప్లాంట్, వేస్ట్ ప్రాసెసింగ్ ప్లాంట్స్ ఏర్పాటుకు భూమి కేటాయింపు గురించి మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత తహసీల్దార్లతో జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆదోనిలో మురుగు నీటిని శుద్ధి చేసే ప్లాంట్ ఏర్పాటుకు 0.5 ఎకరాలు, గూడూరులో వేస్ట్ ప్రాసెసింగ్ ప్లాంట్, గోశాల, డాగ్ స్టే కోసం 11 ఎకరాలు భూమిని త్వరితగతిన కేటాయించాలని కలెక్టర్ ఆయా మండలాల తహసీల్దార్లను ఆదేశించారు. అలాగే మెటీరియల్ రికవరీ ఫెసిలిటీ సెంటర్, శానిటరీ ల్యాండ్ ఫిల్లింగ్ ప్లాంట్ ఏర్పాటుకు కూడా భూమిని కేటాయించాలని కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో డిఆర్వో చిరంజీవి, మున్సిపల్ కమిషనర్ చల్లా ఓబులేసు, పబ్లిక్ హెల్త్ ఈఈ గుర్రప్ప యాదవ్, ఆదోని ఎమ్మిగనూరు గూడూరు మున్సిపల్ కమిషనర్లు తహసిల్దార్లు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు.

# శ్రీ మఠం హుండీ ఆదాయం రూ. 2.78 కోట్లు

## -శ్రీమఠ మేనేజర్ ఎస్కే శ్రీనివాసరావు




**మంత్రాలయం,మే 12,(నంది) :** ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి మఠం ఏప్రిల్ ,మే నెల 20 రోజుల హుండీ ఆదాయం రూ. 2,78,19,526లు సమకూరినట్లు మఠం మేనేజర్ ఎస్కే శ్రీనివాసరావు మంగళవారం వెల్లడించారు. బంగారం 15.10 గ్రాములు , వెండి 751 గ్రాములను భక్తులు కానుకులుగా హుండీ లో సమర్పించుకున్నారని మేనేజర్ తెలిపారు.

# గండి క్షేత్రానికి నూతన వైభవం





## రూ.28 కోట్లతో పునర్నిర్మాణం

## ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా గండి క్షేత్రాన్ని తీర్చిదిద్దుతాం

## రాష్ట్రవ్యాప్త ఆలయాల అభివృద్ధి ప్రణాళిక

## అర్చకులకు బాసటగా..., పారదర్శక పాలన

## హిందూ సనాతన ధర్మాల పరిరక్షణకు- దేవాలయాల పూర్వ వైభవానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

## శాస్త్రోక్తంగా కుంభాభిషేకం... పాల్గొన్న రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి

**వైయస్సార్ కడప జిల్లాబ్యూరో చీఫ్ ,మే 12:నంది పత్రిక** పాపాఘ్ని నదీ తీరాన వెలసిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రం గండి శ్రీ వీరాంజనేయ స్వామి వారి ఆలయం అత్యంత పవిత్రమైనదని, పురాణాల ప్రకారం శ్రీరామచంద్రుడే స్వయంగా ఈ స్వామి విగ్రహాన్ని మలిచారనే ప్రతీతి ఉందని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం చక్రాయిపేట మండలం మారెళ్ళమడక గ్రామంలో హనుమత్ జయంతి ఉత్సవాల సందర్భంగా..గండి శ్రీ వీరాంజనేయ స్వామి వారి ఆలయ పునర్నిర్మాణ పనులు అత్యంత వైభవంగా పూర్తయిన నేపథ్యంలోనిర్వహించిన కుంభాభిషేక మహోత్సవానికి రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు.ఈ ఘట్టాన్ని వీక్షించేందుకు భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు.ముందుగా గండి క్షేత్రానికి చేరుకున్న మంత్రికి ఆలయ అర్చకులు, అధికారులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు.అనంతరం రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయనరెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ....ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం సనాతన ధర్మ పరిరక్షణలో భాగంగా చేపట్టిన ఆలయ పునర్నిర్మాణ పనులు పూర్తి కావడంతో గండి క్షేత్రం నూతన శోభ సంతరించుకుందన్నారు.గండి ఆలయ పునర్నిర్మాణం, భక్తులకు మెరుగైన సౌకర్యాల కల్పన కోసం ప్రభుత్వం మొత్తం రూ. 28.05 కోట్లు వెచ్చించిందని తెలిపారు. ఇందులో దేవాదాయ శాఖ నుండి రూ. 23.49 కోట్లు కాగా, ఆలయ నిధుల నుండి మరో రూ. 4.56 కోట్లు వినియోగించామన్నారు. ప్రస్తుతం ఆలయానికి ఏటా రూ. 5.62 కోట్ల ఆదాయం వస్తుండగా, స్వామి వారి పేరిట రూ. 9.47 కోట్లు ఫిక్స్‌డ్ డిపాజిట్ల రూపంలో భద్రంగా ఉన్నాయన్నారు. భక్తుల సౌకర్యార్థం వైదిక విలువల ప్రకారం నిర్మించిన ఈ ఆలయం, రాబోయే రోజుల్లో భక్తులకు సరికొత్త ఆధ్యాత్మిక అనుభూతిని అందించనుందనీ అన్నారు. గండి క్షేత్రాన్ని భవిష్యత్తులో దేశంలోనే ఒక గొప్ప ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. రాష్ట్ర ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని స్వామివారిని ప్రార్థించినట్లు ఆయన తెలిపారు.. రాష్ట్రంలోని దేవాలయాలన్నింటికీ పూర్వ వైభవం తీసుకువచ్చేందుకు ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని అందుకు అనుగుణంగా భారీ ప్రణాళికలను అమలు చేస్తోందన్నారు. కామన్ గుడ్ ఫండ్ (సీజీఫ్ ) కింద రాష్ట్రవ్యాప్తంగా 706 ఆలయాల అభివృద్ధి పనుల కోసం రూ. 832 కోట్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. కేవలం పెద్ద ఆలయాలకే పరిమితం కాకుండా, గ్రామీణ ప్రాంతాల్లోని 5,000 భజన మందిరాల నిర్మాణం కోసం రూ. 750 కోట్లు కేటాయించామన్నారు. ఇందులో భాగంగా ఇప్పటికే మొదటి విడతలో 679 మందిరాల నిర్మాణానికి రూ. 113 కోట్లు విడుదల చేయడం జరిగిందన్నారు. ఈ భజన మందిరాల నిర్మాణానికి భూమి విస్తీర్ణాన్ని బట్టి 5 సెంట్ల భూమికి 20 లక్షల రూ.10 సెంట్ల భూమికి 30 లక్షల రూ.20 సెంట్ల భూమికి 40 లక్షల రూ. నిధులు అందజేస్తున్నామన్నారు. ఆలయాల్లో నిత్యం ధూప దీప నైవేద్యాలు సక్రమంగా జరిగేలా ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధతీసుకుంటోందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 6,170 ఆలయాలకు ప్రతి నెలా ఒకటో తేదీనే రూ. 10,000 చొప్పున నిధులను నేరుగా అర్చకుల బ్యాంక్ ఖాతాల్లో జమ చేస్తూ, ఇందుకోసం రూ. 74.04 కోట్లు వెచ్చించడం జరిగిందన్నారు జిల్లాలో 822 ఆలయాలు ఈ పథకం ద్వారా లబ్ధి పొందుతున్నాయన్నారు.జిల్లాలోని 8 నియోజకవర్గాల్లో ఈ ఆలయాలకు నెలకు 9.86 లక్షల రూపాయల చొప్పున ఆర్థిక సాయం అందుతోందన్నారు.అలాగే జిల్లాలో 63 ఆలయాల అభివృద్ధికి 53.36 కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగిందన్నారు..జిల్లా వ్యాప్తంగా 79 భజన మందిరాల కోసం 12.95 కోట్లు విడుదలయ్యాయన్నారు.గత ప్రభుత్వాల వలె కాకుండా, పాత కమిటీల పదవీకాలం ముగిసే వరకు వేచి చూసి, ప్రజాస్వామ్యబద్ధంగా కొత్త కమిటీలను ప్రభుత్వం నియమిస్తున్నట్లు తెలిపారు.పాలనలో పారదర్శకతకు ప్రాధాన్యతనిస్తూ, గండి ఆలయ నూతన కమిటీ నియామకాన్ని కూడా వివాదరహితంగా చేపట్టడం జరిగిందన్నారు.ధర్మకర్తల మండళ్లకు సంబంధించి ఇప్పటివరకు 956 ఆలయాలకు కొత్త పాలక వర్గాలను నియమించామన్నారు. హిందూ సనాతన ధర్మాల పరిరక్షణకు, ఆలయాల ప్రక్షాళనకు,దేవాలయాల పూర్వ వైభవానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.భక్తుల దర్శనార్థం బుధవారం నుండి గండి శ్రీ వీరాంజనేయ స్వామి వారి ఆలయం అందుబాటులోకి వస్తుందనీ భక్తులందరూ తరలివచ్చి స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే ఆర్. మాధవి రెడ్డి, కమలాపురం ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి, ప్రభుత్వ విప్, జమ్మలమడుగు ఎమ్మెల్యే సి.హెచ్. ఆదినారాయణ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ బీటెక్ రవి, , శ్రీనివాసులరెడ్డి, భూకేష్ రెడ్డి,ఆలయ చైర్మన్ కల్లూరి వేంకట స్వామి, దేవాదాయశాఖ అధికారులు,నాయకులు,భక్తులు, తదితరులు పాల్గొన్నారు.



# మంత్రాలయాన్ని హరిత మంత్రాలయంగా తీర్చిదిద్దుతాం..

## -పీఠాధిపతి శ్రీ సుబుధేంద్ర తీర్థులు

## -ముందుకు వచ్చిన దాత పీవీ బద్రినాథ్ రావు

## -రూ. 15 లక్షలతో పనులకు శ్రీకారం చుట్టిన పీఠాధిపతి



**మంత్రాలయం,మే 12, (నంది)) :** దక్షిణ భారత దేశంలో రెండవ తిరుపతి గా పేరు గాంచిన మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి వెలసిన మంత్రాలయంను హరిత మంత్రాలయంగా తీర్చిదిద్దుతామని మఠం పీఠాధిపతులు శ్రీ సుబుధేంద్ర తీర్థులు అన్నారు. మంగళవారం పాణ్యం కు చెందిన ఉజ్వల వేద బృందావన్ అధినేత పీవీ బద్రినాథ్ రావు అనే దాత రూ. 15 లక్షల ఖర్చుతో స్థానిక డీవీజీ అతిథి గృహం వద్ద హైవై రోడ్డు లో డివైడర్ మధ్యలో ఉన్న మొక్కలకు ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేసే పనులకు పీఠాధిపతి శ్రీ సుబుధేంద్ర తీర్థులు శ్రీ కారం చుట్టారు. మంత్రాలయం పట్టణంతో పాటు, శ్రీ రాఘవేంద్ర స్వామి మఠం అతిథి గృహలు, తులసి వనం, గోశాల, బృందావనం గార్డెన్, సుశమీంద్రతీర్థుల పార్క్, గురు నివాస్, ప్రధాన రహదారుల్లో మొక్కలు నాటడం, వాటిని సంరక్షణించడం, పెంచే బాధ్యత పీవీ బద్రినాథ్ రావు తీసుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన పీఠాధిపతి శ్రీ సుబుధేంద్ర తీర్థులకు ఉజ్వల వేద బృందావన్ సంస్థ సిబ్బంది ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ట్యాంకర్లకు పూజలు చేసి మొక్కలకు నీటిని సరఫరా చేశారు. ఈ సందర్భంగా పీఠాధిపతి శ్రీ సుబుధేంద్ర తీర్థులు మాట్లాడుతూ... దర్శనం కోసం వచ్చే భక్తులకు, గ్రామస్తులకు ఆహ్లాదకరమైన వాతావరణం, సుందర, స్వచ్ఛ, హరిత మంత్రాలయంగా తీర్చిదిద్దుతామని అన్నారు. మూడు నెలల్లో మంత్రాలయం పచ్చదనం సంతరించుకుంటుందని అన్నారు. లక్షల్లో ఖర్చు చేసేందుకు ఉజ్వల వేద బృందావన్ అధినేత పీవీ బద్రినాథ్ రావు ముందుకు రావడం అభినందనీయమని అన్నారు. భక్తులకు మెరుగైన సేవలు అందించేందుకు చర్యలు తీసుకుంటామని, అనేక అభివృద్ధి పనులకు దాతలు ముందుకు వస్తున్నారని తెలిపారు. దాత బద్రినాథ్ రావు కు శేషవస్త్రం, ఫల, పుష్ప, మంత్రాక్షితలు ఇచ్చి ఆశీర్వాదించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మి నారాయణ ఆచార్, ప్రసన్న ఆచార్,ఏఏవో మాధవ శెట్టి, మేనేజర్లు ఎస్ కే శ్రీనివాస్ రావు, సురేష్ కోణాపూర్, వెంకటేష్ జోషి, సుకుమార్, అబోడే త్రీస్టార్ హోటల్ మేనేజర్ రజనీకాంత్, కెనరా బ్యాంక్ మేనేజర్ మల్లికార్జున, అసిస్టెంట్ మేనేజర్ నాగరాజు, ట్రాన్స్ కో ఏఈ గోవిందు, ఎంఈవో రాఘన్న, శ్రీనివాసులు, అలీ, రాజు, హజ్మత్ వలి, ద్వారపాలక అనంత స్వామి, ప్రకాష్ ఆచార్, నీలకంఠ గౌడ్ పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించండి..

## పి ఆర్ టి యు

**చాగలమర్రి మే 12నంది పత్రిక** మండల కేంద్రమైన చాలుమర్రి లోని వివిధ గ్రామాలలో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించాలని పి ఆర్ టి యు రాష్ట్ర కౌన్సిలర్ రవీంద్రారెడ్డి, మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మౌలాలి ఆంజనేయ రెడ్డి, చింతలచెరువు మద్దూరు గ్రామాల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, జిల్లా కౌన్సిలర్ రవి ప్రకాష్, దాదా పీర్ షరీఫ్, సురేష్ బాబు మహేంద్ర లు మంగళవారం అవగాహన కల్పించారు. ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా అన్ని సౌకర్యాలతో, ఆధునిక పరికరాలతో, అనుకూలంగా ఉంటుందని ప్రభుత్వ పాఠశాలలో చదివి ఉత్తీర్ణులు కావాలని వారు కోరారు. ఎంతోమంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో చదివి ఉన్నత ఉద్యోగాల్లో ఉన్నారన్నారు.



## జాతీయస్థాయి క్రీడలకు ఎంపికైన విద్యార్థిని..




**చాగలమర్రి మే 12నంది పత్రిక** మండల పరిధిలోని చింతలచెరువు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుచున్న విద్యార్థిని పల్లవి జాతీయస్థాయి బేస్ బాల్ క్రీడా పోటీలకు ఎంపికైంది. ఈ సందర్భంగా మంగళవారం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జే వి సుబ్బరాయుడు, ఫిసికల్ డైరెక్టర్ దాదా పీర్ , సహ ఉపాధ్యాయులు లింగమూర్తి విద్యార్థిని పల్లవిని అభినందించారు. జాతీయస్థాయి సబ్ జూనియర్ బేస్ బాల్ పోటీలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తుందన్నారు. అభినందించిన వారిలో విద్యార్థిని తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు ఉన్నారు.

## సింహాచలం అప్పన్న స్వామివారిని దర్శించుకున్న కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు



**కర్నూలు ప్రతినిధి నందిపత్రిక** కర్నూలు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (కుడా) చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు రాష్ట్ర తెలుగుయువత ఉపాధ్యక్షులు సోమిసెట్టి నవీన్ కుమార్, మాజి సర్పంచ్ గుట్టపాడు మోహన్ రెడ్డి, బత్తుల శ్రీనివాస్ తో కలిసి విశాఖపట్నంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన సింహాచలం అప్పన్న స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వేద మంత్రోచ్చారణల మధ్య స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేసి ఆశీర్వదించారు. అనంతరం సోమిశెట్టి వెంకటేశ్వర్లు రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని ప్రత్యేక ప్రార్థనలు చేసినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమర్థ నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకుపోతోందని, "రాష్ట్రాభివృద్ధే లక్ష్యం ప్రజల సంక్షేమమే ధ్యేయం" అనే సంకల్పంతో ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. అప్పన్న స్వామివారి దర్శనం ఎంతో ఆధ్యాత్మిక ఆనందాన్ని కలిగించిందని ఆయన పేర్కొన్నారు.

## ముసల్‌రెడ్డిపల్లి మాజీ సర్పంచ్ సయ్యద్ రవి జున్నిస గుండెపోటుతో మృతి నివాళులర్పించిన వైసీపీ నాయకులు



**పోరుమామిళ్ల, మే 12( నంది పత్రిక ):** పోరుమామిళ్ల మండలం ముసల్‌రెడ్డిపల్లి గ్రామ మాజీ సర్పంచ్ శ్రీమతి సయ్యద్ రవి జున్నిస ఈరోజు ఉదయం గుండెపోటుతో కడపలోని హోలీ స్ట్రీక్ హాస్పిటల్ లో ఉదయం 9 గంటలకు మృతి చెందిన విషయం గ్రామంలో విషాదాన్ని నింపింది.

ఈ విషయం తెలుసుకున్న వెంటనే మాజీ ప్రభుత్వ సలహాదారు పోతిరెడ్డి నాగార్జున రెడ్డి, సీనియర్ అడ్వకేట్ మరియు వైసీపీ నాయకులు కే ప్రభాకర్ రావు, ఎంపీటీసీ వెంకటేశ్వర్లు, సీతారాం రెడ్డి, జెకె మాజీ సర్పంచ్, బీసీ నాయకులు వెంకటసుబ్బయ్య తదితర వైసీపీ నాయకులు ముసల్‌రెడ్డిపల్లిలోని వారి నివాసానికి చేరుకొని ఆమె భౌతిక కాయానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాగార్జున రెడ్డి మాట్లాడుతూ, "ఆమె భర్త డాక్టర్ మాబు గత 45 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలోనూ, అనంతరం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ లోనూ వైఎస్ కుటుంబానికి ఆత్మీయుడిగా ఉంటూ మండల స్థాయిలో ముస్లిం మైనారిటీ నాయకుడిగా ప్రత్యేక గుర్తింపు పొందారు. వ్యక్తిగతంగా నాకు మంచి రాజకీయ సహచరుడు. సయ్యద్ రవి జున్నిస కూడా మొదటి నుంచే రాజకీయాల్లో చురుకుగా పాల్గొని పంచాయతీ స్థాయిలో మంచి గుర్తింపు సంపాదించారు. ఆమె మృతి ఎంతో బాధాకరం" అని అన్నారు.

## హిందువుల క్రైస్తవుల మనోభావాలు దెబ్బతీస్తున్న డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణం రాజు పై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తక్షణమే చర్యలు తీసుకోవాలి

### కాంగ్రెస్ పార్టీ కోడుమూరు అసెంబ్లీ ఇంచార్జ్ అనంతరత్నమ్ మాదిగ

**కర్నూలు ప్రతినిధి నంది పత్రిక** కర్నూలు జిల్లా కాంగ్రెస్ పార్టీ కళా వెంకట్రావు భవన్ ఆఫీస్ నందు కాంగ్రెస్ పార్టీ కోడుమూరు అసెంబ్లీ ఇంచార్జ్ అనంతరత్నమ్ మాదిగ మరియు రాష్ట్ర ఐ ఎన్ టి సి ఫెడరేషన్ అధ్యక్షులు యస్ యం ఖాద్రి జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ డిపార్ట్మెంట్ అధ్యక్షుడు ఖాజా హుస్సేన్ దేవేంద్రప్ప సమావేశం జరిపించారు ఈ సమావేశం నందు అనంతరత్నమ్ మాదిగ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు హిందువుల క్రైస్తవుల మనోభావాలను దెబ్బతీసే విధంగా పత్రికముకంగా సోషల్ మీడియాలో మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందని తరతరాలుగా గ్రామాల నందు పట్టణాల నందు హిందువుల దేవులాలపై క్రైస్తవుల చర్చిలపై లవ్ స్పీకర్లు పెట్టి ఉదయం సాయంత్రం వారి వారి పద్ధతుల్లో దేవుని పాటలు ఏర్పాటు చేసుకుంటారు మరియు భజన కార్యక్రమాలను ఏర్పాటు చేసుకొని గ్రామ ప్రజలు భక్తిశ్రద్ధలతో ఉండాలని ఈ విధంగా స్పీకర్ల ద్వారా అందరికీ తెలియజేస్తారు రఘురామకృష్ణం రాజు హిందువుల దేవులాలపై చర్చిలపై స్పీకర్ ను తొలగించాలని ఆంధ్రప్రదేశ్ డీజీపీ కి లేఖ రాయడం చాలా విడ్డూరంగా ఉంది ఈ రాష్ట్రంలో విద్య ఆరోగ్య న్యాయం ఈ మూడు సంస్థలు కలుషితమై పోయాయి వీటిపై మాట్లాడే నాధుడే లేకపోయాడు ఉన్నవాడికి న్యాయం లేని వాడికి అన్యాయాలు జరుగుతూనే ఉన్నాయి . ఎక్కడపడితే అక్కడ మహిళలపై హత్యలు అత్యాచారాలు జరుగుతూనే ఉన్నాయి వీటిపై చర్యలు తీసుకుంటే ప్రజలు హర్షిస్తారని గుడులపై చర్చిలపై స్పీకర్లు తీసేస్తే రాష్ట్రం ఏమీ బాగుపడదని తక్షణమే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రఘురామకృష్ణం రాజు పై చర్యలు తీసుకొని స్పీకర్ పదవి నుండి తొలగించాలని కాంగ్రెస్ పార్టీ తరపున మేము డిమాండ్ చేస్తున్నాం అని మాట్లాడారు.




# జలధార – జలహారతి ద్వారా పాణ్యం చెరువుకు నూతన హంగులు



### చెరువు కట్ట వద్ద వాకింగ్ ట్రాక్, పార్కు, ఓపెన్ జిమ్ పనులకు భూమిపూజ

### గ్రామీణాభివృద్ధి - పర్యావరణ పరిరక్షణకు ప్రభుత్వం కట్టుబడి ఉంది

### జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

**నంద్యాల బ్యూరో, మే 12(నంది పత్రిక):–** గ్రామీణ ప్రాంతాల్లో సంప్రదాయ నీటి వనరుల పునరుద్ధరణకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి తెలిపారు. మంగళవారం జలధార – జలహారతి కార్యక్రమంలో భాగంగా పాణ్యం మండలంలోని పాణ్యం చెరువు కట్ట వద్ద చేపట్టనున్న అభివృద్ధి పనులకు పాణ్యం శాసన సభ్యురాలు గౌరు చరిత రెడ్డితో కలిసి జిల్లా కలెక్టర్ భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జలవనరుల సంరక్షణతో పాటు గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వసతులు కల్పించేందుకు సంప్రదాయ నీటి వనరుల పునరుద్ధరణకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. పాణ్యం చెరువు కట్ట పరిసరాలను పర్యాటక, వినోద కేంద్రంగా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో సుమారు రూ.48 లక్షల అంచనా వ్యయంతో వాకింగ్ ట్రాక్, ఓపెన్ జిమ్, పార్కు, బెంచీలు మరియు సోలార్ లైట్ల ఏర్పాటు పనులు చేపడుతున్నట్లు తెలిపారు. జలధార – జలహారతి కార్యక్రమం ద్వారా చెరువుల అభివృద్ధితో పాటు ప్రజలకు ఆరోగ్యకరమైన వాతావరణం, పర్యావరణ పరిరక్షణ మరియు గ్రామీణ జీవన ప్రమాణాల మెరుగుదల సాధ్యమవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. పాణ్యం చెరువులో పేరుకుపోయిన పూడికను రైతులు స్వచ్ఛందంగా తమ వ్యవసాయ భూములకు తరలించుకునే అవకాశాన్ని ప్రభుత్వం కల్పిస్తోందని కలెక్టర్ తెలిపారు. ఇందుకు సంబంధించి ఇప్పటికే ఉపాధి హామీ పథకం కింద రూ.4.5 లక్షల మేర సీడ్ అప్లికేషన్లు మంజూరయ్యాయని, అవసరమైతే మరిన్ని నిధులు కూడా మంజూరు చేస్తామని కలెక్టర్ వెల్లడించారు. జలధార పథకంలో భాగంగా అమలు చేస్తున్న "చైన్ ఆఫ్ ట్యాంక్స్" విధానంలో పాణ్యం చెరువు 24వ క్యాస్కేడ్‌లోని మూడవ చెరువుగా గుర్తింపు పొందిందని తెలిపారు. ఈ విధానం ద్వారా నీటి నిల్వ సామర్థ్యం పెరగడంతో పాటు భూగర్భ జలాల స్థాయి కూడా మెరుగుపడుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. అదేవిధంగా గ్రామాభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా పశువుల సంరక్షణ కోసం రూ.10 లక్షల వ్యయంతో క్యాటిల్ హాస్టల్ నిర్మాణానికి స్థలం గుర్తించాలని డ్వామా పీడీని కలెక్టర్ ఆదేశించారు. చేపల పెంపకానికి ప్రోత్సాహకంగా రూ.10 లక్షల అంచనా వ్యయంతో ఫిష్ పాండ్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. స్థానిక హైస్కూల్ చుట్టూ సుమారు 1.5 కిలోమీటర్ల మేర కాంపౌండ్ వాల్ నిర్మాణాన్ని రెండు విడతల్లో పూర్తి చేస్తామని కలెక్టర్ వెల్లడించారు. విద్యార్థుల భద్రతతో పాటు పాఠశాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డ్వామా పీడీ సూర్యనారాయణ, ప్రజాప్రతినిధులు, ఉపాధి హామీ సిబ్బంది, అధికారులు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.



# ఇంటర్మీడియట్ సప్లిమెంటరీ పరీక్షలను పటిష్టంగా నిర్వహించండి

### మే 21వ తేది నుండి జూన్ 2వ తేది వరకు సప్లిమెంటరీ పరీక్షలు

### మొదటి సంవత్సరం సప్లిమెంటరీ పరీక్షలు వ్రాయనున్న 10,115 మంది విద్యార్థులు

### ద్వితీయ సంవత్సర సప్లిమెంటరీ పరీక్షలకు వ్రాయనున్న 5,928 మంది విద్యార్థులు

### 43 పరీక్షా కేంద్రాల్లో పరీక్షల నిర్వహణ

### జిల్లా రెవెన్యూ అధికారి డి.రాము నాయక్



**నంద్యాల బ్యూరో, మే, 12(నంది పత్రిక):–** ఇంటర్మీడియట్ మొదటి, ద్వితీయ సంవత్సర సప్లిమెంటరీ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా రెవెన్యూ అధికారి డి.రాము నాయక్ సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ లోని డిఆర్ఓ ఛాంబర్ లో ఇంటర్మీడియట్ మొదటి, ద్వితీయ సంవత్సర సప్లిమెంటరీ పరీక్షల నిర్వహణ పై డిఆర్ఓ సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఆర్ఐఓ శంకర్ నాయక్, ఎఓ సుభాకర్, డిఈసి మెంబర్లు సునీత, శ్రీకాంత్ సంబంధిత శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి డి.రాము నాయక్ మాట్లాడుతూ జిల్లాలో ఇంటర్మీడియట్ మొదటి, ద్వితీయ సంవత్సర సప్లిమెంటరీ పరీక్షలు ఈ నెల 21వ తేది నుంచి జూన్ 2వ తేది వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఉ.9.గం.ల నుండి మ.12.గం.ల వరకు మొదటి సంవత్సర పరీక్షలు, మ.2:30.గం.ల నుండి సా.5:30 గం.లకు ద్వితీయ సంవత్సర పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. మొదటి సంవత్సరానికి సంబంధించి 10,115 మంది విద్యార్థులు, ద్వితీయ సంవత్సరానికి సంబంధించి 5,928 విద్యార్థులు పరీక్షలకు హాజరు కావడం జరుగుతుందన్నారు. పరీక్షల నిర్వహణ నిమిత్తం 43 పరీక్షా కేంద్రాల్లో నిర్వహించడం జరుగుతుందన్నారు. వైద్యశాఖ అధికారులు ప్రతి పరీక్షా కేంద్రం వద్ద ఆశా, ఎఎన్ఎంలతో మెడికల్ కిట్స్ ఏర్పాటు చేయాలని వైద్య సిబ్బందిని డిఆర్ఓ ఆదేశించారు. పరీక్షా సమయంలో నిరంతర విద్యుత్ సరఫరా ఉండే విధంగా చూడాలన్నారు. గ్రామీణ ప్రాంతాల నుండి పరీక్షా కేంద్రాలకు వచ్చే విద్యార్థులకు ఇబ్బంది లేకుండా బస్సులను నడపాలని ఆర్టీసీ అధికారులను డిఆర్ఓ ఆదేశించారు. పరీక్షా కేంద్రాల పరిసరాల్లోని జిరాక్స్ సెంటర్స్ మూసి ఉంచేలా చూడాలన్నారు. అదే విధంగా పరీక్షా కేంద్రాల పరిధిలో 144 సెక్షన్ అమలు చేసేలా చర్యలు తీసుకోవాలని రెవెన్యూ అధికారులను డిఆర్ఓ ఆదేశించారు. సున్నిత/సమస్యాత్మక పరీక్షా కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. పరీక్షా పూర్తి అయిన తర్వాత పరీక్షా పత్రాలను ఎప్పటికపుడు పంపేలా చర్యలు తీసుకోవాలన్నారు.

## కొడుకు పోక్సోకేసు పై నైతిక బాధ్యత వహించి కేంద్ర మంత్రి బండి సంజయ్ తక్షణమే రాజీనామా చేయాలి!..

### ఆంధ్ర ప్రదేశ్ మహిళా సమాఖ్య యన్ యఫ్ ఐ డబ్ల్యు డిమాండ్...

**కర్నూలు ప్రతినిధి నందిపత్రిక** కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి సాయి భగీరథ్ పై 17 ఏళ్ల మైనర్ బాలికను మద్యం తాగించి, లైంగికంగా వేధించిన ఘోర ఆరోపణలతో పోక్సో చట్టం కింద కేసు నమోదు కావడం పై పట్ల తండ్రిగా కేంద్ర మంత్రి బండి సంజయ్ నైతిక బాధ్యత వహించి , తక్షణం రాజీనామా చేయాలని ఆంధ్ర ప్రదేశ్ మహిళా సమాఖ్య యన్ యఫ్ ఐ డబ్ల్యు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గిడ్డమ్మ, శ్రావణి లు డిమాండ్ చేశారు. మైనర్ బాలికపై అత్యాచార చేసిన బండి సాయి భగీరథను వెంటనే అరెస్టు చేయాలని ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో కర్నూల్ కలెక్టర్ కార్యాలయం నందు ధర్నా నిర్వహించారు ఈ కార్యక్రమానికి నగర కార్యదర్శి వి భారతి అధ్యక్షత జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్న గిడ్డమ్మ శ్రావణి లు మాట్లాడుతూ మైనర్ బాలికకు మద్యం తాగించి అత్యాచారం చేసిన ఘటన సభ్య సమాజం సిగ్గుతో తలదించుకునేల ఉందని, బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో నమోదైన యఫ్ ఐ ఆర్ లో భగీరథ్ మైనర్ బాలికను గత 7–8 నెలలుగా వేధిస్తున్నట్టు, డిసెంబర్ 31న మొయినాబాద్ ఫామ్‌హౌస్‌లో మద్యం తాగించి లైంగిక దాడికి పాల్పడినట్టు స్పష్టమైన ఆరోపణలు ఉన్నాయనీ. ఒకవైపు బాలికల రక్షణ కోసం మేమున్నామంటూ "బేటీ బచావో" అని ఊదరగొట్టే బీజేపీ నాయకుడి సొంత ఇంటి లోని వ్యక్తే మహిళా భక్షకులుగా ఉన్నారని,చెప్పేవి శ్రీరంగ నీతులున్న చందంగా వారి, ద్వంద్వ వైఖరి ప్రస్ఫుటంగా కనిపిస్తుందని విమర్శించారు.. స్వయంగా

కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి కుమారుడిపై పోక్సో కేసు నమోదు కావడం హేయమైన చర్య అని,,అత్యంత తీవ్రమైన ఆరోపణలు ఎదుర్కొంటున్న మంత్రి నైతిక బాధ్యత వహించి తక్షణం తన పదవికి రాజీనామా చేయాలనీ,వారు డిమాండ్ చేశారు. కొడుకు పై పోక్సో కేసు నమోదు నేపథ్యం లో వారు మంత్రిగా కొనసాగుతుండడం వలన తన అంగబలం,అర్ధబలం అధికార బలంతో న్యాయవ్యవస్థను, దర్యాప్తును ప్రభావితం చేసే అవకాశం ఉంది అనే ఆరోపణలు సర్వత్రా వ్యక్తం అవుతున్నాయి కనుక నైతిక బాధ్యత వహించి

బండి సంజయ్ వెంటనే మంత్రి పదవికి రాజీనామా చేయాలనీ,కేసు స్వతంత్ర, నిష్పాక్షికంగా , స్పీడీ ట్రయల్స్ ద్వారా త్వరితంగా దర్యాప్తు జరపపాలని.బాధిత మైనర్ బాలికకు పూర్తి రక్షణ మరియు న్యాయం కల్పించాలనీ.జాతీయ బీజేపీ నాయకత్వం అవమానకరమైన విషయంపై నిశ్శబ్దం వీడి తక్షణం చర్య తీసుకోవాలనీ, ఈ ఘటనపై వెంటనే స్పందించి మహిళలు, బాలికల భద్రతపై దృష్టి సారించాలని, వారు డిమాండ్ చేశారు, తెలంగాణ పోలీసులు ఈ కేసులో నిష్పక్షపాతంగా వివరించి సాయి భగీరథను వెంటనే అరెస్టు చేసి చట్టం దృష్టిలో అందరూ సమానమే అనే విధంగా శిక్షించాలని వారి డిమాండ్ చేశారు ధర్నా కార్యక్రమంలో ఏపీ మహిళా నగర నాయకురాలు బేబీ, రాణి, ధనలక్ష్మి, జానూ, సోపియా, మాధవి, సుధా, సిపిఐ నగర కార్యవర్గ సభ్యులు మహేష్, బిసన్న నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



# చారిత్రక రాతప్రతుల సంరక్షణ కు చర్యలు చేపట్టండి

## జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి



**కర్నూలు నంది పత్రిక బ్యూరో....**జిల్లాలో చారిత్రక రాతప్రతులను సేకరించి, వాటి సంరక్షణ కు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి సంబంధిత అధికారులను ఆదేశించారు.జిల్లాలో ప్రాచీన రాత ప్రతుల సేకరణ, సంరక్షణ,డిజిటలైజేషన్ అంశానికి సంబంధించి జిల్లా కలెక్టర్ జిల్లా స్థాయి కమిటీ సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారత ప్రభుత్వ సాంస్కృతిక మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో, మన దేశ అమూల్యమైన రాతప్రతుల, తాళ పత్రాలు సంరక్షణను ప్రోత్సహించడం కోసం " జ్ఞాన భారతం 'అనే ప్రతిష్టాత్మక కార్యక్రమం ప్రారంభించబడిందని తెలిపారు. "జ్ఞాన భారతము" కార్యక్రమం భాగంగా జిల్లాలో మనుస్క్రిప్ట్స్ (పురాతన గ్రంథాలు/తాళపత్ర గ్రంథాలు) సర్వే కార్యక్రమాన్ని విస్తృతంగా చేపట్టాలని సూచించారు. జిల్లాలోని ప్రజలు, పండితులు, గ్రంథాలయాలు, మ్యూజియంలు, మఠాలు మరియు ఇతర సంబంధిత సంస్థల వద్ద ఉన్న పురాతన మనుస్క్రిప్ట్స్‌ను గుర్తించి, వాటి వివరాలు, ప్రతులను సంబంధిత ఆన్‌లైన్ పోర్టల్‌లో అప్లోడ్ చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమం ద్వారా మన ప్రాచీన జ్ఞాన సంపదను సంరక్షించడం, డిజిటలైజేషన్ ద్వారా భవిష్యత్ తరాలకు అందుబాటులో ఉంచడం ప్రధాన లక్ష్యమని తెలిపారు.సమావేశంలో జడ్పీ సీఈఓ రమణా రెడ్డి,సెట్కూరు సీఈఓ డా ॥ వేణుగోపాల్, జిల్లా టూరిజం అధికారి జి. లక్ష్మీ నారాయణ,పురావస్తు శాఖ అధికారి మహేంద్ర నాయుడు, తెలుగు అధ్యాపకులు డా ॥ పార్వతి, చరిత్ర అధ్యాపకులు డా ॥ జయ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బాల ఆంజనేయ స్వామి ఆలయంలో హనుమాన్ జయంతి వేడుకలు



**ఆళ్లగడ్డ ప్రతినిధి మే 12 నంది పత్రిక** ఆళ్లగడ్డ మండలం జి జంబులదిన్నె గ్రామంలో వెలసిన శ్రీ బాలాంజనేయ స్వామి దేవస్థానంలో మంగళవారం హనుమజ్జయంతి పర్వదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. శ్రీ బాల ఆంజనేయ స్వామి వారి విగ్రహానికి ప్రధానార్చకులు, గ్రామ పౌరోహితులు క్రిష్టిపాటి సురేష్ బాబు శర్మ ఆధ్వర్యంలో ఉదయం పంచామృత అభిషేకం, సింధూర, తమలపాకులతో ఆకు పూజలను నిర్వహించారు. శ్రీ హనుమాన్ చాలీసా పారాయణ భక్తులు నిర్వహించారు. గ్రామం నుండే కాక చుట్టుపక్క గ్రామాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు విచ్చేసి శ్రీ ఆంజనేయ స్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు.

# ఘనంగా పొట్లపాడు లక్ష్మీ చెన్నకేశవ ఆంజనేయస్వామి రథోత్సవం





**కర్నూలు ప్రతినిధి నందిపత్రిక** 17వ శ్రీ శ్రీ శ్రీ లక్ష్మీ చెన్నకేశవ ఆంజనేయస్వామి వారి రథోత్సవం మే 12న దేవనకొండ మండలం ఆలూరు నియోజకవర్గం పొట్లపాడు గ్రామంలో నిర్వహించనున్న వెలుగు రథోత్సవ మహోత్సవాలు భక్తి, ఆధ్యాత్మికతకు ప్రతీకగా నిలిచాయి. గ్రామ ప్రజలు, భక్తులు, యువత పెద్ద ఎత్తున పాల్గొని ఈ దివ్యోత్సవాన్ని విజయవంతం చేశారు. ఉదయం ప్రత్యేక పూజలు, స్వామివారి అభిషేకాలు, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. "వెలుగు రథం" ప్రధాన ఆకర్షణగా భక్తులను అలరించింది. గ్రామీణ ప్రాంతాల్లో సాంప్రదాయ ఆధ్యాత్మిక వేడుకలను కొనసాగించడం ఎంతో ఆనందదాయకం అని కార్యనిర్వాహకులు గుడి ధర్మకర్త హనుమంతు నాయుడు, డీసీసీ అధ్యక్షులు అడ్వకేట్ క్రాంతి నాయుడు బోయ, డాక్టర్ విక్రమ్ నాయుడు తెలిపారు. ఈ మహోత్సవం ద్వారా సమాజంలో ఐక్యత, భక్తి భావం మరింత బలపడాలని కోరినట్లు కార్యక్రమ కార్యదర్శులు తిమ్మ రెడ్డి, బడేసహేబ్, శశిధర్ రెడ్డ, తదితరులు తెలిపారు.

# నారాయణపూర్ జిల్లాలో మావోయిస్టుల రహస్య స్థావరం గుర్తింపు

ఛత్తీస్‌గఢ్‌లోని నారాయణపూర్ జిల్లాలో మావోయిస్టుల రహస్య స్థావరాన్ని భద్రతా బలగాలు గుర్తించాయి. 'మాద్ బచావో అభియాన్' కింద డీఆర్జీ, ఎస్‌టీఎఫ్, ఐటీబీపీ, బీఎస్ఎఫ్ సంయుక్తంగా చేపట్టిన ఈ ఆపరేషన్‌లో భారీగా నగదు, ఆయుధాలు, మందుగుండు సామగ్రి, నిత్యావసర వస్తువులను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్పీ తెలిపారు. రూ.1.64 కోట్ల నగదు, మూడు ఏకే-47 రైఫిళ్లు, మూడు ఎస్ఎల్ఆర్ రైఫిళ్లు, రెండు నాటు తుపాకులు సహా భారీగా ఇతర ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు. వందలాది తూటాలు, మ్యాగజైన్‌లు, ఎలక్ట్రానిక్ డిటోనేటర్లు, కార్డెక్స్ వైర్, వాకీ టాకీ సెట్లు లభ్యమయ్యాయి. మావోయిస్టు రహిత జిల్లాగా తయారు చేసేందుకు ఇలాంటి ఆపరేషన్లు కొనసాగుతాయని ఎస్పీ స్పష్టం చేశారు.

# నీట్ ప్రశ్నాపత్రం లీక్ దేశ యువత భవిష్యత్తుపై బీజేపీ దాడి

## పరీక్షల పారదర్శకతను కాపాడడంలో కేంద్రం, బీజేపీ పాలిత రాష్ట్రాలు పూర్తిగా విఫలం

## జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు క్రాంతి నాయుడు బోయ



**కర్నూల్ ప్రతినిధి నందిపత్రిక** దేశవ్యాప్తంగా కోట్లాది మంది విద్యార్థుల భవిష్యత్తును నిర్ణయించే నీట్ పరీక్షలో ప్రశ్నాపత్రం లీక్ కావడం అత్యంత దురదృష్టకరం మరియు ఆందోళనకరమని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు అడ్వకేట్ క్రాంతి నాయుడు బోయ తెలియజేశారు. మంగళవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి వెలువడిన పత్రిక ప్రకటనలో క్రాంతి నాయుడు మాట్లాడుతూ ఇది కేవలం ఒక పరీక్షా లోపం కాదు, దేశ విద్యా వ్యవస్థపై విద్యార్థులు మరియు తల్లిదండ్రులకు ఉన్న నమ్మకాన్ని దెబ్బతీసిన ఘోర వైఫల్యం. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మరియు బీజేపీ పాలిత రాష్ట్రాలు పరీక్షల నిర్వహణలో పూర్తిగా విఫలమయ్యాయి. భారీ స్థాయిలో అవినీతి, నిర్లక్ష్యం, రాజకీయ పరిరక్షణ వల్లే ఈ లీకులు జరుగుతున్నాయని ప్రజలు భావిస్తున్నారు. పేద మరియు మధ్యతరగతి విద్యార్థులు సంవత్సరాల పాటు కష్టపడి చదివితే, కొందరు డబ్బు మరియు అక్రమ మార్గాలతో ర్యాంకులు సాధించడం అత్యంత అన్యాయం. దేశ యువత కలలను కాపాడాల్సిన ప్రభుత్వం, వారి భవిష్యత్తుతో ఆటలాడటం సిగ్గుచేటు. ఈ ఘటనపై సుప్రీంకోర్టు పర్యవేక్షణలో సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, విద్యార్థులకు న్యాయం జరిగేలా వెంటనే చర్యలు చేపట్టాలని క్రాంతి నాయుడు డిమాండ్ చేశారు.

# శ్రీశ్రీశ్రీ అభయాంజనేయ స్వామి ఆలయం లో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

## దాసరి మోహన్,ఆలయ కమిటీ అధ్యక్షు లు



**కర్నూల్ ప్రతినిధి నంది పత్రిక** కర్నూలు నగరం,32వ వార్డ్,ముజఫర్ న గర్,శ్రీశ్రీశ్రీ అభయాంజనేయ స్వామి ఆల యంలో ఆలయ కమిటీ అధ్యక్షులు దాస రి మోహన్,కమిటీ బృందం వడ్డె ఆంజనే యులు,వి.విజయ్ కుమార్,వి.నరసింహు లు,టి.రామనాగి రెడ్డి,వడ్డె కృష్ణ,వడ్డె చం ద్ర,భజన భక్త బృందం ఆధ్వర్యంలో దాత వేముల గో త్రం సి.కృష్ణ,సతీమణి సి.పా ర్వతమ్మ,కుమారుడు సి.భాస్కర్,కోడలు సి.ఉమ,పిల్లలు పి.దేవార్స్,అదేవిదంగా పెండ్లి మర్రి గోత్రం కూతురు మాధవి,ము రళి కృష్ణ,పి ల్లలు యక్షిత్ రాజుల సహకా రంతో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ పూజారి విశ్వరూపాచారి ప్రత్యేక పూజల అనంతరం అన్నదానం కార్య క్రమం చేపట్టారు.ఈ సందర్భంగా అధ్యక్షు లు దాసరి మోహన్ మాట్లాడుతూ హను మాన్ జయంతి సందర్భంగా అన్నదానం కార్యక్రమానికి రూ.10016 విరాళం అంద చేసిన కృష్ణ కుటుంబ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేశారు.అదేవిదంగా ఆల యంలో గత కొన్ని సంవత్సరాలుగా దాతల సహకారంతో ప్రతి నెల అమావా స్య,ప్రతి సంవత్సరం శ్రీరామనవమి,హ నుమాన్ జయంతి,వార్షికోత్సవం వంటి కా ర్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది అని అన్నారు.కావున పూజ కార్యక్రమా ల్లో ప్రజలు,భక్తులు పెద్దఎత్తున పాల్గొని వి జయవంతం చేయాలనీ పిలుపు నిచ్చా రు.అనంతరం దాత సి.కృష్ణ,సతీమణి సి.పార్వతమ్మలను ఆలయ కమిటీ బృం దం శాలువా,పూలమాలతో సత్కరించా రు.అలాగే సాయంత్రం భజన భక్త బృం దంతో భజన కార్యక్రమం జరిపించారు.ఈ కార్యక్రమంలో 32,35వ వార్డ్ ప్రజలు,భ క్తులు,మహిళలు పాల్గొన్నారు.



# నేషనల్ క్లీన్ ఎయిర్ ప్రోగ్రాం కింద కర్నూలు నగరంలో

# రూ.10.87 కోట్లతో కాలుష్య నియంత్రణకు వీలుగా అభివృద్ధి పనులకు ఆమోదం






## జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి

**కర్నూలు, నంది పత్రిక బ్యూరో.....**నేషనల్ క్లీన్ ఎయిర్ ప్రోగ్రాం కింద కర్నూలు నగరంలో రూ.10.87 కోట్లతో కాలుష్య నియంత్రణకు వీలుగా అభివృద్ధి పనులకు ఆమోదం తెలిపామని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి పేర్కొన్నారు.మంగళవారం కలెక్టరేట్ కార్యాలయంలో కాలుష్య నియంత్రణ లో భాగంగా నేషనల్ క్లీన్ ఎయిర్ ప్రోగ్రాం కు సంబంధించి జిల్లా స్థాయి అమలు కమిటీ సమావేశాన్ని కలెక్టర్ నిర్వహించారు.. ఈ సందర్భంగా 2026-27 సంవత్సరానికి సంబంధించిన కార్యాచరణ ప్రణాళిక అమలుకు కమిటీ ఆమోదం తెలిపింది.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కాలుష్య నియంత్రణలో భాగంగా కర్నూలు నగరంలో గాలి నాణ్యత పెంచేందుకు వీలుగా పలు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.. ఇందులో భాగంగా నేషనల్ క్లీన్ ఎయిర్ ప్రోగ్రాం కింద గ్రీనరీ డెవలప్మెంట్, సర్కిల్స్ వద్ద వాటర్ ఫౌంటైన్, జంక్షన్ అభివృద్ధి పనులను చేసి దుమ్ము, ధూళిని తగ్గించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.. నగరంలో ఉన్నటువంటి కూడలి లలో మెరిడియన్ ల వద్ద నీటి నిర్వహణ సక్రమంగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. నగరంలో దుమ్మును తగ్గించడానికి మరియు ఆహ్లాదకరమైన వాతావరణం కోసం కనీసం 10 ప్రధాన జంక్షన్లలో వాటర్ ఫౌంటైన్లను ఏర్పాటు చేయాలని కలెక్టర్ మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. మెయిన్ రోడ్ మెయింటెనెన్స్‌లో ఫుట్‌పాత్‌లు క్రమం తప్పకుండా క్లీన్ చేయాలన్నారు. నగరంలో మొత్తం 450 గుంతలను గుర్తించగా, ఇప్పటికే 300 పూర్తి అయ్యాయని, మిగిలిన 150 పనులను వేగవంతం చేయాలని కలెక్టర్ మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. నగరాన్ని అందంగా తీర్చిదిద్దడానికి రోడ్ల మధ్యలో డివైడర్లపై ఆకర్షించే మొక్కలు నాటడంతో పాటు పార్కులను మరింత అభివృద్ధి చేయాలన్నారు. సర్కిల్లు, డివైడర్ ల మధ్య లో ఉన్న మొక్కలు ఎండిపోకుండా పచ్చదనం పెంచేలా నిర్వహణ చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు... కాలుష్య నియంత్రణకు వీలుగా పచ్చదనం అభివృద్ధి చేసేలా ప్రజలకు కూడా అవగాహన కలిగించేలా కార్యక్రమాలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు..సమావేశంలో కర్నూలు నగర పాలక సంస్థ కమిషనర్ ఓబులేసు, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఈఈ పి.వెంకట కిషోర్ రెడ్డి, డిటీసీ శాంత కుమారి, పరిశ్రమల శాఖ జీఎం అశోక్ కుమార్, డి ఎస్ ఓ రఘువీర్, ఏపీఎస్ఆర్టీసీ ఆర్ఎం శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు...

# రాష్ట్ర స్థాయి మహిళ కాంగ్రెస్ సమావేశానికి హాజరైన మీసాల సుమలత



**కర్నూల్ ప్రతినిధి నంది పత్రిక** కర్నూలు జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మీసాల సుమలత ఈరోజు మంగళవారం విజయవాడ రాష్ట్ర కాంగ్రెస్ కార్యాలయం ఆంధ్ర భవన్ లో రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అమర్జహ బిగ్ అధ్యక్షతన జరిగిన ఏపీ మహిళా కాంగ్రెస్ రాష్ట్రస్థాయి కార్యవర్గ సమావేశానికి హాజరైన కర్నూలు జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు మీసాల సుమలత మాట్లాడుతూ మహిళా రిజర్వేషన్ బిల్లు 2023 అమలు చేస్తే కాంగ్రెస్ పార్టీ విపక్షాలు మద్దతిస్తాయని, 2026 మహిళా రిజర్వేషన్ కు డిలిమిటేషన్ ముడీ పెట్టి వర్షాకాల సమావేశాల్లో మహిళా బిల్లు ప్రవేశ పెడితే విపక్ష ఇండియా కూటమి అడ్డుకొని తీరుతుందని మీసాల సుమలత తెలిపారు.

# "ధర్మ రక్షణే దేశ రక్షణ" శ్రీ కృష్ణమాచార్య స్వామీజీ



**పోరుమామిళ్ల మే 12( నంది పత్రిక ):**వైయస్సార్ కడప జిల్లా పోరుమామిళ్ల పట్టణంలో హనుమాన్ జయంతి సందర్భంగా నిర్వహించిన శోభాయాత్ర ఘన విజయవంతమైంది. స్థానిక అంబేద్కర్ సర్కిల్ నుంచి శ్రీ అభయాంజనేయ స్వామి దేవస్థానం మల్కత్వ వరకు ఉదయం 9 గంటల నుంచి 10 గంటల వరకు భారీ ఎత్తున భక్తులు పాల్గొని ఉత్సాహభరితంగా శోభాయాత్ర నిర్వహించారు.ఈ కార్యక్రమంలో 108 మంది మహిళలు కళశాలతో పాల్గొనగా, హిందూ బంధువులు, కార్యకర్తలు కోలాటాలు, కులుకు భజనలు నిర్వహిస్తూ భక్తి వాతావరణాన్ని నెలకొల్పారు. తీవ్ర ఎండను సైతం లెక్కచేయకుండా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని శోభాయాత్రను విజయవంతం చేశారు.అనంతరం శ్రీ అభయాంజనేయ స్వామి దేవస్థానంలో భక్తులు భారీగా తరలివచ్చి ఆంజనేయ స్వామికి ఇష్టమైన లక్ష తమలపాకులతో ప్రత్యేక అభిషేకం నిర్వహించారు. తర్వాత శ్రీ కృష్ణమాచార్య స్వామీజీ ఆధ్యాత్మిక ప్రవచనం అందించారు.

ఈ సందర్భంగా స్వామీజీ మాట్లాడుతూ, "దేశం కోసం, ధర్మం కోసం ప్రతి హిందువు హనుమంతుని స్ఫూర్తితో పనిచేయాలి. హిందువుల ఐక్యతే దేశానికి శ్రీరామరక్ష. సనాతన ధర్మ ఆచరణ ద్వారానే భారతదేశం ప్రపంచంలో జగద్గురు స్థానాన్ని పొందుతుంది" అని పేర్కొన్నారు. కార్యక్రమంలో స్థానిక భక్తులు, హిందూ సంఘాల నాయకులు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# మందలూరు లో గడ్డివాము దగ్ధం.

## రూ 1.50 లక్షల నష్టం.

## మంటలు ఆర్పుతున్న అగ్నిమాపక దళ సిబ్బంది.

**రుద్రవరం ప్రతినిధి మే 12 (నంది పత్రిక):** మండలంలోని మందలూరు గ్రామంలో గడ్డివాము దగ్ధమైనట్లు గ్రామస్తులు తెలిపారు. మంగళవారం గ్రామస్తులు వివరాల మేరకు గ్రామానికి చెందిన చిన్న పీరయ్య అనే రైతు తన కు ఉన్న గేదల కోసం దాదాపు 5 ట్రాక్టర్ల పశు గ్రాసాన్ని గడ్డివాముగా తయారు చేసి నిల్వ ఉంచారని గ్రామస్తులు తెలిపారు. గడ్డివాము పై భాగంలో విద్యుత్ తీగల ఉండడంతో గాలికివిద్యుత్తు షార్ట్ సర్క్యూట్ అయ్యి మంటలు వ్యాపించినట్లు గ్రామస్తులు తెలిపారు. దీంతో ఒకేసారి మంటలు వ్యాపించి రూ 1.50 లక్షల విలువచేసే పశుగ్రాసం కాలిపోవడంతో రైతు ఆవేదన వ్యక్తం చేశారు. మంటలు వ్యాపించకుండా ఆళ్లగడ్డ అగ్నిమాపక దళ సిబ్బంది చేరుకొని మంటలు పూర్తిగా ఆర్పి వేసినట్లు గ్రామస్తులు తెలిపారు. ప్రమాదంలో పశుగ్రాసం నష్టపోయిన రైతుకు మరల పశు గ్రాసం కొనుగోలు చేసేందుకు తగిన ఆర్థిక సహాయం అందించాలని గ్రామస్తులు కోరారు.



# విశ్వబ్రాహ్మణుల నిజమైన సంఖ్యాబలాన్ని తెలియజేయాలి



## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ చైర్ పర్సన్ కమ్మరి పార్వతమ్మ

**కర్నూలు నంది పత్రిక బ్యూరో....** విజయవాడ మహానగరంలో టూ టౌన్ నందు శ్రీ కామాక్షి స్వర్ణకార సంఘం ప్రధాన కార్యదర్శి కడారి హేమ సుందర్, లక్ష్మి ఆధ్వర్యంలో హనుమాన్ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించినారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బోండా ఉమామహేశ్వరరావు విజయవాడ సెంట్రల్ శాసనసభ్యులు, టిడిపి పార్టీ ఉపాధ్యక్షులు మరియు కమ్మరి పార్వతమ్మ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ చైర్ పర్సన్, నంద్యాల పార్లమెంట్ మహిళా అధ్యక్షురాలు నెలిబండ్ల బాలస్వామి మాజీ టిడిపి ఫ్లోర్ లీడర్, మాజీ కార్పొరేటర్, గోర్తి శ్రీనివాస చక్రవర్తి, విజయవాడ పట్టణ విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు, బ్రహ్మశ్రీ జవ్వాది కూర్మచార్యులు విజయవాడ పట్టణ గౌరవాధ్యక్షులు,ఎన్టీఆర్ జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం మాజీ అధ్యక్షులు బ్రహ్మశ్రీ డాక్టర్ కొత్తపల్లి సత్యనారాయణ, కడారు హేమ సుందర్ విజయవాడ పట్టణ ప్రధాన కార్యదర్శి, పొన్నాడ దుర్గాప్రసాద్,పట్నాల హరిబాబు రాజకీయ చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు, చల్లపల్లి మోహన్ రావు సీనియర్ విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు, తదితరులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న చైర్ పర్సన్ కమ్మరి పార్వతమ్మ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సోదర సోదరీమణులందరికీ హనుమత్ జయంతి శుభాకాంక్షలు తెలియజేసి ప్రతి ఒక్కరూ ఆ ఆంజనేయస్వామి ఆశీర్వాదం వల్ల ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో అభివృద్ధి చెందాలని కోరుకుంటూ విశ్వబ్రాహ్మణులు అందరూ ఒకే తాటిపై నిలిచి పంచ వృత్తుల వారందరూ విశ్వబ్రాహ్మణులుగా కులగనలలో నమోదయి రాష్ట్రాల్లో విశ్వబ్రాహ్మణుల నిజమైన సంఖ్యాబలాన్ని తెలియజేయాలని ఈ సందర్భంగా తెలియజేశారు,రాబోయే కాలంలో బీసీలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నటువంటి మాన్యశ్రీ గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ లు మన విశ్వబ్రాహ్మణులకు కేటాయించి ఆదరణ 3 పథకం ద్వారా పంచ వృత్తుల విశ్వబ్రాహ్మణులని ఆదుకోవడమే కాకుండా వంటి పథకాల ద్వారా విశ్వబ్రాహ్మణ కమ్యూనిటీని బలోపేతం చేయడానికి ఆర్థిక పరిపుష్టి చెందటానికి తగిన కృషిచేయుచున్నారని తెలియజేసినారు అలాగే హనుమత్ జయంతి ఇంత పెద్ద ఎత్తున కార్యక్రమాన్ని నిర్వహించడమే కాకుండా సుమారుగా నాలుగువేల మందికి పైబడి అన్న ప్రసాద కార్యక్రమమును ఏర్పాటు చేసినటువంటి నిర్వాహకులు కడారు హేమ సుందర్ ని ప్రత్యేకంగా అభినందించటమే



కాకుండా శాలువాతోసన్మానించివిశ్వబ్రాహ్మణులందరూ ముందు ముందు ఇలాంటి గొప్ప కార్యక్రమాలు నిర్వహిస్తూ, సమాజ సేవ చేయాలని పిలుపునిచ్చినారు. మల్లీశెట్టి అనూష నాయుడు కూచిపూడి నృత్య ప్రదర్శన వారి శిష్యులచే ఘనంగా నిర్వహించినారు కూచిపూడి కళాకారులకు చైర్ పర్సన్ కమ్మరి పార్వతమ్మ చేతులమీదుగా మెమొంటోలు శాలువాలతో సన్మానించడం జరిగింది...



# ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు.

### పూజలు చేస్తున్న పండితులు గ్రామస్తులు.



**రుద్రవరం ప్రతినిధి మే 12 (నంది పత్రిక):** మండల కేంద్రం రుద్రవరం తో పాటు పలు గ్రామాలలో హనుమాన్ జయంతి సందర్భంగల పలు ఆలయాలలో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు నిర్వహించారు. మండల కేంద్రంలోని అమ్మవారి శాల సమీపంలో గల శ్రీ కాశీ విశ్వేశ్వర ఆంజనేయ స్వామి దేవస్థానం పడమటి వీధిలో గల శ్రీ ప్రతాపరుద్ర ఆంజనేయ స్వామి దేవస్థానం శ్రీ వాసాపురం వెంకటేశ్వర స్వామి దేవస్థానం లలో ఆంజనేయ స్వామి కి పంచామృతాలతో అభిషేకం నిర్వహించి, ఆకు పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా అన్ని ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ఆలయాల కమిటీ వారు క్యూ లైన్ లో ఏర్పాటు చేసి భక్తులకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ప్రతాప రుద్ర ఆంజనేయ స్వామి వారి దేవస్థానం నుండి గ్రామంలో గల ప్రధాన రహదారుల గుండా కోలాటం నడుమ భక్తి శ్రద్ధలతో హనుమాన్ శోభాయాత్ర ఘనంగా నిర్వహించారు..



# వైసీపీ నాయకునికి మాజీ ఎమ్మెల్యే పరామర్శ



**బనగానపల్లె మే 12నందిపత్రిక** బనగానపల్లె మండలం జిల్లెళ్ళ గ్రామానికి చెందిన నంద్యాల జిల్లా వైఎస్సార్సీపీ రైతు విభాగం మాజీ అధ్యక్షుడు మంగవరపు శివరామిరెడ్డి గత కొద్ది రోజుల క్రితం అనారోగ్యకరణంగా ఆసుపత్రి లో చికిత్సపొంది డిశ్చార్జి అయిన సందర్భంగా బనగానపల్లె వైసీపీ మాజీ శాసన సభ్యులు కాటసాని రామిరెడ్డి మంగళవారం వారి గృహానికి వెళ్లి అతన్ని పరామర్శించి ఆరోగ్య పరిస్థితులను స్వయంగా అడిగి తెలుసుకొని త్వరగా కోలుకుంటావని దైర్యం చెప్పారు. ఆవుకు మండల వైఎస్ఆర్సిపి కన్వీనర్ కాటసాని తిరుపాల్ రెడ్డి ఇతర నాయకులు కార్యక్రమం లో ఆయన వెంట ఉన్నారు.

# వైభవంగా హనుమాన్ జయంతి



**మంత్రాలయం, మే 12,(నంది** : నియోజకవర్గ కేంద్రమైన మంత్రాలయంలో మంగళవారం హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ముందుగా పాత ఊరులోని ఆంజనేయ స్వామి గుడి దగ్గర నుంచి రాఘవేంద్ర కూడలి మీదుగా ఉత్సవ మూర్తి శ్రీ ఆంజనేయ స్వామి విగ్రహాన్ని పల్లకిలో ఉంచి భాజా భజంత్రీలు, మంగళ వాయిద్యాలతో మంత్రాలయం పురవీదుల మీదుగా కొండాపురం ఆంజనేయ స్వామి దేవాలయం వరకు భారీ శోభ యాత్ర నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు కొండాపురం ఆంజనేయ స్వామికి ఆకు పూజ, పంచామృతాభిషేకం తదితర విశేష పూజలు చేశారు. ఆలయం చుట్టూ స్వామి విగ్రహాన్ని పల్లకి లో ఊరేగించారు. గ్రామ ప్రజలు, భక్తులు స్వామి వారిని దర్శించుకుని ఆలయ సిబ్బంది ఏర్పాటు చేసిన అన్న దాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, గంగపుత్ర సంఘం అధ్యక్షులు హండే శాంతయ్య, హండే హనూమంతు, హండే గోపాల్ , బొంబాయి శివ , రవి , భీమేష్ , నరసింహ , గ్రామ పెద్దలు, గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.ద

# అదాని కోసమే స్మార్ట్ మీటర్లు



**కర్నూలు నంది పత్రిక బ్యూరో..** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక స్మార్ట్ మీటర్ల ద్వారా విద్యుత్ బిల్లులను వసూలు చేస్తూ సామాన్య ప్రజలు తీవ్రమైన ఆర్థిక భారంతో సతమతమయ్యేటట్టు చేస్తున్నాయని బహుజన ముక్తి పార్టీ ఆధ్వర్యం లో స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా జిల్లా పరిషత్ నిర్వహించిన నిరసన కార్యక్రమం "లాంతరు భేటిలో బహుజన్ ముక్తి పార్టీ కర్నూలు జిల్లా కన్వీనర్ రామ శేషయ్య, కో కన్వీనర్లు ఎన్ కే జయన్న, సిద్దయ్య ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో స్మార్ట్ మీటర్లు అదాని కోసమేనని, ఆర్థికంగా సామాన్య ప్రజలను ధ్వంసం చేయడం కోసమేనని వక్తలు అన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ వాది డాక్టర్ వివి సుబ్రహ్మణ్యం, విజయ భాస్కర్, రామాంజనేయులు, దినకర్, సునీల్,మహేష్,రాజన్న, శ్యామ్, రవి, నాయకంటి ఆనందం తదితరులు పాల్గొన్నారు.

# నర్సులు అందించే నిరంతర పర్యవేక్షణ మరియు సేవలు వెలకట్టలేనివి

### కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రి ఘనంగా ప్రపంచ నర్సుల దినోత్సవ వేడుకలు.



**కర్నూలు నంది పత్రిక బ్యూరో....** స్థానిక కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల లో ప్రపంచ నర్సుల దినోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ వేడుకలను జి. జి. హెచ్ స్టాఫ్ నర్సులు ఎంతో ఉత్సాహంగా నిర్వహించారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. వెంకటేశ్వర్లు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని "ఫ్లోరెన్స్ నైటింగేల్" విగ్రహానికి పూలమాలలు వేసి సూపరింటెండెంట్ గారు ఘనంగా నివాళులు అర్పించారు. నర్సింగ్ సూపరింటెండెంట్ సావిత్రి భాయ్ నర్సులతో వృత్తిపరమైన సేవా ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా సూపరింటెండెంట్ డాక్టర్ కె. వెంకటేశ్వర్లు గారు మాట్లాడుతూ :- వైద్యశాల నిర్వహణలో మరియు రోగుల సంరక్షణలో నర్సులు అత్యంత కీలకమని, వారు ఆసుపత్రికి వెన్నెముక వంటి వారని ప్రశంసించారు. వైద్యుడి చికిత్స ఒక ఎత్తైతే, రోగి కోలుకోవడంలో నర్సులు అందించే నిరంతర పర్యవేక్షణ మరియు సేవలు వెలకట్టలేనివని కొనియాడారు. ప్రేమ, ఓర్పు మరియు అంకితభావంతో విధులు నిర్వహిస్తూ నర్సులు మానవత్వానికి నిదర్శనంగా నిలుస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ తో పాటు డిప్యూటీ సూపరింటెండెంట్ డా లక్ష్మీ భాయ్ ఆర్ ఎం ఓడా వెంకట రమణ నర్సింగ్ సూపరింటెండెంట్ గ్రేడ్ 1 సావిత్రి భాయ్ గారు, గ్రేడ్ 2 జ. శ్రీగౌరి , హెడ్ నర్స్ లీలావతి, చీ. లక్ష్మీ నరసమ్మ, శాంతి భవానీ, శాంతి లత, సోమేశ్వరీ, మంజుల దేవి ,వా. విజయమ్మ, మల్లేశ్వరి, సుభాషిణి ఇతర కాంట్రాక్ట్ నర్సింగ్ సిబ్బంది పాల్గొనడం జరిగింది.



# కోనేటిలో జారిపడి వ్యక్తి మృతి



**బనగానపల్లె మే 12నందిపత్రిక** నందవరం గుడి ఎదురుగా ఉన్న కోనేరులో మంగళవారం ప్రమాద వాశాత్తు జారిపడి ఒక వ్యక్తి మృతి చెందాడు మృతని పేరు బోయ బాల నరసింహులు,43 సంవత్సరాలు కడప పట్టణ వాసి అని పోలీసులు తెలిపారు.

# చురుగ్గా గృహ సర్వే

**జూపాడుబంగ్లా: మే :12: (నంది పత్రిక)** జనాభా గణనలో భాగంగా మండలంలో చేపట్టిన గృహ సర్వే పనులు వేగవంతం అయ్యాయి. 80 బన్నూరు గ్రామంలో ఎన్యూమరేటర్లు తమ కేటాయించిన పరిధిలో ఇంటింటికి వెళ్లి కుటుంబానికి సంబంధించి 33 అంశాలపై సమాచాన్ని సేకరించి ఆన్లైన్లో అప్లోడ్ చేస్తున్నారు. మంగళవారం 80 బన్నూరు గ్రామంలో గణన సర్వేపై తహసిల్దార్ మరియు ఛార్జ్ ఆఫీసర్ వి చంద్రశేఖర్ నాయక్ సందర్శించారు. కొన్ని ఇండ్లను యాదృచ్ఛికంగా పరిరక్షణ చేశారు. ఎలాంటి తప్పులు లేకుండా చేయాలని సూచనలు సలహాలు ఇచ్చారు. కుటుంబ సభ్యుల వివరాలను సేకరిస్తున్నారు. సర్వేను ఈ నెల 30 వ తేదీలతో పూర్తి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిటి అసిస్టెంట్ ఛార్జ్ ఆఫీసర్ సత్యదీప్, డిటి ఎన్. నాగన్న, ఏఎస్ఓ టెక్నికల్ అసిస్టెంట్ ఏ. హనుమంతు, రెవిన్యూ ఇన్స్పెక్టర్ మౌలా భాష, ఎన్యూమరేటర్లు శ్రావణి బండారు సుధాకర్ మరియు వీఆర్వోలు బాలకృష్ణ పాల్గొన్నారు,



# భూ రి సర్వే, జనాభా లెక్కలను పకడ్బందీగా నిర్వహించండి -- ఆర్డిఓ నరేంద్ర నాథ్ రెడ్డి



**బనగానపల్లె మే 12 నంది పత్రిక** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ రీ సర్వేను, జనాభా లెక్కలను అధికారులు పగడ్బందీగా నిర్వహించాలని బనగానపల్లి ఆర్డీవో వై రవీంద్రనాథ్ రెడ్డి ఆదేశించారు. పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో బనగానపల్లె,సంజామల మండలాలకుచెందిన తాహసిల్దార్, వీఆర్వోలు , వి ఎస్ లతో మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్ డి వో మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రి సర్వే, జనాభా లెక్కల సేకరణ కార్యక్రమంలో ఎలాంటి తప్పులు జరగకుండా పగడ్బందీగా నిర్వహించాలన్నారు . అదేవిధంగా పి జి ఆర్ ఎస్, మ్యుటేషన్, ఎఫ్ లైన్, చుక్కల భూముల క్రమబద్ధీకరణ, 22 ఎ 1 వాటిని వేగవంతం చేయాలన్నారు. ప్రతి ఉద్యోగి తమకప్పగించిన విధులను సమయపాలనతో బాధ్యతాయుతంగా నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వే చంద్రశేఖర్, బనగానపల్లె తాహసిల్దార్ నాగేశ్వర్ రెడ్డి, సంజామల తాసిల్దార్, రెవిన్యూ ఇన్స్పెక్టర్లు, వీఆర్వోలు,విలేజ్ సర్వేర్లు, సూపర్వైజర్లు ఎలిమినేటర్లు పాల్గొన్నారు.

# డిజిటల్ డోర్ నెంబర్లతో విప్లవాత్మక మార్పు

### నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు



**కర్నూలు నంది పత్రిక బ్యూరో....** రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన క్యూఆర్ కోడ్ ఆధారిత డిజిటల్ డోర్ నంబర్ల ద్వారా పౌర సేవల్లో విప్లవాత్మక మార్పు వస్తుందని నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు తెలిపారు. మంగళవారం స్థానిక ఎస్బీఐ ఎంప్లాయీస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో నోడల్ ఆఫీసర్లు, మాస్టర్ ట్రైనర్లు, అడ్మిన్, ప్లానింగ్, అమినిటీస్ కార్యదర్శులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. డిజిటల్ డోర్ నంబర్ల ద్వారా ప్రతి ఇంటికి ప్రత్యేక క్యూఆర్ కోడ్ అనుసంధానమవుతుందని, దీని ద్వారా ఆస్తి వివరాలు, పన్ను చెల్లింపులు, నీటి సరఫరా, ట్రేడ్ లైసెన్స్, పౌర సేవలకు సంబంధించిన అన్ని వివరాలు ఒకే వ్యవస్థలో అందుబాటులోకి వస్తాయని ఆయన తెలిపారు. ఈ వ్యవస్థ ద్వారా పౌర సేవలు మరింత వేగవంతంగా, పారదర్శకంగా ప్రజల ముంగిటికే చేరుతాయని ఆయన పేర్కొన్నారు. దీని కోసం నియమించిన నోడల్ ఆఫీసర్లు, మాస్టర్ ట్రైనర్లు సమర్థవంతంగా పనిచేసి, అడ్మిన్, ప్లానింగ్, అమినిటీస్ కార్యదర్శులతో సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఇంచార్జ్ సిటి ప్లానర్ వై.వి. వెంకటరమణ, పట్టణ ప్రణాళిక అధికారి అంజాద్ బాష, తదితరులు పాల్గొన్నారు.



# తిమ్మాపురం గ్రామంలో వైభవంగా ధ్వజస్తంభ మేఖలాలు,ఆంజనేయ స్వామి గ్రామోత్సవం

## నేడు ఆంజనేయ స్వామివారి విగ్రహ ప్రతిష్ట,ధ్వజస్వంభంపై కొలువుదీరనున్న మేఖలాలు



**మహానంది మే 12 (నంది పత్రిక):-** మహానంది మండలం తిమ్మాపురం గ్రామంలో ధ్వజస్తంభ మేఖలాలు, నూతనంగా కొలువుదీరనున్న ఆంజనేయస్వామివారికి వైభవంగా గ్రామోత్సవం నిర్వహించారు. మంగళవారం ఉదయం శివ రామాలయంలో రుత్వికులు రామ్మూర్తి శర్మ, రఘుకుమార్ శర్మ,రామ శర్మ, మనోహర్ శర్మ , భోగీంద్ర శయన్ శర్మ, సుబ్రహ్మణ్యం శర్మ వేద మంత్రాలతో మహా స్నపనం, నవగ్రహ అష్టదిక్పాలక, వాస్తు, మూలమంత్ర అవనం, అభిషేకార్చనలు,ధాన్యాధివాసం, మూలమంత్ర హోమము, పూర్ణాహుతి,ప్రత్యేక పూజలు నిర్వహించారు.సాయంత్రం మేళతాళాలు, మంగళ వాయిద్యాలు నడుమ గ్రామోత్సవం నిర్వహించారు.భక్తులు కాయ కర్పూరాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



# నదుల స్వచ్ఛతకు ప్రజల సహకారం అవసరం





**కే.సి. కెనాల్, హంద్రీ నది ప్రాంతాల్లో కమిషనర్ పరిశీలన**

**నదుల ఇరువైపులా వెంటనే శుభ్రత పనులకు ఆదేశాలు**

**కొండారెడ్డి బురుజు అన్న క్యాంటీన్ నిర్వాహకులపై ఆగ్రహం**

**కర్నూలు నంది పత్రిక బ్యూరో....** నగరంలో నదుల స్వచ్ఛత పరిరక్షణలో ప్రజలు భాగస్వాములు కావాలని నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు విజ్ఞప్తి చేశారు. మంగళవారం ఆయన కే.సి. కెనాల్, హంద్రీ నది ప్రాంతాల్లో ముమ్మరంగా పరిశీలించారు. నదుల పరిసర ప్రాంతాల్లో పరిశుభ్రతపై స్థానిక ప్రజలకు, వ్యాపారస్తులకు అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. అలాగే నదులు ఇరువైపులా వెంటనే శుభ్రత పనులు చేపట్టాలని సూచించారు.అనంతరం కొండారెడ్డి బురుజు సమీపంలోని అన్న క్యాంటీన్‌ను కమిషనర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. క్యాంటీన్ నిర్వహణలో లోపాలు గుర్తించిన ఆయన నిర్వాహకులు అందుబాటులో లేకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు.

8 మంది సిబ్బంది ఉండాల్సిన చోట కేవలం నలుగురు మాత్రమే విధుల్లో ఉండటంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ, విధుల నిర్వహణలో నిర్లక్ష్యం సహించబోమని హెచ్చరించారు. సూపర్వైజర్‌ను మార్చాలని సిటి సూపర్వైజర్‌కు ఆదేశించారు. అదే విధంగా రైతు బజార్ వద్ద పారిశుద్ధ్య పనులను పరిశీలించారు.

ప్రజారోగ్య అధికారి డాక్టర్ ఎం.రఘు, శానిటేషన్ ఇంస్పెక్టర్లు జిలాని, రమేష్, నాగేశ్వరరావు, అనిల్, మునిస్వామి, కుర్మయ్య, తదితరులు, పాల్గొన్నారు.

# రొయ్యల ఫీడ్ ధరల పెంపుపై మంత్రి అచ్చెన్నాయుడు ఆగ్రహం

**- రొయ్యల రైతులపై అదనపు భారం మోపే విధంగా ఫీడ్ ధరల పెంపు సమంజసం కాదన్న మంత్రి**

**- పెంచిన ధరలను వెంటనే నిలిపివేయాలని ఫీడ్ కంపెనీలకు నోటీసులు జారీ**

**- రైతుల ప్రయోజనాల పరిరక్షణకు ప్రభుత్వం కట్టుబడి ఉంది : మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు**

**అమరావతి,బ్యూరో చీఫ్ మే 12నంది పత్రిక** రాష్ట్రంలోని ఆక్వా రైతులను ఇబ్బందులకు గురిచేసే విధంగా రొయ్యల ఫీడ్ కంపెనీలు ఏకపక్షంగా ధరలు పెంచడం సరైన విధానం కాదని రాష్ట్ర వ్యవసాయ, మత్స్యశాఖల మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. రొయ్యల ఫీడ్ తయారీలో ఉపయోగించే ముడి పదార్థాల ధరలు పెరిగిన నేపథ్యంలో వనామీ ఫీడ్‌పై కిలోకు రూ.8, టైగర్ రొయ్యల ఫీడ్‌పై కిలోకు రూ.10 పెంచినట్లు సమాచారం అందిందన్నారు. ఇప్పటికే సాగు వ్యయాలు పెరిగి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతులపై ఈ ధరల పెంపు మరింత భారం మోపే పరిస్థితి తీసుకొచ్చిందని తెలిపారు. ఆ్యూాూణూ చట్టం ప్రకారం రైతు సంఘాలతో సంప్రదింపులు జరిపిన అనంతరమే ధరల పెంపుపై నిర్ణయం తీసుకోవాల్సి ఉన్నప్పటికీ, ఫీడ్ కంపెనీలు ఆ నిబంధనలను పాటించకుండా వ్యవహరించడం ఆందోళనకరమన్నారు. ఈ విషయంపై ఫిషరీస్ కమిషనర్ ఇప్పటికే ఫీడ్ తయారీ సంస్థలకు రైతులతో చర్చించి నిర్ణయం తీసుకోవాలని సూచించినప్పటికీ, ధరల పెంపును అమలు చేయడం సమంజసం కాదన్నారు. రైతుల ఆందోళనలు, సమస్యలను ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యంతో పరిగణిస్తోందని మంత్రి తెలిపారు. ఈ నేపథ్యంలో పెంచిన ధరల అమలును తక్షణమే నిలిపివేయాలని సంబంధిత ఫీడ్ తయారీ సంస్థలకు ఫిషరీస్ కమిషనర్ ద్వారా నోటీసులు జారీ చేసినట్లు వెల్లడించారు. అలాగే ఈ అంశంపై రైతు సంఘాలు, ఫీడ్ తయారీ సంస్థల ప్రతినిధులతో నేడు (బుధవారం) ఉదయం సమావేశం నిర్వహించి రైతులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. రాష్ట్రంలోని లక్షలాది ఆక్వా రైతుల ప్రయోజనాలను కాపాడటంలో కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ రైతు పక్షానే నిలుస్తుందని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.



# శ్రీ కొత్తూరు సుబ్బరాయుని సన్నిధిలో నంద్యాల ఆర్డీవో విశ్వనాథ్ ప్రత్యేక పూజలు..!

## ఆలయ ఈవో యం. రామక్రిష్ణ.



**పాణ్యం ప్రతినిధి. నంది పత్రిక. మే 12.** ప్రముఖ శైవక్షేత్రం నంద్యాల జిల్లా పాణ్యం మండలం ఎస్.కొత్తూరు గ్రామంలో వెలిసిన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి సన్నిధిలో నంద్యాల ఆర్డీవో సి.విశ్వనాథ్ కుటుంబ సభ్యులు మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో యం.రామక్రిష్ణ, ప్రధాన అర్చకులు కంపమల్ల నారాయణ శర్మ ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి అభిషేకములు, అర్చనలు, విశేష పూజలు నిర్వహించారు. అనంతరం ఆశీర్వ మంటపం నందు ఆర్డీవో సి.విశ్వనాథ్ కుటుంబ సభ్యులకు స్వామివారి కంకణ ధారణ, పూలమాలలు, శాలువలు, శేష వస్త్రములతో ఘనంగా సత్కరించి, ఆశీర్వదించి ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు మరియు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# మహానంది మండలంలో వైభవంగా హనుమాన్ జయంతి వేడుకలు



**మహానంది మే 12 (నంది పత్రిక):-** మహానంది మండలంలో హనుమత్ జయంతి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు.వైశాఖ బహుళ దశమి, మంగళవారం హనుమజ్జయంతి సందర్భంగా శ్రీ మహానంది దేవస్థానంలోని శ్రీ అభయాంజనేయ స్వామి వారికి ఆలయ ఈవో ఎన్. శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో విశేష పూజలు నిర్వహించారు.ప్రత్యేక వడమాల వేసి,సింధూర అలంకారంతో నాగవల్లి దళపూజ, నీరాజన మంత్ర పుష్పాలు సమర్పించారు.అనంతరం భక్తులకు వడపప్పు పానకం ప్రసాద పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ మధు, దేవస్థానం అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.మరియు తిమ్మాపురం, అబ్బీపురం, తమ్మడపల్లె మండలంలోని ఆయా గ్రామాల్లో కొలువైన ఆంజనేయస్వామి ఆలయాల్లో భక్తులు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆంజనేయస్వామి వారికి అభిషేకార్చనలు ,ఆకుపూజ, వడమాల,హారతి పూజలు నిర్వహించారు.పలు అలయాల దగ్గర అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నారు.

# ఈవీఎంలు భద్రపరిచిన గోడౌన్లను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

**బీమవరం బ్యూరో చీఫ్ మే 12నంది పత్రిక** భీమవరం పట్టణం పీపీ రోడ్డులోగల ఏపీ స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ గోడౌన్లలో భద్రపరిచిన ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్లు (ఈవీఎంలు) ఉన్న స్ట్రాంగ్ రూమ్‌లను జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి చదలవాడ నాగరాణి సాధారణ తనిఖీలో భాగంగా మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా గోడౌన్లకు ఏర్పాటు చేసిన భద్రతా వ్యవస్థ, సీసీ కెమెరాల పర్యవేక్షణ, పోలీసు బందోబస్తు, అగ్నిమాపక భద్రతా ఏర్పాట్లు, స్ట్రాంగ్ రూమ్‌లకు అమర్చిన సీల్స్‌ను జిల్లా కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలించారు. ఈవీఎంల భద్రతకు సంబంధించి ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాలు పూర్తిస్థాయిలో అమలవుతున్నాయా అనే అంశాన్ని అధికారులతో సమీక్షించారు. గోడౌన్ పరిసర ప్రాంతాలలో అనుమతి లేని వ్యక్తులు ప్రవేశించకుండా కట్టుదిట్టమైన చర్యలు కొనసాగించాలని, విధుల్లో ఉన్న భద్రతా సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈవీఎంల భద్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా విధులు నిర్వహించాలని పోలీసు గార్డులకు సూచించారు. అనంతరం స్ట్రాంగ్ రూమ్ పర్యవేక్షణ రిజిస్టర్‌ను పరిశీలించి, తన సంతకాన్ని నమోదు చేశారు. ఈ సందర్భంగా గోడౌన్ నిర్వహణ, భద్రతా ఏర్పాట్లపై సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ తనిఖీలో జిల్లా రెవెన్యూ అధికారి బి.శివన్నారాయణ రెడ్డి, ఎన్నికల విభాగం ఇన్‌చార్జి సూపరింటెండెంట్ ఎం.సన్యాసి రావు, సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# పారిశ్రామిక, విద్య, గృహ నిర్మాణ రంగాలకు నిర్ణీత గడువులో రుణాలు మంజూరు చేయాలి

## జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

**బీమవరం బ్యూరో చీఫ్ మే 12నంది పత్రిక** జిల్లా సమగ్ర అభివృద్ధి మరియు ఆర్థిక పురోగతిలో భాగంగా పారిశ్రామిక, విద్య, గృహ నిర్మాణ, స్వయం ఉపాధి రంగాలకు సంబంధించిన రుణాలను నిర్ణీత గడువులోగా మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి బ్యాంకు అధికారులకు సూచించారు. మంగళవారం భీమవరం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ సమావేశ మందిరంలో ప్రత్యేక ఆహ్వానితులుగా రాజ్యసభ సభ్యులు పాకా వెంకట సత్యనారాయణ హాజరయ్యారు. జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ ఎ.నాగేంద్ర ప్రసాద్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజినల్ హెడ్.వీరభద్రరావు, ఆర్‌బిఐ ఏజీఎం సీజీ కిరణ్ కుమార్, జిల్లా అధికారులు, వివిధ బ్యాంకుల ప్రతినిధులు మరియు ప్రజాప్రతినిధులతో కలిసి జిల్లా స్థాయి సమీక్ష కమిటీ (డీఎల్ఆర్‌సీ) సమావేశాన్ని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి నిర్వహించారు. ఈ సమావేశంలో వ్యవసాయ రుణాలు, స్వయం ఉపాధి పథకాలు, మహిళా సంఘాల రుణాలు, విద్యా రుణాలు, అభివృద్ధి కార్యక్రమాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, బ్యాంకింగ్ సేవల విస్తరణ, ప్రజలకు అందుతున్న ఆర్థిక సహాయ కార్యక్రమాల పురోగతి తదితర అంశాలపై సమగ్రంగా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ జిల్లాలో రైతులు, మహిళలు, యువతకు బ్యాంకింగ్ సేవలు మరింత సులభతరంగా అందేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో బ్యాంకులు సంబంధిత శాఖలతో సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న రుణ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించి ప్రభుత్వ లక్ష్యాలను సాధించాలని పేర్కొన్నారు. ప్రజలకు పారదర్శకమైన, సమయపాలనతో కూడిన సేవలు అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. జిల్లాలో 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి పలు అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాల అమలు పురోగతిని జిల్లా కలెక్టర్ వివరించారు. స్వయం సహాయక సంఘాల బలోపేతానికి జిల్లాలో 2,208 సహాయక సంఘాలకు రూ.220.88 కోట్లు రుణాల మంజూరు లక్ష్యం కాగా, ఇప్పటివరకు 1,591 సంఘాలకు సుమారు రూ.254 కోట్ల రుణాలను మంజూరు చేయడం జరిగిందన్నారు. జిల్లాలోని పట్టణ ప్రాంతాల పరిధిలో చిరు వ్యాపారులకు పరిధిలో పీఎం స్వనిధి పథకం కింద 3,886 మందికి రుణాలు మంజూరు లక్ష్యం గాక దీనిలో 3,240 మంది లబ్ధిదారులకు సుమారు రూ.7 కోట్ల రుణాలు మంజూరుకు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. ఇంకా 646 మంది లబ్ధిదారులకు రుణాలు మంజూరు చేయాల్సి ఉందన్నారు. చిరు వ్యాపారులను పదేపదే బ్యాంకులకు తప్పకుండా పెద్ద ఎత్తున రుణాలను మంజూరు చేయాలని సూచించారు. స్టాండ్ అప్ ఇండియా పథకం కింద ఎస్సీ వర్గానికి చెందిన ఆరుగురు లబ్ధిదారులకు సుమారు రూ.1.11 కోట్ల రుణాలు, ఎస్టీ వర్గానికి చెందిన ఒక లబ్ధిదారునికి రూ.30 లక్షల రుణం మంజూరుకు ప్రగతిలో ఉన్నట్లు తెలిపారు. పీఎం ఈజీపీ ( పీఎం ఈజిపి ) పథకం కింద 318 దరఖాస్తులు సమర్పించగా, వాటిలో 120 దరఖాస్తులు బ్యాంకులు మంజూరు చేయబడ్డాయని తెలిపారు. ఇంకా 212 దరఖాస్తులు పరిశీలనలో ఉండగా, 76 దరఖాస్తులు తిరస్కరించడం జరిగిందని తెలిపారు. పెండింగ్ దరఖాస్తులను త్వరగా క్లియర్ చేయాలని ఆదేశించారు. వీవర్స్ ముద్ర పథకం కింద మార్జిన్ మనీ మంజూరుకు 177 దరఖాస్తులను యాప్ లో పొందుపరచగా, 65 లబ్ధిదారులకు 46 లక్షల రూపాయల మార్జిన్ మనీ మంజు చేయడం జరిగిందని, ఇంకా పెండింగ్ లో ఉన్న 78 దరఖాస్తులను వెంటనే పరిశీలించి మార్జిన్ మనీ వారం రోజుల్లోపుగా జమ అయ్యేలా బ్యాంక్ అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పీఎం విశ్వకర్మ పథకం కింద 8,614 దరఖాస్తులు రుణాలు మంజూరుకు పంపగా, వాటిలో 6,210 దరఖాస్తులు రుణాల మంజూరుకు సిద్ధంగా ఉన్నాయని, 2,404 దరఖాస్తులు ఇంకా పెండింగ్‌లో ఉన్నాయని పేర్కొన్నారు. పీఎం సూర్యఘర్ పథకం కింద 19,695 దరఖాస్తులు పీఎంఎస్‌జీ పోర్టల్‌లో నమోదు చేయబడ్డాయని తెలిపారు. వీటిలో 6,935 యూనిట్లు ఇప్పటికే స్థాపించబడగా, వాటి ద్వారా 22,088 కిలోవాట్ల విద్యుత్ ఉత్పత్తి అవుతోందన్నారు. అదనంగా 476 యూనిట్ల స్థాపన పెండింగ్‌లో ఉండగా, 104 యూనిట్ల ఏర్పాటు ప్రగతిలో ఉన్నట్లు తెలిపారు. విద్యా రుణాల మంజూరుకు విద్యాలక్ష్మి పోర్టల్ ద్వారా 1,097 మంది లబ్ధిదారులు దరఖాస్తు చేసుకోగా, సుమారు రూ.71 కోట్ల రుణాలు మంజూరు చేయడం జరిగిందన్నారు. మొత్తం 2,257 మంది విద్యార్థులకు సుమారు రూ.79 కోట్ల విద్యా రుణాలు అందజేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ వివరించారు. విద్యా రుణాల మంజూరు పై అన్ని ప్రభుత్వ ప్రైవేటు కళాశాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, అవసరమైన వారు విద్య రుణాలు పొందేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి బ్యాంకు ప్రతినిధి తమ బ్యాంకు ద్వారా మంజూరు చేసిన రుణాలు, పథకాల వారీగా లబ్ధిదారుల వివరాలు, పెండింగ్ దరఖాస్తుల వివరాలను ప్రతినెలా సమగ్ర నివేదిక రూపంలో సమర్పించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.



# 17 విడతలుగా 252 దరఖాస్తుల పరిష్కారం

### భూ సమస్యల పరిష్కారానికి సత్వర మార్గం చూపుతున్న రెవెన్యూ క్లినిక్స్
### ప్రజలు రెవెన్యూ క్లినిక్స్‌ను సద్వినియోగం చేసుకోవాలి
### జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



**భీమవరం బ్యూరో చీఫ్ మే 12నంది పత్రిక** రాష్ట్ర ప్రభుత్వం భూ సమస్యల పరిష్కారానికి ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రెవెన్యూ క్లినిక్స్ ఉత్తమ ఫలితాలను ఇస్తున్నాయని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. ప్రజలకు భూ సంబంధిత సమస్యలపై వేగవంతమైన, పారదర్శకమైన పరిష్కారం అందించేందుకు ప్రతి సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థతో పాటు సమాంతరంగా రెవెన్యూ క్లినిక్స్ నిర్వహిస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు. 2025 డిసెంబర్ 29న ప్రారంభమైన రెవెన్యూ క్లినిక్స్ కార్యక్రమం ద్వారా 2026 మే 11 వరకు మొత్తం 17 విడతలుగా క్లినిక్స్ నిర్వహించబడినట్లు కలెక్టర్ వివరించారు. జిల్లావ్యాప్తంగా ఈ కాలంలో మొత్తం 653 దరఖాస్తులు అందగా, అందులో 252 దరఖాస్తులను పరిష్కరించడం జరిగిందని తెలిపారు. అలాగే 121 దరఖాస్తులను నిబంధనల ప్రకారం తిరస్కరించగా, ఇంకా 280 దరఖాస్తులు వివిధ దశలలో పరిశీలనలో ఉన్నాయని పేర్కొన్నారు. డివిజన్ల వారీగా పరిశీలిస్తే భీమవరం డివిజన్ పరిధిలోని ఏడు మండలాల నుండి 281 దరఖాస్తులు అందగా, వాటిలో 103 దరఖాస్తులను పరిష్కరించడం జరిగిందని, 48 దరఖాస్తులను తిరస్కరించామని, ఇంకా 130 దరఖాస్తులు పరిష్కార దశలో ఉన్నాయని తెలిపారు. నరసాపురం డివిజన్ పరిధిలోని ఎనిమిది మండలాల నుండి 246 దరఖాస్తులు అందగా, 99 దరఖాస్తులను పరిష్కరించామని, 48 దరఖాస్తులను తిరస్కరించామని, ఇంకా 99 దరఖాస్తులు పరిశీలనలో ఉన్నాయని పేర్కొన్నారు.

తాడేపల్లిగూడెం డివిజన్ పరిధిలోని ఐదు మండలాల నుండి 126 దరఖాస్తులు అందగా, 50 దరఖాస్తులను పరిష్కరించడం జరిగిందని, 25 దరఖాస్తులను తిరస్కరించామని, ఇంకా 51 దరఖాస్తులు పరిష్కార దశలో ఉన్నాయని తెలిపారు. పరిష్కారానికి మిగిలిన దరఖాస్తులన్నీ వివిధ స్థాయిలలో పరిశీలనలో ఉన్నాయని, వాటిని నిర్ణీత గడువులోగా పరిష్కరించేందుకు సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి సారిస్తున్నారని కలెక్టర్ తెలిపారు. ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులపై ఎటువంటి వివాదాలు తలెత్తకుండా, పూర్తి స్థాయిలో వాస్తవాలను పరిశీలించి సమస్యలను పరిష్కరించడం జరుగుతోందన్నారు. రెవెన్యూ క్లినిక్స్ ద్వారా భూ సమస్యలకు సమర్థవంతమైన పరిష్కారం లభిస్తున్నందున ప్రజలు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి విజ్ఞప్తి చేశారు.

# నేషనల్ ఓవర్సీస్ స్కాలర్షిప్ పథకానికి దరఖాస్తుల ఆహ్వానం

### జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



**భీమవరం బ్యూరో చీఫ్ మే 12నంది పత్రిక** భారత ప్రభుత్వం సామాజిక న్యాయం మరియు సాధికారత మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో, వెనుకబడిన వర్గాల విద్యా సాధికారత మరియు సామాజిక–ఆర్థిక అభివృద్ధి లక్ష్యంగా ("నేషనల్ ఓవర్సీస్ స్కాలర్షిప్ ) ఎన్ ఓ ఎస్ )" పథకం అమలు చేయబడుతున్నదని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. ఈ పథకం ద్వారా షెడ్యూల్డ్ కులాలు (ఎస్ సి ), డీ–నోటిఫైడ్, నోమాడిక్ మరియు సెమీ–నోమాడిక్ తెగలు, భూమిలేని వ్యవసాయ కార్మికులు మరియు సంప్రదాయ వృత్తిదారుల వర్గాలకు చెందిన అర్హత కలిగిన తక్కువ ఆదాయ కుటుంబాల విద్యార్థులకు విదేశాలలోని క్యూ.ఎస్ (క్యూ ఎస్ ) వరల్డ్ యూనివర్సిటీ ర్యాంకింగ్స్‌లో టాప్–500లో ఉన్న విశ్వవిద్యాలయాలలో మాస్టర్స్ మరియు పీహెచ్.డి కోర్సులు అభ్యసించుటకు ఆర్థిక సహాయం అందించబడుతుందని పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం ఈ పథకం కింద 125 కొత్త స్కాలర్షిప్లు మంజూరు చేయబడతాయని, ప్రతి రాష్ట్రం/కేంద్ర పాలిత ప్రాంతానికి మొత్తం సీట్లలో గరిష్టంగా 10 శాతం వరకు కేటాయింపు ఉంటుందని తెలిపారు. 2026–27 విద్యా సంవత్సరానికి సంబంధించిన మొదటి విడత ఎంపిక కోసం ఆన్లైన్ దరఖాస్తుల స్వీకరణకు నేషనల్ ఓవర్సీస్ స్కాలర్షిప్ పోర్టల్ 02–06–2026 వరకు అందుబాటులో ఉంటుందని వెల్లడించారు. ఇప్పటికే దరఖాస్తు సమర్పించిన అభ్యర్థులు అవసరమైతే తమ దరఖాస్తుల్లో సవరణలు/ఎడిటింగ్ చేసుకునేందుకు 04–06–2026 నుండి 07–06–2026 వరకు అవకాశం కల్పించబడినదని తెలిపారు. అర్హత గల విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని అధికారిక ఎన్ ఓ ఎస్ పోర్టల్ ద్వారా ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవలసిందిగా కోరారు. పథకానికి సంబంధించిన పూర్తి మార్గదర్శకాలు, అర్హత నిబంధనలు, అవసరమైన ధ్రువపత్రాలు, ఆదాయ ప్రమాణాలు, ఎంపిక విధానం తదితర వివరాలు అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. అర్హులైన విద్యార్థులు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకునేలా సంబంధిత అధికారులు విస్తృత ప్రచారం కల్పించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

# ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి





### డిఆర్ఓ బి.శివన్నారాయణ రెడ్డి

**భీమవరం బ్యూరో చీఫ్ మే 12నంది పత్రిక** ఇంటర్మీడియట్ పబ్లిక్ అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షలను ప్రశాంత వాతావరణంలో, పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా రెవెన్యూ అధికారి బి.శివన్నారాయణ రెడ్డి తెలిపారు. కలెక్టరేట్‌లోని జిల్లా రెవెన్యూ అధికారి ఛాంబర్‌లో ఇంటర్మీడియట్ పబ్లిక్ అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షల నిర్వహణ ఏర్పాట్లపై మంగళవారం సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ బి.శివన్నారాయణ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 41 పరీక్షా కేంద్రాల్లో జనరల్ మరియు ఒకేషనల్ కోర్సులకు సంబంధించిన 22,061 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నట్లు తెలిపారు. ఇంటర్మీడియట్ పబ్లిక్ అడ్వాన్స్ సప్లమెంటరీ థియరీ పరీక్షలు మే 21,2026 నుండి జూన్ 4,2026 వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. మొదటి సంవత్సరం పరీక్షలు ప్రతిరోజూ ఉదయం 9.00 గంటల నుండి మధ్యాహ్నం 12.00 గంటల వరకు, ద్వితీయ సంవత్సరం పరీక్షలు మధ్యాహ్నం 2.30 గంటల నుండి సాయంత్రం 5.30 గంటల వరకు జరుగుతాయని వెల్లడించారు. అలాగే, ఎథిక్స్ అండ్ హ్యూమన్ వాల్యూస్ పరీక్ష జూన్ 5న ఉదయం 10.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంటల వరకు, ఎన్విరాన్మెంటల్ ఎడ్యుకేషన్ పరీక్ష జూన్ 6న అదే సమయాల్లో నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రాక్టికల్ పరీక్షలు జూన్ 7 నుండి జూన్ 11 వరకు రెండు విడతల్లో జరుగుతాయని పేర్కొన్నారు. ఉదయం 9.00 గంటల నుండి మధ్యాహ్నం 12.00 గంటల వరకు మొదటి సెషన్, మధ్యాహ్నం 2.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు రెండో సెషన్ నిర్వహించనున్నట్లు చెప్పారు. పరీక్షల నిర్వహణలో ఎటువంటి లోపాలు తలెత్తకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ముఖ్యంగా మాస్ కాపీయింగ్, ప్రశ్నాపత్రాల లీకేజీ వంటి ఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన పర్యవేక్షణ చేపట్టాలని ఆదేశించారు. పరీక్షలు జరిగే రోజుల్లో పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లో సెక్షన్ 144 అమలు చేసి భద్రతా ఏర్పాట్లు పటిష్టం చేయాలని పోలీసు శాఖ అధికారులకు సూచించారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగకుండా చూడాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు త్రాగునీరు, మరుగుదొడ్లు వంటి మౌలిక వసతులు అందుబాటులో ఉండేలా చూడాలని తెలిపారు. అలాగే ఉదయం, సాయంత్ర వేళల్లో విద్యార్థుల రాకపోకలకు అనుగుణంగా ఆర్టీసీ బస్సులు నడిపేలా చర్యలు తీసుకోవాలని రవాణా శాఖ అధికారులను కోరారు. పరీక్షా కేంద్రాల సమీపంలో జిరాక్స్ కేంద్రాలు పనిచేయకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి పరీక్షా కేంద్రం వద్ద మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసి వైద్య సిబ్బంది, అవసరమైన మందులు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు సిద్ధంగా ఉంచాలని వైద్య శాఖ అధికారులకు ఆదేశించారు. పరీక్షలు సజావుగా, ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని డిఆర్ఓ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి జి.ప్రభాకర్ రావు, జిల్లా విద్యాశాఖ అధికారి ఇ.నారాయణ, కమిటీ సభ్యులు కె.వి.రామారావు, వి.కె.మల్లేశ్వరరావు, బి.నారాయణరావు, పోలీసు, రవాణా, విద్యుత్, పోస్టల్ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# దెందులూరు నియోజకవర్గంలో మిన్నంటిన హనుమాన్ జయంతి సంబరాలు:

**పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించిన దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్**

**- లిఅప్పన్నవీడు శ్రీ అభయాంజనేయ స్వామి వారిని దర్శించుకున్న ఎమ్మెల్యే**

**- నాయుడుగూడెం, చాటపర్రు గ్రామాల్లో వేడుకల్లో సైతం పాల్గొన్న ఎమ్మెల్యే చింతమనేని...**

**- నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని స్వామివారికి ప్రార్థన**



**దెందులూరుబ్యూరో చీఫ్ , మే 12: నంది పత్రిక** హనుమత్ నామస్మరణతో దెందులూరు నియోజకవర్గం మారుమోగింది. వైశాఖ బహుళ దశమి హనుమాన్ జయంతి పర్వదినాన్ని పురస్కరించుకుని నియోజకవర్గవ్యాప్తంగా వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ వివిధ గ్రామాల్లో పర్యటించి, శ్రీ ఆంజనేయ స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

**అప్పన్నవీడులో ఆధ్యాత్మిక శోభ:** దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ముందుగా పెదపాడు మండలం అప్పన్నవీడు (హనుమాన్ జంక్షన్) లోని ప్రముఖ శ్రీ అభయాంజనేయ స్వామి వారి ఆలయాన్ని దర్శించుకున్నారు. నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని, పాడిపంటలతో గ్రామాలు సుభిక్షంగా విరాజిల్లాలని కాంక్షిస్తూ స్వామివారికి జరిగిన ప్రత్యేక అభిషేక క్రతువుల్లో పాల్గొన్నారు.

**నాయుడుగూడెం, చాటపర్రు పర్యటన:** అనంతరం పెదపాడు మండలం నాయుడుగూడెంలోని శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆలయంలో మరియు ఏలూరు రూరల్ మండలం చాటపర్రు గ్రామంలో జరిగిన హనుమాన్ జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ గారు పాల్గొన్నారు. స్వామివారిని దర్శించుకుని హారతి ఇచ్చారు. భక్తుల కోర్కెలు తీర్చి, ధైర్యాన్ని విజయాన్ని అందించే శ్రీ ఆంజనేయ స్వామి ఆశీస్సులు మనందరిపై ఉండాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు. ఆయా ఆలయాలకు విచ్చేసిన ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ కు ఆలయ కమిటీ నిర్వాహకులు, స్థానిక కూటమి నాయకులు మరియు గ్రామస్తులు ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికారు. పుష్పగుచ్ఛాలు అందించి శాలువాలతో ఘనంగా సత్కరించారు. పూజా కార్యక్రమాల అనంతరం అర్చకులు వేద ఆశీర్వచనం అందించి, స్వామివారి తీర్థ ప్రసాదాలు మరియు జ్ఞాపికలను అందజేశారు. ఈ వేడుకల్లో ఆలయ కమిటీ సభ్యులు, కూటమి ముఖ్య నాయకులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



# నూతన ఆవిష్కరణలతో వైఎస్ఆర్ కడప జిల్లా రాష్ట్రానికి స్ఫూర్తినిస్తోంది..!

### రాష్ట్ర పరిశ్రమలు & వాణిజ్యం (గనులు) కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా
### స్వర్ణ ఆంధ్ర విజన్-2047 లక్ష్య సాధన దిశగా అడుగులేదుతున్నాం..!
### జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి

**కడప, బ్యూరో చీఫ్ మే 12 :నంది పత్రిక** పరిశ్రమలు, మౌలిక వసతులు, రోడ్లు, ఐటీ, టూరిజం, ఎడ్యుకేషన్, పెట్టుబడులు వంటి అంశాలతో పాటు వినూత్న ఆవిష్కరణలతో వైఎస్ఆర్ కడప జిల్లా రాష్ట్రానికి స్ఫూర్తినిస్తోందని రాష్ట్ర పరిశ్రమలు & వాణిజ్యం (గనులు) కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా పేర్కొన్నారు. స్వర్ణ ఆంధ్ర ఏ 2047 విజన్‌కు అనుగుణంగా వైఎస్సార్ కడప జిల్లాను అన్ని రంగాల్లో వేగంగా అభివృద్ధి దిశగా తీసుకెళ్తున్నామని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి రాష్ట్ర ప్రత్యేక ముఖ్య కార్యదర్శికి వివరించారు. మంగళవారం మధ్యాహ్నం కలెక్టరేట్ లోని బోర్డు మీటింగ్ హాలులో.. రాష్ట్ర పరిశ్రమలు & వాణిజ్యం (గనులు) కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా.. జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి, జేసీ డా. నిధి మీనా, డీఎఫ్ఓ వినీత్ కుమార్, కెఎంసీ కమిషనర్ హెచ్.ఎస్. భావన లతో కలిసి ఎజు= (తిరుపతి ఎకానమీ రీజన్) అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా వైఎస్ఆర్ కడప జిల్లాలోని ప్రధాన ప్రాజెక్టులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర పరిశ్రమలు & వాణిజ్యం (గనులు) కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా మాట్లాడుతూ... జిల్లాలోని అత్యంత ప్రాధాన్యతతో కూడిన భారీ పరిశ్రమలు, సహజ వనరులు జిల్లా ఆర్థిక పురోభివృద్ధికి దోహదపడుతున్నాయన్నారు. ఇక్కడ ఎనర్జీ పవర్ ప్రాజెక్టుల స్థాపనకు విస్తృత అవకాశాలు ఉన్నాయన్నారు. అలాగే.. విస్తారమైన అడవులు.. పర్యావరణ సహిత ఎకో టూరిజం, ఆధ్యాత్మిక టూరిజం, పరిశ్రమల అభివృద్ధి, విస్తృతికి వైఎస్ఆర్ కడప జిల్లాలో అపారమైన అవకాశాలు మెండుగా ఉన్నాయన్నారు. స్థానికంగా ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవడంలో జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ ప్రశంసనీయం అన్నారు. సెంట్రలైజ్డ్ స్మార్ట్ కిచెన్స్, స్టార్టప్ కడప ఇంట్రప్రెన్యూర్ సెంటర్ వంటి ఆవిష్కరణలు జిల్లాకు అత్యుత్తమ గుర్తింపునిస్తున్నాయన్నారు. వినూత్న ఆవిష్కరణలకు వైఎస్ఆర్ కడప జిల్లా రాష్ట్రానికి ఆదర్శ వంతంగా నిలిచిందని.. జిల్లా కలెక్టర్ ఆలోచనలకు, ఆశయాలకు అనుగుణంగా.. అన్ని శాఖల అధికారుల సమన్వయ సహకారాలు అభినందనీయం అన్నారు. జిల్లాలో అందుబాటులో ఉన్న ఖనిజ వనరులు, ఖనిజ పరిశ్రమలకు సంబంధించిన సంపూర్ణ మ్యాపును తయారు చేయాలన్నారు. దాని ఆధారంగా భవిష్యత్తులో మినరల్స్ అనుబంధ పరిశ్రమలను అభివృద్ధి చేయడానికి అవకాశాలు అందుతాయన్నారు. అంతకుముందు జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి.. జిల్లాలో జరుగుతున్న ప్రత్యేక ప్రాజెక్టులు, పెట్టుబడులు, పారిశ్రామిక వృద్ధి, మౌలిక వసతుల అభివృద్ధి, వ్యవసాయ పురోగతి తదితర అంశాలపై సమగ్ర పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌ను రాష్ట్ర కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనాకు సమర్పించారు.జిల్లా భౌగోళిక విస్తీర్ణం 12,507 చదరపు కిలోమీటర్లు కాగా, 40 మండలాలు, 5 రెవెన్యూ డివిజన్లు, 22.61 లక్షల జనాభాతో రాష్ట్రంలో కీలక స్థానంలో ఉందని తెలిపారు. ప్రస్తుతం జిల్లాలో స్థూల జిల్లా దేశీయోత్పత్తి (+ణఇూ) రూ.79,627 కోట్లకు చేరగా, 2047 నాటికి రూ.13.26 లక్షల కోట్ల ఆర్థిక వ్యవస్థగా రూపుదిద్దే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని వెల్లడించారు. వ్యవసాయం, ఉద్యానవనం, పరిశ్రమలు, సేవారంగాలు సమన్వయంతో జిల్లా ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతోందన్నారు. ముఖ్యంగా ఉద్యానవన రంగం వ్యవసాయ రంగ జివిఎలో 57.9 శాతం వాటా కలిగి ఉండటం విశేషమని చెప్పారు. అరటి, బత్తాయి, మామిడి పంటల ఎగుమతులను ప్రోత్సహిస్తూ ప్రాసెసింగ్ యూనిట్లు, కోల్డ్ స్టోరేజీలు, మార్కెట్ లింకేజీలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో భారీ స్థాయిలో పునరుత్పాదక శక్తి ప్రాజెక్టులు అమలవుతున్నాయని, ప్రస్తుతం 5,815 మెగావాట్ల సామర్థ్యంతో సౌర విద్యుత్ ప్రాజెక్టులు, 471 మెగావాట్ల విండ్ పవర్ ప్రాజెక్టులు కొనసాగుతున్నాయని చెప్పారు. ఈ రహదారులు కృష్ణపట్నం పోర్ట్, చెన్నై, బెంగళూరు, విజయవాడ, విశాఖపట్నం నగరాలతో జిల్లాకు మెరుగైన అనుసంధానాన్ని కల్పిస్తాయని చెప్పారు.కొప్పర్తి మెగా ఇండస్ట్రియల్ పార్క్‌ను రాష్ట్రంలోనే అతిపెద్ద పారిశ్రామిక కేంద్రంగా అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. 6,739 ఎకరాల్లో అభివృద్ధి చెందుతున్న ఈ పార్క్‌లో ఎలక్ట్రానిక్స్, తయారీ, ఎంఎస్ఎంఈలు, భారీ పరిశ్రమలకు అవసరమైన అన్ని వసతులు కల్పిస్తున్నామని చెప్పారు. ఇప్పటికే వేల కోట్ల పెట్టుబడులు ఆకర్షించగా, లక్షలాది ఉద్యోగ అవకాశాలకు దారి తీస్తోందన్నారు. జిల్లాలో సిమెంట్ పరిశ్రమ బలంగా ఎదుగుతోందని, ప్రస్తుతం 16 మిలియన్ టన్నుల వార్షిక ఉత్పత్తి సామర్థ్యంతో పెద్ద సిమెంట్ యూనిట్లు పనిచేస్తుండగా, మరిన్ని విస్తరణ ప్రాజెక్టులు ప్రతిపాదిత దశలో ఉన్నాయని పేర్కొన్నారు. స్టీల్ ప్లాంట్, ట్రాన్స్‌ఫార్మర్ తయారీ, గార్మెంట్స్, టెక్స్‌టైల్ రంగాల్లో కూడా భారీ పెట్టుబడులు వస్తున్నాయని తెలిపారు. "స్టార్ట్–అప్ కడప" ద్వారా యువతకు ఉపాధి, ఆవిష్కరణలకు ప్రోత్సాహం అందిస్తున్నామని కలెక్టర్ వివరించారు. 30 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఏర్పాటు చేస్తున్న ఈ కేంద్రం ద్వారా 250 మందికి పైగా స్టార్టప్‌లకు మెంటారింగ్, కో–వర్కింగ్, శిక్షణా సదుపాయాలు అందించనున్నట్లు తెలిపారు.ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందించేందుకు "స్మార్ట్ కిచెన్" మోడల్‌ను అమలు చేస్తున్నామని, ఇప్పటికే 39 లక్షలకు పైగా భోజనాలను సరఫరా చేశామని వెల్లడించారు. ఈ మోడల్‌ను జిల్లా వ్యాప్తంగా విస్తరించనున్నట్లు తెలిపారు.పర్యాటక రంగంలో గండికోటను జాతీయ స్థాయి పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తున్నామని, ఈకో రిసార్ట్స్, కనెక్టివిటీ, పర్యాటక మౌలిక వసతుల అభివృద్ధికి చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు.అలాగే మే 22 నుంచి 24 వరకు కడపలో "రైతు పండుగ అగ్రి ఇన్నోవేషన్ & హార్టికల్చర్ ఎక్స్‌పో 2026" నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆధునిక వ్యవసాయ సాంకేతికతలు, డ్రోన్ స్ప్రేయింగ్, స్మార్ట్ ఇరిగేషన్, మార్కెట్ లింకేజీలు, ఎగుమతులు, విలువ ఆధారిత ఉత్పత్తులపై రైతులకు అవగాహన కల్పించనున్నట్లు చెప్పారు.జిల్లాలో పారదర్శక, సాంకేతిక ఆధారిత, ప్రజా కేంద్రిత పరిపాలనకు ప్రాధాన్యత ఇస్తూ "ఇన్వెస్ట్ కడప" వంటి ప్రత్యేక పెట్టుబడి ప్రోత్సాహక కార్యక్రమాలను అమలు చేస్తున్నామని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి రాష్ట్ర ప్రత్యేక ముఖ్య కార్యదర్శికి వివరించారు. ఈ సమావేశంలో సిపిఓ హజరతయ్య, స్టెప్ సీఈఓ జోయల్ విజయకుమార్, డిఆర్డిఏ పిడి రాజ్యలక్ష్మి, పీఆర్ ఎస్ఈ మద్దన్న, ఇండస్ట్రీస్ జీఎం చాంద్ బాషా, ఏపిఐఐసి జెడ్ఎం శ్రీనివాస మూర్తి, హౌసింగ్ పీడి రాజరత్నం, ఏపీఎస్పీడిసిఎల్ ఎస్ఈ శ్రీనివాసులు, అదనపు డిఏవో అశోక్ రెడ్డి, ఉద్యాన శాఖ అధికారి రవిచంద్ర బాబు, ఎల్డిఎం జనార్దనం, నాబార్డు డిడిఎం విజయ్ విహారి, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ ఏడుకొండలు, మైన్స్ అధికారులు, సంబంధిత ఇంజినీరింగ్ అధికారులు, యాంగ్ ప్రొఫెషనల్స్ తదితరులు పాల్గొన్నారు.



# యాగంటి ఆలయ సమీపంలో ఆటో బోల్తా

### మహిళ మృతి..
### మరో ముగ్గురికి గాయాలు

**బనగానపల్లె మే 12నందిపత్రిక** యాగంటి ఆలయ సమీపంలోని సదానంద ఆశ్రమం సమీపంలోని మలుపు వద్ద ఆటో బోల్తా పడడంతో జ్ఞానేశ్వరమ్మ అనే మహిళ మృతి చెందాగా మరో ముగ్గురు గాయపడినట్లు పట్టణ సి ఐ ప్రవీణ్ కుమార్ తెలిపారు. కడప జిల్లాకు చెందిన వీరు దైవదర్శనం అనంతరం బనగానపల్లె కు వస్తుండగా మలుపు వద్ద ఆటో బోల్తా పడి జ్ఞానేశ్వరమ్మ మీద ఆటో పడడంతో ఆమె తీవ్రంగా గాయపడి మృతి చెందాగా ప్రక్కన కూర్చున్న మరో ఇద్దరు మహిళలకు ఆటో డ్రైవర్ గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని తెలిపారు. సంఘటన పై కేసు నమోదు చేసినట్లు సి ఐ వెల్లడించారు.

నంది పత్రిక
బుధవారం 13 - 05 -2026

## లింగమయ్య స్వామికి కాటంరెడ్డి విశేష పూజలు:

### అతిథులు సంపూర్ణ ఆతిథ్యం : కిక్కిరిసిన కాటంరెడ్డి నివాసం:



**శిరివెళ్ల :- (నంది పత్రిక) :** సిరివెళ్ల మండల పరిధిలోని బోయలకుంట్ల గ్రామంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి డైరెక్టర్ కాటంరెడ్డి శ్రీకాంత్ రెడ్డి సతీమణి సొసైటీ చైర్మన్ కాటంరెడ్డి అరుణమ్మ దంపతులు కుటుంబ సభ్యులు లింగమయ్య స్వామికి విశేష పూజలు నిర్వహించారు. గ్రామంలోని లింగమయ్య స్వామికి పూజా కార్యక్రమాలతో పాటు విందు కార్యక్రమము కాటంరెడ్డి శ్రీకాంత్ రెడ్డి గారు ఏర్పాటు చేయడంతో అతిథులు నివాసంతో పాటు సమీపంలోని పరిసరాలు వీధులు అతిథులతో జన సందోహంగా మారాయి. వేలాదిగా హాజరైన అభిమానులు అతిథులకు వెజ్ నాన్ వెజ్ వంటలతో డైరెక్టర్ కాటంరెడ్డి శ్రీకాంత్ రెడ్డి సంపూర్ణ ఆతిథ్యం కల్పించారు. మధ్యాహ్నం 12 నుండి రాత్రి 10 వరకు ఒకవైపు వంటలు కొనసాగుతుండగా మరోవైపు అతిథులు విందు ఆరగించడం జరిగింది వేలాదిగా హాజరైన అభిమానులు అతిథులతో కాటంరెడ్డి శ్రీకాంత్ రెడ్డి గారి నివాసం కిక్కిరిసిపోవడంతో ట్రాఫిక్ అంతరాయం ఏర్పడకుండా శిరివెళ్ల పోలీసులు తగిన చర్యలు చేపట్టారు.

## వెంకటాపురంలో వైభవంగా నెట్టికంటి అభయాంజనేయ స్వామి శోభయాత్ర



**శిరివెళ్ల (నంది పత్రిక):** సిరివెళ్ల మండల పరిధిలోని వెంకటాపురం గ్రామంలో వెలసినటువంటి నెట్టికంటి అభయాంజనేయ స్వామి శోభయాత్ర అత్యంత వైభవోపేతంగా జరిగింది. గత మూడు రోజుల నుండి జరుగుతున్నటువంటి హనుమాన్ జయంతి వేడుకలు విశేష పూజా కార్యక్రమాలు హోమాలు నిర్వహిస్తూ వచ్చిన ఆలయ నిర్వహకులు మంగళవారం హనుమాన్ జయంతిని పురస్కరించుకొని గ్రామంలోని పురవీధుల గుండా శోభయాత్ర నిర్వహించారు.స్వామి వారి శోభయాత్ర జై జై హనుమ జై శ్రీరామ్ అంటూ భక్త జన సందోహంగా మారింది. గత మూడు రోజులుగా స్వామి వారిని దర్శించుకున్న ప్రతి ఒక్కరికి శ్రీ నెట్టికంటి అభయాంజనేయ స్వామి ఆలయం తరుపున ఉచిత అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

## హనుమాన్ శోభాయాత్రకు జిల్లా వ్యాప్తంగా పటిష్ట బందోబస్తు.....

### కమాండ్ కంట్రోల్ రూమ్ నుండి పర్యవేక్షిస్తున్న ఎస్పీ సునీల్ షోరాణ్.




**నంద్యాల క్రైం, మే12(నంది పత్రిక):-** నంద్యాల జిల్లా వ్యాప్తంగా నిర్వహించబడుతున్న హనుమాన్ శోభాయాత్రల సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా జిల్లా పోలీస్ యంత్రాంగం అత్యంత పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టింది. జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ స్వయంగా క్షేత్రస్థాయి పరిస్థితులను సమీక్షిస్తూ, భద్రతా చర్యలను పర్యవేక్షిస్తున్నారు. నంద్యాల పట్టణ కేంద్రంలో జరుగుతున్న హనుమాన్ శోభాయాత్ర సాగుతున్న తీరును కమాండ్ కంట్రోల్ రూమ్ నుండి ఎస్పీ సునీల్ షోరాణ్ నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. ముఖ్యమైన జంక్షన్లలో ఏర్పాటు చేసిన సీసీటీవీ కెమెరాలు, డ్రోన్ల ద్వారా ఊరేగింపును ఎప్పటికప్పుడు గమనిస్తూ గ్రౌండ్ లెవల్ అధికారులకు సూచనలు జారీ చేస్తున్నారు. నంద్యాల టౌన్ నందు శోభాయాత్ర సాగే మార్గాల్లో సామాన్య ప్రజలకు ఇబ్బంది కలగకుండా ఎక్కడికక్కడ ట్రాఫిక్ మళ్లింపు చర్యలు చేపట్టారు. వాహనదారులు పోలీసులకు సహకరించి పోలీసులు నిర్దేశించిన మార్గంలో వెళ్లడం జరిగిందన్నారు. జిల్లా అంతటా మత సామరస్యాన్ని కాపాడుతూ, ఉత్సాహంగా శోభాయాత్ర నిర్వహించడం జరిగిందన్నారు."ప్రజలు ప్రశాంత వాతావరణంలో హనుమాన్ శోభాయాత్రను జరుపుకున్నారని. ప్రతి అడుగులోనూ పోలీసు నిఘా ఉంటుంది. ప్రజల భద్రతే మా ప్రథమ ప్రాధాన్యత."అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత పోలీస్ అధికారులతో పాటు సివిల్ పోలీసులు ఏఆర్ బలగాలు, స్పెషల్ పార్టీ పోలీసులు బందోబస్తులో పాల్గొంటున్నారు.



## బెర్ముడా తీరంలో గులాబీ రంగు ఇసుక మిస్టరీ వీడింది!

గులాబీ రంగు ఇసుక తిన్నెలు, స్ఫటికంలాంటి స్వచ్ఛమైన నీటితో అందమైన సముద్ర తీరప్రాంతానికి బెర్ముడా ప్రసిద్ధి. కానీ, ఈ అందాల వెనుక భూమి ఆవిర్భావానికి సంబంధించిన ఓ లోతైన రహస్యం దాగి ఉందని శాస్త్రవేత్తలు కనుగొన్నారు. ఈ ఆవిష్కరణ భూమి అంతర్భాగంపై ఉన్న పాత సిద్ధాంతాలను సవాలు చేస్తోంది.

ఇప్పటివరకు బెర్ముడా ద్వీపం, హవాయ్ లాగా భూమి మాంటిల్ నుంచి పైకి వచ్చే వేడి లావాతో (హాట్‌స్పాట్) ఏర్పడిందని భావించారు. కానీ, అక్కడి రాళ్లపై జరిపిన రసాయనిక విశ్లేషణలో ఆశ్చర్యకరమైన విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఈ రాళ్లలోని రసాయనాలు సాధారణ అగ్నిపర్వత ద్వీపాల కంటే భిన్నంగా ఉన్నాయి.

# తిరుపతి తాతయ్య గుంట గంగమ్మ తల్లిని దర్శించుకున్న జిల్లా కలెక్టర్





### భక్తులకు మంచి దర్శన భాగ్యం కల్పించేల ఏర్పాట్లు : జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్

**తిరుపతి, బ్యూరో చీఫ్ మే 12 నంది పత్రిక** తిరుపతి తాతయ్య గుంట గంగమ్మ తల్లి నీ దర్శించుకున్న జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ ఆలయ పూజారి శాస్త్రోక్తంగా పూజలు చేసి అమ్మవారి హారతి, తీర్థ ప్రసాదాలు జిల్లా కలెక్టర్ కు అందజేశారు. మంగళవారం రాత్రి తిరుపతి తాతయ్యగుంట గంగమ్మ తల్లి దర్శనం చేసుకొన్న అనంతరం ఆలయం వద్ద ఏర్పాట్లు ను, కమాండ్ కంట్రోల్ రూమ్ ను మున్సిపల్ ఇంచార్జి కమిషనర్ శారదా దేవి, తాతయ్య గుంట గంగమ్మ ఆలయ చైర్మన్ నైనార్ మహేష్ యాదవ్ లతో కలిసి పరిశీలించిన జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. భక్తులకు మంచి దర్శన భాగ్యం కల్పించేల ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వ లాంఛనాలతో ప్రతి సంవత్సరం మున్సిపల్ కార్పొరేషన్, తుడా, టీటీడీ వారి సహకారంతో ప్రతి సంవత్సరం జాతరను ప్రతి ఏడాది జిల్లాలో వైభవంగా తిరుపతి తాతయ్యగుంట గంగమ్మ జాతరను జరుపుకోవడం జరుగుతుందని తెలిపారు. గంగమ్మ జాతర ఏర్పాట్ల పై నెల రోజుల నుంచి జిల్లా స్థాయిలో ప్రజా ప్రతినిధులతో కలిసి సమీక్ష నిర్వహించడం జరిగిందని తెలిపారు. గంగమ్మ జాతర సందర్భంగా ప్రత్యేక ఉత్సవ కమిటీని కూడా ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. గంగమ్మ జాతరకు సంబంధించిన అన్ని ఏర్పాట్లను మునిసిపల్ ఇంచార్జి కమిషనర్, తాతయ్య గుంట గంగమ్మ ఆలయసిబ్బంది, పర్యవేక్షించుకుంటున్నారని, జాతరకు వచ్చిన భక్తులతో ఏర్పాట్లు కు సంబంధించిన అభిప్రాయం కూడా తీసుకోవడం జరిగిందని వారు ఏర్పాట్లు చక్కగా ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు అని అన్నారు. ప్రత్యేకమైనటువంటి బందోబస్తు, కమాండ్ కంట్రోల్ రూమ్ కూడా ఏర్పాటు చేస్తూ ఎక్కడ కూడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రత్యేక చర్యలు చేపట్టామని తెలిపారు. ఎండలు ఎక్కువగా ఉన్నందువలన భక్తులకు త్రాగునీరు, మజ్జిగ వంటి సదుపాయాలను దేవాదాయ శాఖ వారు ఏర్పాటు చేశారని తెలిపారు. గంగమ్మ తల్లిని దర్శించుకుని ఆశీస్సులు పొందడం ఎంతో సంతోషంగా ఉందని ప్రజలందరిపై అమ్మవారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని కోరుకున్నానని అన్నారు. కలెక్టర్ తో పాటు ఆలయ ఈవో జయ కుమార్, దేవాదాయ శాఖ అధికారులు రామకృష్ణారెడ్డి, రామకృష్ణా, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## గొల్లవాణిగుంట బండ్ శుభ్రంగా ఉంచండి.

### ఇంచార్జి కమిషనర్ శారదా దేవి.



**తిరుపతి బ్యూరో చీఫ్ మే 12నంది పత్రిక** ప్రజలకు ఆహ్లాదం, ఆరోగ్యం అందిస్తున్న గొల్లవాణిగుంట వాకింగ్ ట్రాక్, బండ్ ను శుభ్రంగా ఉంచాలని నగరపాలక సంస్థ ఇంచార్జి కమిషనర్ శారదా దేవి అధికారులను ఆదేశించారు. మంగళవారం ఉదయం ఇంజినీరింగ్, ఆరోగ్య శాఖ అధికారులతో కలసి గొల్లవాణిగుంట, రేణిగుంట రోడ్డు, సాయి విష్ణు లేఔట్ తదితర ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులతో పాటు అభివృద్ధి పనులను ఇంచార్జి కమిషనర్ పరిశీలించారు. స్థానికులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. గొల్లవాణిగుంట వాకింగ్ ట్రాక్ శుభ్రం చేయాలని, బండ్ పైన ఎండిపోయిన మొక్కల స్థానంలో కొత్త మొక్కలు నాటి పచ్చదనం పెంచాలని అధికారులను ఆదేశించారు. రేణిగుంట మార్గంలో కుంగిన భూగర్భ డ్రైనేజి పైప్ లైన్ ను పరిశీలించి పనులు త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. నగరంలో జరుగుతున్న పనులను నాణ్యత తో పూర్తి చేయాలని తెలిపారు. ఇంచార్జి కమిషనర్ వెంట సూపరింటెండెంట్ ఇంజనీర్ శ్యాంసుందర్, డి. ఈ. రమణ, తదితరులు ఉన్నారు.



## హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా

**బేతంచెర్ల : మే 12 ,( నందిపత్రిక )** మెట్ట ఆంజనేయస్వామి దేవస్థానం లో హనుమాన్ జయంతి వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. బేతంచెర్ల మండలం ఆర్ఎస్. రంగాపురం గ్రామ శివారులో వెలసిన ఈ దేవస్థానానికి వేకువజామున నుంచే భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. స్వామివారికి టెంకాయలు, పూలదండలతో ప్రత్యేక ఆకు పూజలు నిర్వహించి, భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక హారతులు, భజనలు నిర్వహించారు. అనంతరం దాతల సహకారంతో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమం ఘనంగా జరిగింది. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు. ఆలయ పరిసరాలు భక్తుల గోవింద నామస్మరణలతో ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకున్నాయి. ఈ కార్యక్రమంలో లక్ష్మన్న స్వామి , విక్రమ్, జర్నలిస్ట్ వారాల మద్దిలేటి స్వామి, వారల రాముడు ,లొడ్డ రామమద్దయ్య ,లొడ్డ శేఖర్ , ఎండూరి మహేష్ , టైలర్ రాముడు , పుట్ట పాశం వెంకటేశ్వర్లు , కిలారి రామ తిమ్మారెడ్డి , పొట్టల శివ నారాయణ, వల్లంపడు వెంకటేశ్వర్లు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## విద్యుత్ సరఫరా లో అంతరాయం లేకుండా చర్యలు - డిఇఇ బైరి రవికుమార్



**కలసపాడు, మే 12 (నంది పత్రిక):** మండల కేంద్రమైన కలసపాడు లో సగిలేరు నది ఒడ్డున ఉన్న ఎస్పిజి - పరిశుద్ధ పేతురు, పరిశుద్ధ పౌలు దేవాలయాన్ని ఏపీఎస్పీడీసీఎల్ డిఇఇ బైరి రవికుమార్ సందర్శించారు. చర్చి కమిటీ సభ్యులతో పలు అంశాలపై చర్చించారు. శివాలయం దగ్గర ఉన్న100 కెవి విద్యుత్ నియంత్రికను పునరుద్ధరిస్తామన్నారు. నూతనంగా వచ్చిన డిఇఇ బైరి రవికుమార్ గారిని చర్చి కమిటీ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రెవరెండ్. సింగమల ఆశిష్ గాబ్రియేల్, రెవరెండ్ అక్కిదాసరి జాన్సన్ విజయ్ కుమార్,పెద్దిటీ సైమన్ సత్యబాబు,పల్లవోలు కమలాకర్, పబ్బతి ప్రసన్న కుమార్,కారు.జె.ప్రవీణ్ కుమార్,చిన్నకందుకూరి రిచర్డ్స్, డిపార్ట్మెంట్ కాంట్రాక్టర్ జయరాములు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సీతారామాంజనేయ చారిటబుల్ ట్రస్ట్ హనుమాన్ జయంతి వేడుకలు

### టి.వాసంతి,ట్రస్ట్ చైర్మన్



**కల్లూరు :** కల్లూరు అర్బన్,బి ఆర్ రెడ్డి కాలనీలోని శ్రీ సీతారామాంజనేయ చారిటబుల్ ట్రస్ట్ ఫుడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో హనుమాన్ జ యంతి సందర్భంగా మంగళవారం ఘ నంగా వేడుకలు నిర్వహించినట్లు ట్రస్ట్ చై ర్మన్ టి.వాసంతి పేర్కొన్నారు.ఈ మేరకు ట్రస్ట్ చైర్మన్ టీ వాసంతి ఆధ్వర్యంలో 121మందికి ట్రస్ట్ ద్వారా సభ్యులం దరూ కలిపి అన్నదానం ఏర్పాటుచేయడం జరిగిందని అన్నారు.అదేవిధంగా దాతలు సహకారంతో డైలీ ట్రస్ట్ ఫుడ్ బ్యాంక్ ద్వా రా ఎంతోమంది నిరుపేదలు,చిన్నపిల్లల కు సహాయ సహకారాలు అందించడం జరుగుతుందని ట్రస్ట్ చైర్మన్ వాసంతి తెలియజేశారు.

## హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా



**సిరివెళ్ల ( నందిపత్రిక )**సిరివెళ్ల మండల పరిధిలోని కోటపాడు గ్రామంలో వెలసినఆంజనేయస్వామి దేవస్థానం లో హనుమాన్ జయంతి వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. దేవస్థానానికి వేకువజామున నుంచే భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. స్వామివారికి టెంకాయలు, పూలదండలతో ప్రత్యేక ఆకు పూజలు నిర్వహించి, భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక హారతులు, భజనలు నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు. ఆలయ పరిసరాలు భక్తుల గోవింద నామస్మరణలతో ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకున్నాయి. ఈ కార్యక్రమంలో శ్రీనివాసుల స్వామి, ప్రసాద్ స్వామి, దేవాలయ చైర్మన్లు శకుంతలమ్మ, మారినాయుడు మరియు భక్తులు తదితరులు గ్రామస్తులు పాల్గొన్నారు.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Nandi patrika @gmail.com